THE

POORĀNIC, SIDDHANTIC,

AND

COPERNICAN SYSTEMS

OF THE

WORLD COMPARED;

ICH IS ADDED A DISCUSSION BETWEEN A SEHORE AND A BENARES PUNDIT, ILLUSTRATIVE OF THE FACTS AT A PERSON GOING ROUND THE WORLD TO THE EAST, AND ANOTHER TO THE WEST, WILL EXPERIENCE THE FORMER ONE SUNRISE MORE, AND THE LATTER ONE SUNRISE LESS THAN A THIRD PERSON REMAINING STATIONARY, AT THE POINT WHENCE THE TWO INDIVIDUALS START.—L. W.

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY
MADRAS.

BY

SOOBAJEE BAPOO,

OF SEHORE NEAR BHOPAL, IN MALWA.

MADRAS:

PRINTED BY P. BATCHELOR, AT THE CHURCH MISSION PRESS, POPHAM'S BROAD-WAY.

1837.

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY

శ్రీ సీతారామాయనమః

స్వస్తిశ్రీమత్సమస్తస్థాన సంస్థితసద్విద్వత్ బృందంబునకు రామచంద్రసుబ్బాజీభావుహ
స్తద్వయము ముకుళించి మస్తకంబున జేర్చి స్వానుభవవృత్తాంతంబు విన్నపించుచున్నాడ. గనుక
కృపచాత మనవి వినవలయు అదిమట్లంటె నేను ప్రథమంకించితే శాస్త్రము కావ్యకోశధర్మశా
స్త్రములను జ్యోతిషఫలితాదికము అధ్యయనం చేశి అంతటిలోనె సమానోత్తమత్వంపొందిన
ట్టుంవలె ఉండగా కృతకృత్యుడై తినని ముంటిని॥ అంతలో లార్జ్ సిలు వుల్కినీసన్ ఇసక్వామ
రు సాహెబు బహదరు చంద్రపురం కల్క్టరు సూప్రెండెంట్టు అయివచ్చి తాను విద్వాంసుడు
గన్క చంద్రపురంలో నున్న విద్వజ్జనపరిశీలనచామగా అందరుపోతూవస్తూయుండిరి నేనున్ను
పోతూ ఉంట్టిని అంతలో అన్యోన్యదక ఋణానుబంధంచాతను నన్ను తనవద్దనిలిపి యాజ్ఞవల్క్య
స్మృతి వ్యాఖ్యావిజ్ఞానేశ్వరకృతమితాక్షరీ వ్యవహారకాండ వ్యవహారమయూఖం ఆదిజెశిచూ
స్తూ ఉండగా నాకుమేమనితోచనం సెవీరుప్రత్యంతవాసులు వీరియందువిద్య లేక ఉండవలెను
గన్క నె మనవద్దినుంచి సంగ్రహించు తున్నారు॥ అటుతరువాత చంద్రపురమునుంచి బదలీ అయి
నాగపురంవచ్చి అక్కడనుంచి తర్లీప్రయాగకు ఆవలలాటు సాహెబువారిదర్శనం చేశి అక్క
డనుంచి భూపాలముకుమేజంటు అయివచ్చి సాంప్రతంభూపాలానుకుసమీపానశీహూరుఅనే
నగరంఛావణీలో ఉండెను. నంనున్ను వెంబడితీసుకొవచ్చెను యితనివద్ద ౧౦ సంవత్సరములు
గా వుంట్టిని। చంద్రపురములో వుండగా భూగోళ ఖగోళ విషయం ప్రశ్నచే శ్రైభాగవతము
లో వ్రాశినట్టు ఆమతంపట్టి బహువాద వివాదంచెస్తూ ఉంట్టినిగాని పృథివ్యాకారవిస్తారవిష
యమై శేషుడు ధరించిన విషయమై చంద్రుడుమీద సూర్యుడుకింద అనెవిషయమై అక్క
డక్కడ ఉత్తరము చేరక సమర్పితం కాకపోవును। అయినాగానివారిమతముమనకుయాలనని
దానియందు శ్రద్ధ ఉంచ్చలేదు। యిట్టు అయిదు ఆరుయేండ్లుపరియంతంవాదంచేస్తూవుండగా శీ
హూరికివచ్చినతరువాత అతడుమనస్సులో విచారించె గదా మనశాస్త్రమునుంచి వీరికినమ్మిక
తోచదు వీరియందున్నగ్రహణగణితంచేస్తారనిఅందురు। మే చెొప్పినచేస్తుగొవీరిశాస్త్రం
తెలుసుకోవలెనని యత్నంచాముగా ఉజ్జయినీలో సూర్యసిద్ధాంతపుస్తక మున్నుదొరికినది। అదిచది
విన రామకృష్ణసిద్ధాంతి ఉన్నాడని తెలిశి అతణ్ణిపిలిపించినాడు అంతలో సాహెబుకు కోటవరక
పోవలశి ఆసిద్ధాంతిని వెంబడితీసుకుని అక్కడికిపోయినాడు। అక్కడికి ఉదనుపురం జయపురం
ఆదినగరములుదగ్గిరగనుక అక్కడసవాయిజయశింగు పూర్వముసిద్ధాంతుల జతజెశి నళికాయం
త్రాదులు చేయించి ఉండెను। ఆసంబంధపు సిద్ధాంతివొకడు కోటలో మహారావు సాహెబువ
ద్దవచ్చి యిత్తడిభూగోళంతురీయ్యయంత్రాదికంచేశియిచ్చివుండ్డెను। అవిచూసుటవల్ల సాహె
బుకుతో చెగదా వీరియందున్న జ్యోతిషవిద్యవున్నదిగాని సర్వత్ర ప్రసరించ్చలేదు యీశా
స్త్రముసంపాదించి తెలిపినంతల్లో వీరునమ్మెరని బహుదూరంనుంచి ఉద్యోగపురస్సరంగా ద్ర

వ్యయ్యమంచేశి బ్రంహ్మసిద్ధాంత-రోమకసిద్ధాంత-ఆర్యభటసిద్ధాంత-లీలావతి-బీజగణిత-సిద్ధాంత శిరోమణి-గ్రహలాఘువవ్యాఖ్యా మల్లారీ యీ గ్రంథాలు తెప్పించినంతలో అవి చూచెవరకు యీసిద్ధాంతములమతంసాహెబు లోకులమతంవాక్య ప్రకారంగణితంచాత ప్రత్యక్షమై న ట్టుతో చెనుగనక యిదెసత్యమనినంమితిని అప్పుడు సాహెబులోకులవిద్యాబుద్ధియీసాహెబు విద్యావాకె ప్రకారంసౌజన్యంధ్యానానకువచ్చినా విచారంమేచొప్పున ఆమనంటె॥

శ్లోకః

మదాకించిత్జ్ఞోహంగజ ఇవమదాంధః సమభవం
తదాసర్వజ్ఞో స్మీత్య భవదవలి ప్తంమమమనః
మదాకించిత్కించి తేబుధజనసకాశాదవగతం
తదామూర్ఖో స్మీతిజ్వర ఇవమదో మెవ్యపగతః॥

యిట్లుయందుకంటె సిద్ధాంతశిరోమణియందు సిద్ధాంతస్వరూపం.

శ్లోకః

త్రుట్యాది ప్రళయాంత కాల కలనామాన ప్రభేదః క్రమాత్
చారశ్చ ద్యుసదాంద్వి ధాచగణితం ప్రశ్నాస్తథాసోత్తరాః
భూధిష్ణ్య గ్రహసంస్థితెశ్చకథనంయం త్రాదియ త్రోచ్యతె
సిద్ధాంతఃస ఉదాహృతెా త్ర గణితస్కంధ ప్రబంధెబుధైః॥ ఇతి

యీప్రకారంగాస్వరూపకథనంచెశి వ్రాశినారుగదా.

శ్లోకః

జానన్జాతక సంహితాఃసగణితస్కంధై కదెశా అపి
జ్యోతిఃశాస్త్ర విచారసారచతుర ప్రశ్నెష్వకించిత్కరః
యఃసిద్ధాంతమనంతయుక్తివితతం నోవె త్తిభిత్తౌ యథా
రాజాచి త్రమయోథవానుఘటితః కాష్ఠస్యకంఠీరవః॥
గర్జత్కుంజరవర్జి తాన్నపచమూరప్యార్జి తాశ్వాదికై
రుద్యానంచ్యుతచూతవృక్షమథవా పాథో విహీనంసరః
యోషిత్ ప్రోషితనూతన ప్రియతమామద్వన్న భాత్యుచ్చకై
జ్యోతిఃశాస్త్ర విదంతథె తివిబుధాః సిద్ధాం తహీనం జగః॥ కించ

వెదాస్తావద్యజ్ఞకర్మప్రవృత్తాః। యజ్ఞాః ప్రోక్తాస్తెతుకాలా శ్రయెణ శాస్త్రాదస్మాత్కాలబోధోయతఃస్యా తెవెదాంగత్వంజ్యోతిషస్యోక్తమస్మా తె వెదచక్షుఃకిలెదంస్మృతంజ్యోతిషం। ముఖ్యతాచాంగమధ్యెస్య తె నోచ్యతె సంయుతోపీతరైఃకర్ణనా సాదిభిఃచక్షుషాంగెనహీనో నకించిత్కరః॥

విధిశ్చ॥

తస్మాద్విజైరధ్యయనీయ మెతత్పుణ్యం రహస్యంపరమంచతత్వం యోజ్యోతిషం వెత్తినరః ససమ్యగ్ధర్మార్థ కామార్థలభ తెయశశ్చ॥ ఇతి।

యిట్లువున్నదిగన్క యిటువంటిముఖ్యాధ్యయన మెచాయకపోతినిమంత ప్రమాదమాయనని నిర్వెదంచాతలజ్జించియుండగాసాహెబుచూచికించిత్తుఅధ్యయనమున్ను చెయించితమచూణసిద్ధాంతమున్నూ కొంతకొంత తెలిపితర్వాత ఆజ్ఞచేశెనుగదాసిద్ధాంతపురాణచూణమతములలోయక్క డెక్కడమెదిసత్యమో యెదిమిథ్యోయిది తెలిపినంతలో విచారించియవరియుఖభిడియంవుంచకవాస్తవార్థనిర్ణయం వ్రాస్తె అందరికిన్ని తెలిశిబచూపయోగం అయ్యెనిచదివినచదువుకుసార్థకంయిదె అంటె ఆజ్ఞచొప్పున యథామతిసిద్ధాంత శిరోమణిప్రకాశమనే ప్రబంధము ప్రథమం మహరాష్ట్ర భాషలో వ్రాశివారికినజరుచేస్తినిఅదిబొంబాయిలోఛాపించికాశీఅవంతిసాగరా నాగపురంపునాకలకత్తా బొంబాయి లాడ్డు సాహెబులవద్దికి సంస్థానీకులవద్దికి పండితులవద్దికి పంపించినారు। అక్కడి విద్వాంసులు అవలోకనచేశి సంతోషించి కృపచాతగ్రహించినారు తదనంతరం ఆంధ్ర భాషన వ్రాయమని ఆజ్ఞచేస్తెసాంప్రతం వ్రాశినాను అదియిప్పుడు తమకు ఉపాయనంగాపంపించి నారు గనక తమరున్ను దయచాతగ్రహించి ఆతట్టున అంతటా ప్రకటనచాయ వలశ్నిది దీని అవలోకననుంచి గణితం అంతావస్తున్నదన్న మాటకాదుగాని యీగ్రంథావలోకనవల్లకొన్నికొన్ని విషయాల ఉపపత్తి తెలిశినంతలో సిద్ధాంతగణితాభ్యాసంయందురు చ్యుత్పత్తి అయి ఉత్తరోత్తరకల్యాణమెకాగలదు గన్క నామనవిచిత్తానకు తెవలెను॥

యిదిగాకయిక్కడపాఠశాలలోచదివెచిన్నవారలపరీక్షా ప్రతి ఆదివారం అవుతూవుంటుంది అందులో ప్రశ్నోత్తరాలుకొంగాభూ ప్రదక్షిణవిషయమై లగుడమనె ప్రకరణంరచన అయినది అదిన్నిఒక ప్రతి పంపించినారు గమకచూడంగాధ్యానానకు రాగలదు యీచొప్పునయిక్కడ ప్రసంగంవున్నది గనక చిత్తం ప్రసంనంగావుంటుంది॥

యదాహుః

1 సహారాక్తిః ప్రత్యుక్తిఃసరసవచనైఃసాక్షురజనైః
2 ప్రభోర్ధార్వజ్ఞస్య ప్రతిదినమలుబ్ధస్యభజనం
3 పరీరంభఃకుంభ ప్రతిభటకుచానాంమృగదృశా
మసారెసంసారె భవతిఖలుసారత్రయమిదం॥

కించ

సంసారవిషవృక్షస్య ద్వెఫలె అమృతోపమె
కావ్యామృతరసాస్వాదః సంగమఃసజ్జనైఃసహ

ఇత్యలంపల్లవితెనను జ్ఞాప్రతీతినతితతయః శతమితయఃకరకృతమపరాధంక్షంతుమార్హంతి సంతః॥

…MANUSCRIPTS LIBRARY, MADRAS

శ్రీసీతారామాభ్యాంనమః

అథసిద్ధాంతశిరోమణిప్రకాశప్రారంభః

శ్రీ॥ ఉ॥ రామ విపద్విరామ సమరాంగణభీమ కుభృల్లలామ సుత్రామముఖామరార్చిత విరామయనామ మనోభిరామ విష్టామస రామ తామరసదామ సమాశ్రితకంఠసీమ వక్త్రామలసోమ సోమపురధామక మామవ హేమకార్ముక ॥౧॥ వాణిభవత్ప్రసాదమ్మునవర్ణనచేసెద భూఖవృత్తమున్ పీణముపుస్తకంబుగొనివింతగనారసనాంగణంబునన్ జాణతనంబులొనిలచి చారుకవిత్వసుధారసంబుగీర్వాణమయాంధ్రమున్ సమముపాటిలజేయుమిసత్కృపాతతిన్ ॥౨॥

శ్లోకః

అరుంధతీవవ్రతభాగ్యశాలినీలక్ష్మీరభూన్మేజననీజగన్నుతా
సుబ్బాజిసూరిస్తుపితార్యసత్కృతస్తావద్యవందామిసదేష్టసిద్ధయే ॥౩॥

వ॥ యివ్విధంబున ఇష్టదేవతాప్రార్థనంబును మాతాపితృవందనంబు చేసిసత్కవులను సంస్తుతించి కుకవులకుముకుళితహస్తుండనై తదనుజ్ఞవడసి సిద్ధాంతశిరోమణిప్రకాశంబను ప్రాకృతప్రబంధంబురచియించంగలవాడనై తదాది భూగోళ ఖగోళవృత్తక్రమముపక్రమించెద సద్విద్వత్తీబృందంబు కృపాయత్తచిత్తంబై బాలునిఅపభ్రంశభాషణంబునందుజననీజనకులకైవడి ప్రేమనవధరించ్చవలయు॥

యథాహుఃసిద్ధాంతశిరోమణౌగోళాధ్యాయేభాస్కరాచార్యాః॥

శ్లోకః

యస్మాత్క్షుబ్ధప్రకృతిపురుషాభ్యాంమహానస్యగర్భే
హంకారోభూత్తేఖగశిఖిజలోర్వ్యస్తతఃసంహతేశ్చ
బ్రహ్మాండంయజ్జఠరగమహీపృష్ఠనిష్ఠాద్విరించే
ర్విశ్వంశశ్వజ్జయతిపరమంబ్రహ్మతత్వమాద్యం॥

ఇతి॥ యీశ్లోకపు అర్థముపిస్తారపూర్వకంమితాక్షరీమరీచి అనేవ్యాఖ్యానములలోచూచినంతలో సాకల్యంగాతెలియగలదు నేనున్న సంక్షేపంగాకించిత్తువ్రాస్తున్నాను॥

యేది ఆదితత్వం పరబ్రహ్మాఖ్యమో అదిసార్వకాలం ఉత్కర్షలోవర్తిస్తుంనది అది మొదంట్టె యేపరబ్రహ్మవల్లనుండ్డెకాలక్షోభితప్రకృతిపురుషులవల్ల మహత్తత్వము అనంగా బుద్ధితత్వము ఉత్పన్నమాయనో దానిగర్భమందుత్రిగుణాత్మకమైన అహంకారంపుట్టెనో దానివల్ల ఆకాశవాయుతేజోజలభూములనుపంచ మహాభూతములుదయించ్చెనో పంచీకృతపంచమహాభూతసముదాయమువలన బ్రహ్మాండమాయనో యే బ్రహ్మాండగర్భగతమైన భూ

మండలపృష్ఠమందు నిష్ఠుండైన బ్రహ్మవల్లనుండి-సమస్తవిశ్వము ఉదయించెనో అదియీప్రకారమని క్రమము వ్రాశినారుగాని ఇఛ్ఛామాత్రం ప్రభోఃసృష్టిః అని ఊర్ణనాభివలెసామగ్రీనిరపెక్షంగానె ఇఛ్ఛామాత్రానభగవంతుడుసృష్టినిచేశినాడు అని తెలియవలెను యిందు దృష్టాంతంవిశ్వగుణాదర్శమందు విశ్వావసు అనెగంధర్వుడుపలుకుచుంనాడు।

శ్లోకః

అవెయవ్యాపారాకలనమతురీస్పర్శమచిరా
దనుస్మీలత్తంతుప్రకరఘటనామాసమసకృత్
విపీదత్పాంచాలీవిపదపనమైకప్రణయినః
పటానాంనిర్మాణంపతగపతికేతోరవతునః॥

యీప్రకారముగా చెశినవిశ్వం స్థావరజంగమాత్మకం స్థావరమనంగా అచలవృక్షపర్వతాదికంజంగమమనంగాక్రియాయుక్తం ప్రాణిమాత్రం యిందులో

శ్లోకః

స్థావరాజ్జంగమంశ్రేష్ఠంజంగమెబహువిస్తరె
క్రిమికీటపతంగేభ్యఃపశవఃప్రజ్ఞయాధికాః।
పశుభ్యోపినరాఃశ్రేష్ఠాః। ఇతి॥

కించ్చ

మానుష్యేసతిదుర్లభాపురుషతాపుంస్త్వేపునర్విప్రతా
విప్రత్వేబహువిద్యతానసులభావిద్యావతోర్థజ్ఞతా
అర్థజ్ఞస్యవిచిత్రవాక్యపటుతాతత్రాపిలోకజ్ఞతా
లోకజ్ఞస్యసమస్తశాస్త్రవిషయేధర్మేమతిదుర్లభా।

యివ్విధంబునమనుష్యులకుశ్రేష్ఠత్వంజ్ఞానంచాతనెచెప్పినారు।

శ్లోకః

ఆహారనిద్రాభయమైథునానిసామాన్యమేతత్పశుభిర్నరాణాం
జ్ఞానంనరాణామధికోవిశేషోజ్ఞానేనహీనాఃపశుభిఃసమానాః।

భాగవతే ౧౧ స్కంధే

సృష్ట్వాపురాణివివిధాన్యజయాత్మశక్త్యా
వృక్షాన్సరీసృపపశూన్ఖగదంశమత్స్యాన్
తైస్తైరతుష్టహృదయఃపురుషంవిధాయ
బ్రహ్మావలోకధిషణంముదమాపదేవః
ఏకద్విత్రిచతుష్పాదోబహుపాదస్తథాపదః
బహ్వ్యఃసంతిపురఃసృష్టాస్తాసాంమేపౌరుషీప్రియా।

యిట్లు బహుబుద్ధిమంతులు గనకనే అతిప్రియులు మనుష్యులువీరిని ఉత్పన్నంచేశి ఇతర పదార్థములు అన్ని వీరివ్యవహార నిర్వాహార్థమె నిర్మించినాడు గనక యిట్లుపరమ కారుణికుండును నిరుపాధికోపకారి అయినభగవంతుణ్ని అతడెయిచ్చినజ్ఞానలెశంచాత గుర్తెరిగిభజించవలెను యిదెజన్మమెత్తినందుకు సార్థక్యము ॥

శ్లోకః

జీవంతిద్విజదెవదానవగణాజీవంతిభూమీశ్వరాః
జీవంత్యంబుచరానరాః ఖగమృగాజీవంతి కీటాదయః
జీవంత్యేవహిపన్నగాశ్చ సతతంతెషాంతుకింజీవనం
మెషాంచెతసిచక్రపాణిచరణౌతజ్జీవనంజీవనం।

యిట్లుచెప్పుతున్నారు గనక భగవంతుణ్ని తెలియవలశినా అతడు ప్రత్యక్షంకనిపించడు

తథాచభాగవతె ౧౧ స్కంధె

నైతన్మనోవిశతివాగుతచక్షురాత్మ
ప్రాణెంద్రియాణిచయథానలమర్చిషఃస్వాః
శబ్దోపిభోధకనిషెధతయాత్మమూల
మర్థోక్తమాహయదృతెననిషెధసిద్ధిః।

దీని అర్థం శ్రీధరియ్యవ్యాఖ్యచూచినంత్తలో విశదంకాగలదు - తాత్పర్యము

యీలాగునకదా—భగవంతుడు ప్రత్యక్షంకాడుఉపమానమువల్లనున్నుశబ్దమువల్లనున్ను తెలియబడడు గనకఅనుమానంచాత తెలియవలెనుఅదిమట్లంటెఅతడుయెజగత్తునిర్మాణంచెశినాడో అదింన్ని సంపూర్ణంగా తెలియనలవికాదు గాని యంత తెలియశక్యమో అంత ప్రయత్న పూర్వకంగా తెలిశి యిటువంటి సుందరజగన్నిర్మాణకర్తయెటువంటివాడో యెంతమాహాత్మ్యంకలవాడో అని అతడియందు లత్యంతగిలీని యిందునిమిత్తం భూగోళ ఖగోళాదికము అవశ్యం తెలుసుకోవలెను శాస్త్రమందున్ను యీప్రకారంగానె భగవంత్తుని సత్వముపపాదించి నారు—యథా క్షిత్యంకురాదికంసకర్తృకం కార్యత్వాద్ఘటవతే అత్రంతస్యాపికర్తాకశ్చన ఈశ్వరః అస్తీతి।

కించ। శ్లోకః

యెనశుక్లీకృతాహంసాఃశుకాశ్చహరితీకృతాః
మయూరాశ్చిత్రితాయెనత మాహుర్జగదీశ్వరమితి।

యీజగత్తున్ను కొంతదగ్గిర కొంతదూరంవున్నది యిందులోదగ్గిరవున్నదెచోరవగా తెలియవలవికాదు।

యథాహవిశ్వావసుః

కత్యోషధీఃకతితరూన్కతివామహీధ్రాన్
కత్యంబుధీన్కతినదీఃకతిపుంసవతాన్

కత్యంగనాస్త్వమసృజఃకలినాథదేశాన్
మన్యెతవైషమహిమా నహిమాతిబుద్ధౌ।

యీచొప్పున వున్నది గనక దూరవుది తెలిశెదికష్టమె యిందునిమిత్తం ప్రాచీనశాస్త్రపురాణాదికములెనిదియెమీ తెలియదుఅవిచూడబోతె ఒకటికొకటివిరుద్ధమెకనుపడుచున్నదిఅందులోతనబుద్ధిబలంయంతో అంతవిచారించి ప్రత్యక్షానుమానములచాత యెది సత్యమనితోస్తుందో అదెగ్రహించవలెను—యీదెశమందునడతయీలాగున వున్నదిగదా—ప్రాచీన వచనము ప్రత్యక్షవిరుద్ధంగావున్నాగాని అదెసత్యమని నమ్ముతారు గానియిట్లు మరగరుగదా—విశెషవచనందారికెపరిమంతంసామాన్యమెసత్యం యిందులోయెమైనా అన్యథావుంట్టెనెదాన్నిచక్కబెట్టిఅందుకువిశెషవచనంపుట్టీని గనుకవిశెషవచనందారికితె అదెనమ్మవలెను—యిట్లుకాకుంటె నూతనవచనరచన గ్రంథమువ్యర్థమెకాగలదు।

యథాశిరోమణౌ భాస్కరః

కృతాయద్యప్యాద్యైశ్చతురవచనా గ్రంథరచనా
తథాప్యారబ్ధెయంతదుదితవిశెషాన్నిగదితుం। ఇతి।

పూర్వంపైవజ్ఞపండితులుచతురవచనయుక్త గ్రంథరచన చెశినారుతథాపినెనుయీగ్రంథం ఆరంభం చెశినాను యందునిమిత్తమంటెవారుచప్పనవాటికంటెవిశెషములుచప్పెకొరకు। అయ్యా విశెషములు చప్పెదివుంటె అంతమాత్రమెచప్పనుండెను సమస్తగ్రంథం యేమని ఆరంభించినారంటె।

యయామథ్యె మధ్యెత ఇహహి యథాస్థాననిహితాః
విలోక్యాతఃకృత్స్నెనుజనగణైక్షౄతిరపి। ఇతి

ఆవిశెషములు గ్రంథంనద్మనద్మఅనంగాయథ్యస్ఫుటాది స్థానములయందువుంచబడ్డవి అందువల్లసజ్జనగణకులచాత నాకృతిన్ని సమగ్రంచూడవలశినది।

యీప్రకారంగానెను వ్రాశెగ్రంథ ప్రయోజనమున్ను తెలియవలశినది ॥ నూతన గ్రంథమున్ను కావ్యనాటకాది చమత్కారవర్ణనము యథార్థమని నమ్మరాదు।

యథాచోక్తఃశ్లోకః

నెదంనభోమండలమంబురాశినై మాశ్చతారానవఫెనఖండాః
నాయంశశీకుండలితఃఫణీంద్రోనాసౌకళంకఃశయితోమురారిః।

యీచొప్పున వ్రాశిన ఉపమెయోత్ప్రెక్షాదికం సత్యమనినమ్మవద్దు। మిథ్యా వాదానిచాన్యానికావ్యాలాపాంశ్చవర్జయెత్। అనినిషెధమున్ను వున్నది గనక వ్రాశినాముయిట్లనిసుతరాంత్యాగమె చెయకూడదు। సర్వతఃసారమాదద్యాత్పుష్పెభ్య ఇవషట్పదః। అనిసచ్ఛాస్త్ర

ము విధిద్వారా అసచ్ఛాస్త్రమని పెద్దద్వారా గ్రహించవలెను । జ్యోతిశ్శాస్త్రము యీరీతి దికాదు ॥

యథాహుః శ్లోకః

విఫలాన్యన్యశాస్త్రాణి వివాదాస్తేషు కేవలం
సఫలంజ్యోతిషంశాస్త్రంచంద్రార్కౌ యత్ర సాక్షిణౌ ।

న్యాయశాస్త్రమందున్ను చెప్పినారుగదా ఆప్తవాక్యం ప్రమాణం । ఆప్తస్తు యథార్థ వక్తేతి । యెవ్వరు యథార్థంచెప్పుతారో వారి వాక్యమె నమ్మవలసినది యిట్లు యథార్థంచెప్పేవారిమాట నమ్మితే విశేషవచనం తోరికె పరిమంతం సామాన్యమె విశేషం పూర్వవచనంలో తప్పువుంటెనె విశేషవచనం ఉత్పన్నమౌతుంది అడెనమ్మవలెననె కారణమెలెదు వచనంలో తప్పువుంటె అదిన్ని మిథ్యావాదమె అయ్యీని యథార్థంచెప్పడం మెచ్చొప్పున అనవలెనంటి రాచప్పుతున్నాను కావ్యరచన చెసేవారుబుద్ధిపూర్వకంగానె చమత్కారార్థం మిథ్యావర్ణన చెస్తారు సిద్ధాంతం వ్రాసేవారు తమబుద్ధియంతపర్యంతం నడిస్తె అంతపర్యంతం ప్రయత్నపూర్వకం విచారించె వ్రాస్తారు ఆసమయమందు అదెసత్యము సర్వజ్ఞుడు ఈశ్వరుడెకాని రెండో వారు లెరు అందులో ప్రమాదో ధీమతామపి అనిభగవన్మా మదుత్తరము ॥

యథాహుః

అగాధవిష్ణుమాహాత్మ్యాత్తుణతుణవిలక్షణె
ఋషయోపినిమజ్జంతికింతావదితరోనరః ।
యుక్తియుక్తంవచో గ్రాహ్యంబాలాదపిసుభాషితం ।

ఈచొప్పునవిధివున్నది గనక మహాత్మాభిమానం యెతాగ్రహంవాక్యపామరత్వం యివి విడిచి సత్యంమీదదృష్టివుంచి లెస్సగా విచారించి యథార్థం యెదో అదె గ్రహించవలెను గర్వించకూడదు ॥

ఈభూగోళఖగోళవిషయం శ్రీమద్భాగవతాంతర్గతపంచమస్కంధమందువర్ణనవున్నది యివ్విధంబుననె మహాభారతాంతర్గతభీష్మపర్వము ఆదిభాగమందు వ్రాసినారు యిదిగాక వాయ్వాది పురాణాదులయందున్ను వున్నది యిది అంతా వ్యాసకృతం బహుధావక్తతీరెవున్నది దీనికికించిత్తువిరుద్ధంభాస్కరాచార్యులుచెసినసిద్ధాంతశిరోమణియందువున్నది యీరెంటిలో పురాణం కేవలంగణితనిమిత్తంకాదు సిద్ధాంతం కేవలగణితనిమిత్తమై వున్నది గనక జ్యోతిషవిషయమందు సిద్ధాంతం ప్రబలము యీరెంటిమీదయిటీవల సాహెబులోకులుబహు శ్రమచేసి ప్రయత్నపూర్వకముగా వివేచన చెసిగణితంచెసినారు భూగోళచిత్రము ఖగోళచిత్రమున్ను వ్రాసినారు యిది ఆధునికం ప్రత్యక్షంచూచినది । యిట్లామూడువిధాలు వున్నవి యిందులోయెది సత్యం యెదిమి

థ్యా అదిస్వబుద్ధి ప్రసరించినంతవిచారించి వ్రాయుచున్నారు గనుక పెద్దలైనవారు చూచి తప్పులుంటె నిందిపకనవ్వకదిద్దవలెను ॥

ఇతి శ్రీసిద్ధాంతశిరోమణి ప్రకాశే ఉపోద్ఘాత ప్రకరణం ప్రథమం ॥ ౧ ॥

అథభాగవతోక్తివివరణం

పురాణములలో శ్రీమద్భాగవతము ముఖ్యగ్రంథముగదా దానియందుభగవద్భక్తివైరాగ్యజ్ఞానాదిధర్మములు ఏవి చెప్పిరో అవిమిక్కిలియుత్తమములుగానున్నవి—ఆప్రసంగమునందు భగవద్విలాసవర్ణనచేసేకొరకు భూస్థితిని ఆకాశస్థితిని న్ని చెప్పిరి—అదిమిక్కిలి ఆశ్చర్యకరముగానున్నది—భగవంతుడు చేయవలెనంటెల ప్రకారముగా కానెరదని లేదుగాని సాంప్రతము ప్రత్యక్షముగాచూచేయడలనా ప్రకారముగానగుపడలేదు—అందులో భూగోళవిషయమైన పంచమస్కంధమునందు నెట్లుజెప్పిరంటె ॥

౧౬ అధ్యాయసంగ్రహశ్లోకము

షోడశేథ తథాచోర్ధ్వంపరితస్సన్నివేశతః
మేరోస్స్థితిర్మహీకంజకర్ణికాచోపవర్ణ్యతే ॥

పదహారో అధ్యాయమునందుచెప్పిరిగదా—పృథివికమలపత్రమువలెవెడల్పుగాగుండ్రముగానున్నది—అందులోనడుమ జంబూద్వీపములక్షయోజనవిస్తారము—అందులో తొమ్మిది వర్షములు—అందులో మధ్యభాగమునందు ఇలావృతవర్షము—దానిమధ్యమునందు సువర్ణగిరి మేరువున్నది—అదియెట్లున్నదంటెపృథివియనె కమలమునకుబీజకోశమువలెనున్నది—అదిలక్షయోజనములపొడవుగలది—అందులో ౧౬ వేలయోజనములుభూమిలోపలనున్నవి—మీద ౮౪ వేలయోజనములున్నవి—మరిన్ని క్రిందసన్నముగా మీదలావుగా అమ్మెత్తపువ్వు చందంబుననున్నది—దానికినలుదిక్కులనాల్గు అవష్టంభగిరులున్నవి—ఇలావృతవర్షము చుట్టుకొని యెనిమిదివర్షములున్నవి—అవష్టంభగిరులమీద మామిడిచెట్టు నేరెడుచెట్టు కడిమిచెట్టుమర్రిచెట్టు యీనాల్గుచెట్లున్నవి—ఒక్కొకచెట్టు పదనకొండువందలయోజనములపొడవున్ను అంత వెడల్పున్ను గలిగియున్నది—అందులో నేరెడుచెట్లుపండ్లు ఒక్కొకటి యెనుగంతలై పండి పర్వతముమీదబడి పగులుచున్నవి— దానిరసము అప్పొంగినదీ రూపముగాబారుచున్నది — ఆరసస్పర్శచేత అక్కడిమృత్తికసువర్ణమౌను—అందువలన పైఁడికి జాంబూనదమనే పేరుకలిగెను -ఆవృక్షసంగతిచేతనే యీద్వీపమునకుజంబూద్వీపమనే పేరుకలిగెను—మిగిలినమూడు చెట్లవలననున్ను నదులుఉత్పన్నములైనవి— వాటియందున్న సమస్తపదార్థములు ప్రాప్యములౌచున్నవి—ఇంకమేరు పర్వతమునకు నలుదిక్కులనాల్గుమడుగులున్నవి—ఒకటిపాలది ఒకటి తేనెది ఒకటిచెరుకుపానకముది ఒకటినీళ్లది — మెరువుదగ్గిరకురంగజరరాది పర్వతములనేకము

లున్నవి - కుంచపుదూరమున వర్షమర్యాదాగిరులున్నవి- మేరువుమీద బ్రహ్మపురమున్నది- దానికినష్టదిక్కులదిక్పాలపురములు సువర్ణమయములై యున్నవి -ఇది ౧౬ అధ్యాయమునందలికథ॥

ఇంక ౨౦ అధ్యాయసంగ్రహ శ్లోకము

వింశేప్లక్షాదిషడ్ద్వీపస్థితిమాహసహార్ణవైః
లోకాలోకస్థితిశ్చాంతర్బహిర్భాగాదిభేదతః॥

జంబూద్వీపముచుట్టి లక్షయోజన విస్తారమైన లవణసముద్రముపరిఘాకారముగానున్నది - దానిచుట్టుప్లక్షద్వీపము దానికిద్విగుణముగానున్నది - ద్విగుణమనంగా రెండులక్షలయోజనముల వెడల్పు - ఇంత వెడల్పున చెరుకుపాలసముద్రము ఆద్వీపముచుట్టుకొనియున్నది - ప్లక్షమనంగా జువ్విచెట్టు అదిజంబూవృక్షమంతపొడుగు వెడల్పుగలది దానిపేరనాద్వీపము ప్లక్షద్వీపమాయెను - అందులోనదులు ౭ గిరులు ౭ ఉన్నవి - ఈ ప్రకారముగానెమిగిలినద్వీపములుసముద్రములు న్నొకటికంటె నొకటి ద్విగుణయోజనవిస్తారంబులు - వృక్షములు జంబూవృక్షమంతలేసివి - గిరులు నదులున్నేడేసేయున్నవి - అవి యేవియన్నను - ప్లక్షద్వీపానంతరము చెరుకుపాలసముద్రము - దానిజుట్టిశాల్మలద్వీపము - దానిజుట్టిసురాసముద్రము - దానిజుట్టికుశద్వీపము - దానిజుట్టినేతిసముద్రము - తరువాత క్రౌంచద్వీపము - క్రౌంచనామక పర్వతము ఆద్వీపమునందున్నది అందువలననాద్వీపమునకా పేరుకలిగినది - దానిజుట్టుకొని క్షీరసముద్రము - తరువాతశాకద్వీపము - అందులొశాకవృక్షమున్నది - దానిపేరు ఆద్వీపమునకువచ్చెను- దానిజుట్టిదధిమండోదధి - దానితరువాత పుష్కరద్వీపము - అందులోకమలమున్నది - దానిపేరు ద్వీపమునకువచ్చెను - దానిజుట్టిస్వాదూదకసముద్రమున్నది - పుష్కరద్వీపమునందుమానసోత్తరమనిద్వీపమర్యాదాగిరియున్నది - దానిమీదసూర్యరథచక్రమునడుచుచున్నది - స్వాదూదకసముద్రమునకావలలోకాలోకపర్వతమున్నది - దానికినొకపక్కన సూర్యప్రకాశమున్ను ఒకపక్కన అంధకారమున్నుండును అందువలనదానికి లోకాలోకమనెపెరు కలిగెను - మానసోత్తరగిరికిన్ని లోకాలోకపర్వతమునకున్ను మధ్యభూమిసువర్ణమయమైయుండును— అక్కడ ప్రాణిమాత్రములెదు - లోకాలోకపర్వతముమీద నలుదిక్కులదిగ్గజములున్నవి — ఇట్లుయాబది కోట్ల యోజనముల విస్తారము భూగోళముగలదు - ఇందుచతుర్థాంశవిస్తారమున్నుఅంతయెత్తున్నులోకాలోకపర్వతము - దానిమీద భగవంతుడున్నాడు - దానికినావలయోగీశ్వరులగతియనిచెప్పుచున్నారు - ద్యావాపృథివ్యంతరము ౨౫ కోట్లయోజనములనిచెప్పుచున్నారు - ఇది ౨౦ అధ్యాయమందలికథ॥

ఇంక ౨౪ అధ్యాములోనుత్తరభాగమునందుసంగ్రహ శ్లోకము

అతలాదిబిలస్వర్గమర్యాదాస్తుప్రవర్ణితా ఇతి

భూమిక్రిందసప్త పాతాళలోకములుగలవు - వాటిలోమయాసురుడువానిపుత్రుడుబలిప్రీరుమొదలైన రాక్షసులున్ను వాసుకిమొదలైన సర్పములున్నున్నారు — సప్తపాతాళములొకటికినొకటి ౧౦౦౦౦ యోజనముల అంతరాళముగలవియని ఇది ౨౪ అధ్యాయములో నుత్తరార్ధమునందలికథ॥

౨౫ అధ్యాయ సంగ్రహ శ్లోకము

పంచవింశేతతోథప్రాదాహ శేషస్యసంస్థితిం
సంజిహీర్షోరిదంకాలేయత్రరుద్రసముద్భవః॥

పృథివీమూల ప్రదేశమునందు ౩౦౦౦౦ యోజనముల క్రిందసంకర్షణుడు అనంగా శేషుడుపృథివినియెత్తుకొనియున్నాడని ౨౫ అధ్యాయమునందలికథ॥

౨౬ అధ్యాయసంగ్రహ శ్లోకము

షడ్వింశేతుతతోథస్తాన్నరకస్థితిరుచ్యతె
పాపినోయత్రదహ్యంతెయమదూతైర్యథాయథం॥

౨౬ అధ్యాయమునందు నరకవర్ణనమునిండియున్నది॥

అందులోముందుగాఋషివాక్యము

అంతరాళఏవత్రిజగత్యాస్తుదిశిదక్షిణస్యామధస్తా
ద్భూమేరుపరిష్టాచ్చ జలాద్యస్యామగ్నిష్వాత్తాద
యః పితృగణాదిశిస్వానాంగోత్రాణాంపరమెణస
మాధినా సత్యాఏవాశిష ఆశాసానానివసంతి॥

దక్షిణదిక్కున భూమిక్రిందనుదకము మీద పితృగణములున్నారనియర్థము - ఇవ్విధంబున భూస్థితి - ఇక్కడసంక్షేపముగా వ్రాసినాము - విస్తారముగాజూడవలెనని ఇచ్ఛయుంటే భాగవతమునందు పంచమస్కంధములోజూడవలెను। ఇతిభాగవతోక్తివివరణం॥

అథ వాక్యత్రయఖండనం

మధ్వాహభాస్కరః శ్లోకః

మదిసమాముకురోదరసంనిభా భగవతీధరణీతరణిః క్షితేః
ఉపరిదూరగతోపిపరిభ్రమన్ కిమునరైరమరైరిపనేక్ష్యతె॥

భాగవతమునందు వ్రాసిరిగదా - భూమికమలినీపత్రమువలెనున్నది - విస్తారము ఏబది కోట్లయోజనములు - శేషునిశిరస్సు మీదనున్నదియని - ఈమూడువాక్యములుసంభవించవు- భూమిసమముగానద్దమువలెనుంటెసూర్యుడుఆకాశమునందు తిరుగుచుదూరముపోయినానిరంతరమున్ను దెవతలచేతవలె మనుష్యులచేతనున్నుఎందుకుజూడబడడు॥ శ్లోకము

మదినిశాజనకః కనకాచలః కిముతదంతరగస్సనదృశ్యతే
ఉదగమంననుమేరురథాంశుమార్గకథముదేతిచదక్షిణభాగకే ॥

నడమమేరుపర్వతమున్నది గనుక సూర్యుడు దానిచాటుకుపోవునపుడు రాత్రియౌచున్నదియంటిరా సూర్యునికిమనకునడమనున్న మేరుగిరిమనకుకనుపడవలెను అదియెందుచేత గనుపడదు అందువలన మేరువనగానుత్తర ధ్రువునిక్రింద భూమ్యగ్ర భాగముపేరుగాని మేరువనికైలాసాది పర్వతములవలె భూమిమీదపొడవుగలదిలేదని తెలియవలెను - మీరనేరుగదా మేరువుబహుదూరమునందున్నది గనుకకనుపించదని - అయినాగాని మేరువునుస్వీకరించెపక్షము నందున్న మేరువుత్తరమునందున్నదిగదా దానివెనకనుండివచ్చేసూర్యుడెల్లపుడు నొకదిక్కునందె ఉదయించవలెను - దక్షిణపరమక్రాంతిదివసమునందుదక్షిణదిగ్భాగమునందెట్లుదయించుచున్నాడు - ఇందువలనపృథివి అద్దమువలెనుండలేదు గుండ్రముగ తోవపుగుండువలెనున్నది - దీనిచుట్టుసూర్యాది గ్రహములు క్రాంతివశముచేత దక్షిణోత్తరములతిరుగుచున్నవి గనుక కొంతకాలముత్తరభాగమునందున్న కొంతకాలముదక్షిణ భాగమునందున్న కొన్నిదినములు పూర్వదిక్కునను న్న ఉదమమవుచున్నవి గనుక భూమిగోళాకారమనేదిదెసత్యము ॥

తురుష్కులున్ను భూమిగోళాకారమనె చెప్పిరిగాని వారివివరణముబహుదివసములక్రిందటజేసినది - అపుడునావలుసముద్రమునందుదూరముగాతీసుకొనిపొయ్యె నేరుపులేకముండెను- అందువలన ఎంతదూరముపోయి చూచిరో అంతదూరపువివరణము వ్రాసిరి - అందులోబతేయిస్తివా అనంగావిషువద్రేఖదానికిదక్షిణమంతయుదర్యావ అనంగాసముద్రమె వ్రాసిరి - అందులో నొకసువర్ణపర్వతమును వ్రాసిరి - పలంకా అనియొకద్వీపమును వ్రాసిరి - హిందుస్థానముమొదలు నేసిదెశములనున్ను వ్రాసిరిగాని అంశలనెక్కువతక్కువగా వ్రాసిరి - ఆకాశమును అద్దపుదిమనియు వ్రాసిరి - దానియిటీవలకొందరబద్ధముజేసిరి ఇట్లుబద్ధబహుళమైనాగానివారికి నావమీదగూర్చుండి సముద్రముమీదపోవుటకునిషేధములెదు గనుక హిందుజనులకంటె ఎక్కువదూరము దెశములజూచి వ్రాసిరి - హిందుజనులకునావమీదగూర్చుండి సముద్రముమీదదూరముగాబోరాదనినిషేధమున్నది—అదిమెట్లంటె ॥

ద్విజస్యాబ్ధౌతునౌ యాతుశ్శోధితస్యాప్యసంగ్రహః అని ॥

బ్రాహ్మణుడునావమీదగూర్చుండి దూరదెశముపోయెనా ప్రాయశ్చిత్తమును జేసినాగానిశుద్ధుడై జాతిలోగలియనర్హుండు గాడనియర్థము ॥

బ్రాహ్మణునికినిషేధమున్నా ఇతరజాతివారుపోయిచూడవచ్చునెయంటెవారికిజ్యోతిషము గణితమున్నురాదు గనుక అంశలు అక్షాంశ దెశాంతరములు తెలియనిది వారుపోయిచూచినా సార్థక్యములేదు - వారుచదవవలెనంటెవారికినిషేధమునుజెప్పిరి - అదియెట్లంటె ॥

తస్మాద్ద్విజై రధ్యయనీయ మేతత్పుణ్యంరహస్యంపరమంచపావనమని ।

జ్యోతిషము వెదాంగము గనుక బ్రాహ్మణులెచదువవలెననెడి యీవిధినుండి యితరులకు నిషేధము అర్థప్రాప్తమాయెను -ఇందువలనహిందుజనులకువిమర్శతక్కువమయినది-అయినాభాస్కరాచార్యులుతమధర్మమునురక్షించుకొనియున్న చోటనెయుండి రాజసహాయము లెకనెస్వబుద్ధిచేతబహుశోధనజెసిసర్వమును దెలుసుకొనియె-ధైర్యమునవలంబించిసత్యముమీదదృష్టియుంచి పౌరాణికులకుత్తరమిచ్చెను గనుకభూమిగోళాకారమని తెలుసుకొన్నయతడుభగవదవతారమెసత్యము ॥

సాహెబుజనులున్ను ఇటీవలనె బుద్ధిమంతులై విమర్శచెసిరి అదియిప్పటికిన్ని నడుచుచున్నెయున్నది - కొన్నిదినములకుసముద్రమునందంతటదిరిగిపునః స్వస్థానముజెరెడియుక్తినిన్ని కనిపట్టిరి - అదియెట్లంటె - దిగ్భ్రమరాకయుండుటకుకంపాసుఅనెడిదిక్సాధనమంత్రమును సంపాదించిరి - ఇక్వైటరీ అనగా విషువన్నిరక్షదెశము దీని దక్షిణోత్తరముల్యాటిట్యూడీ అనంగా అక్షాంశఇది తెలిసెటందుకు ల్యాటిట్యూడీ అనంగా ఉన్నతము ఝునిథే అనంగా నతము ఇవికావలెను ఇవితెలుసుకొనెనిమిత్తముగాతురీమంత్రమునుసంపాదించిరి -లాంజిట్యూడీ అనంగాదెశాంతరము దీనిపూర్వపశ్చిమములుతెలిసెటందుకు ఘడియారములుపరిశుద్ధములుచేసిరి - ఈమూడుసాధనములచేత సమస్తదెశములనున్ను సమగ్రసముద్రమునున్ను శోధించిచూచిరి - ఎట్లుచూచిరంటెఆప్రకారమునుముందు తెలుపగలము - ఈసాహెబుల యుద్యోగముసరకారుసహాయముతోడ గూడియున్నది ॥

పూర్వమునందు ఇసవీసనే ౧౪౯౨ వర్షములోఇటాలీ అనెదెశములోనుండెవాడుకోలంబససాహెబు అందలూస అనె దెశముస్పాంప్రతముదానిపెరుస్పైన అనుచున్నారు ఆదెశపురాజునాధారముచేత నావమీదగూర్చుండి బహుమంది వద్దనంగాధైర్యముజేసితర్లిపోయి అమరికా అనెనూతనద్వీపమునుజూచివచ్చెను - ఇసవీసనే ౧౪౯౭ వర్షములోవాసకోటిడిగామాసాహెబు పొరతగీసు ఇతడు అఫరికాకేపగుడహోప అనెస్థానమునుదెలుసుకొనియె-అక్కడనుండి హిందుస్థానమునకువచ్చే మార్గముకనిపట్టెను - ఇంతకుముందు నూరుసంవత్సరములకు క్రిందటమగ్గెలనసాహెబు ఈపనిమీదనె యరణ్యవాసిజనులచేతకొట్టుబడెను -ఏబదిసంవత్సరములక్రిందట కూకసాహెబున్ను జవహీ అనెద్వీపమువద్దకొట్టుబడెను -ఇట్లుబహుమంది కొట్టుబడినాధైర్యమునువిడువకమరిన్ని యనెకులుపోయి నూతనదేశములుద్వీపములు ముందుగావిమర్శించి తాము తెలుసుకొనుచున్నారు - అంతటవిశదముచేయుచున్నారు - ఉక్తములవిచారమిటువంటిదె ॥

మథాహుః శ్లోకః

ప్రారభ్యతేనఖలువిఘ్నభయేననీచైః ప్రారభ్యవిఘ్ననిహతావిరమంతిమధ్యాః।
విఘ్నైఃపునః పునరపి ప్రతిహన్యమానాః ప్రారబ్ధముత్తమజనానపరిత్యజంతి॥

అయిదేండ్లక్రిందటక ప్తానరాససాహేబు ఉత్తరధ్రువునిదిక్కున ౮౦ అంశల మీదికి పోయెను-అక్కడసముద్రముఘనీభూతమై యున్నది - దానిపేరుబరఫఅనుచున్నారు-అందులోనావది గబడిబహుకష్టపడిన్ని ధైర్యమునవలంబించియుక్తిచేత సపరివారముగా మళ్లివచ్చి యింగిలాండుదేశము ప్రవేశించెను - అతనిజూచిమందరికిమిక్కిలియానందమాయను- అక్కడివృత్తాంతము జెప్పగావినిమిక్కిలి ఆశ్చర్యమాయను - అక్కడనడిచినవృత్తాంతమంతయుపుస్తకములో వ్రాసెను - అదిచూడనతిమనోహరమై యున్నది-అతనికిసరకరువారు ౫౦౦౦౦ రూపాయిలు బహుమానమిచ్చిరి - సరరాససాహెబు అనికితాబున్ను ఇచ్చిరి - ఇట్లు వారియందు విచారము ప్రతిష్ఠయున్నన్నది గనుక వారుబహుశ్రమజేయుచున్నారు - ఇందులో ద్రవ్యలాభముపేరు ప్రతిష్ఠ అన్నియుంగలిగెను - ఇంగిలాండుమొదలుగాసిదేశములపేళ్లు భూగోళముకొసనువ్రాయుచున్నాము - అవిన్నిభూచిత్రమనంగానకషా అనుచున్నారు అదిన్నిచూడగానంతయుధ్యానమునకురాగలదు॥

సాహెబుజనులులెస్సగావిచారించిచూచి యేదిసత్యమో అదెచెప్పుదురుగాని యసత్యమునుబుద్ధిచేతకల్పించి చెప్పరు - తెలియనివిషయమును అజ్ఞాతమనె వ్రాయుచున్నారు - వారున్ను పృథివిన్నిగ్లోబ్ అనగాగోళాకారమనుచున్నారు - దీనివిషయమై ప్రమాణమున్ను తెలియజెయుచున్నారు - ఎట్లంటె॥

పృథివి అద్దమువలెనుంటె సముద్రముమీదనావలువచ్చుచుబోవుచునుండగానడమ చెట్లుగుట్టలు ఎవిన్నిచాటుండవు - చుట్టునీళ్లె ఉండును - అక్కడనెకరికి నెకరినావయంతయు నెకపారిగాకనుపడవలెను - లెదాదూరమునందుండగాసూక్ష్మవస్తువుకనుపడరాదు స్థూలవస్తువెకనుపడవలెను - ఇట్లుకనుపడకముందుగా మీదనున్న స్తంభాగ్రభాగముసూక్ష్మవస్తువెకనుపడుచున్నది తదనంతరముకొంచము కొంచము గాదగ్గిరికివచ్చినట్టు కొంచము కొంచము క్రిందకబడిపింమటనంతయుంగనుబడుచున్నది-గనుక పృథివిగోళాకారము గానున్నది - దానిమీదికినెక్కిరాగానీ ప్రకారముగనుబడుచున్నది-ఇదిగాకచంద్రగ్రహణకాలమునందుచంద్రునిమీదభూఛాయవర్తులముగానెపడుచున్నది గనుక భూమిగోళాకారమెనని తెలియవలెను॥

పూర్వపక్షీ

అయ్యా మీరెచెప్పితిరిగదా ప్రత్యక్షవిరుద్ధమెదో అదిసత్యమనినమ్మవద్దని - మాకైతెపృథివికమలపత్రమువలెవృత్తాకారమై కనుపించుచున్నది మీరుగోళాకారమని చెప్పుచున్నారు - అదేసత్యమనియెట్లునమ్మవచ్చును॥

ఉత్తరము - భాస్కరః

సమో యతస్స్యాత్పరిధెశ్శతాంశః పృథ్వీచపృథ్వీనితరాంతనీయాన్।
నరశ్చతత్పృష్ఠగతస్యకృత్స్నా సమెవతస్య ప్రతభాత్యతస్సా॥

భూగోళముపూర్వపశ్చిమములు రాశిచక్రవెష్టితములై యున్నవి-ఎట్లంటె-ప్రత్యక్షముగా నక్షత్రములుగనుబడుచున్నెయున్నవి-పేంటిరాసులుపండ్రెండు-ఒక్కొకరాశికిముప్పదెసియంశలు గలవు-ఈప్రకారముగా౩౬౦ అంశలుగలవు-ఈచొప్పున నేదక్షిణోత్తరములున్ను ౩౬౦ అంశలు ఇవెభూపరిధియన్నది-ఈయంశలపేరెదరజాలు-అనుచున్నారు- డిగ్రీలున్ను అనుచున్నారు- పరిధియనంగాభూవెష్టనము-దానిశతాంశమనగానూరొపాలు-అనగాకొంచముఅధికముగా ౩౪ అంశలుపేంటికోసులు ౧౦౦ కోసులకు కొంచమెక్కువ-ఇంతపృథివిసమానముగాయుంచున్నది-ఎందుకంటె - ౩౪౹ అంశలపర్యంతము జ్యాచాపము సమానమై యున్నది గనుక - ఇంతమాత్రముపృథివి అద్దమువలెనున్నదని తెలియవలెను - భూమిమిక్కిలి పెద్దది మనుష్యుడుమిక్కిలి చిన్నవాడుఅందువలన భూమిమీదనున్న మనుష్యునికినంతభూమి యద్దమువలెకనుబడుచున్నది - కారణము - మనుష్యునిదృష్టిదూరముగా ప్రసరించదు గనుక - కావునభూమిగోళమువర్తులమై యున్నది - ఇదెయథార్థము - ఇతిగోళ ప్రతిపాదనం॥

విస్తృతిన్ని ౫౦౦౦౦౦౦౦౦ యోజనములని భాగవతములో వ్రాసిరి గానియంత లేదు-ఎట్లంటె॥

భాస్కర శ్లోకము

నిరక్షదెశాత్క్షితిషోడశాంశె భవెదవంతీగణితేనయస్మాత్।
తదంతరంషోడశసంగుణంస్యాద్భూమానమస్మాద్బహుకింతదుక్తం॥

నిరక్షదెశమనగావిషువతీ స్థానముదానికి దగ్గిరనున్నదిగనుకలంకాపురి - దానివద్దనుండి అవంతియనగా ఉజ్జయినీపురి అదిభూమి ౧౬ అంశమందుగలదు-ఇదిగణితముచేత సిద్ధమాయెను - ఈలాగునగదా-ఉజ్జయినిలో అక్షాంశ ౨౨౪ ఇవి ౩౬౦ అంశలలో ౧౬ పాలు అయను గనుక లంకకున్ను ఉజ్జయినికిన్ని నడిమికోసులను ౧౬ రింట ఎచ్చగుణించగా భూమానమాను - ఇట్లుండగానెక్కువమని యెందుకనవలెను॥

లంకసముద్రములోదూరమునందున్నది అదిమాకుకనుపడదు దానికిన్ని ఉజ్జయినికిన్నినడిమికోసులుయెట్లుగుణించవలెనంటె చూడదగినస్థలమునందెచెప్పెము॥ భా - శ్లో॥

పురాంతరంచెదిదముత్తరంస్యాత్తదక్షవిశ్లేషలవైస్తదాకిం।
చక్రాంశకైరిత్యనుపాతలబ్ధ్యాయుక్తంనిరుక్తంపరిధెః ప్రమాణం॥

ఉత్తరపురాంతర మీలాగునగదా - ఉజ్జయినికిచక్కనియుత్తరమునకోటయనెపత్తనముకలదు - ఉజ్జయినిలో అక్షాంశలు ౨౨౪ కోటలో ౨౮౪ రెండంశల అంతరమాయెను - రెండుపురములనడిమికోసులు ౬౮ అయను రెండంశలకు ౬౮ కోసులైతే ౩౬౦ అంశలకునెన్ని

యానని అనుపాతగణితమును జేయవలెను-అదియెలాగుననగదా ౬౪ కోసుల ౩౬౦యింటనెచ్చగుణించి రెంటభాగించగా భూమానమౌను - ఈ ప్రకారముగానె గ్రామమునందైనా - మెషాదిగెసాయనభాగ సూర్యోదినార్ధజాభా పలభాభవెత్సా - అని గ్రహలాఘవములో జెప్పిన రీతిగాపలభాసాధించి - తథాక్షుచ్ఛాయెషుఘ్న్యుత్కుభామ్యాః కృతిదశమలవోనామహాశాపలాంశాః - ఇట్లుగణితముచేత అక్షాంశతెలిసిదానికినుత్తర గ్రామమునందు నీప్రకారముగా జూడగానెన్ని యంశలెచ్చావో ఆ రెండు గ్రామములనడిమికోసులపూర్వోక్తప్రకారముగాగుణించి భాగించగా భూమానము డెలియవచ్చును - ఇవ్విధంబునపరిధిమానముకోసులు ౧౧౫౨౦ అవును - ఇవికొలిచిచూచినవి కావు కొలిచిచూడగా కొంతయెక్కువయుయ్యెనిఅయినాయిమ్మడికం టెనెక్కువయొకప్పుడు గావు- ఈలాగుననుండగానే బదికోట్లయోజనములనియెట్లు చెప్పవచ్చును॥

భాస్కరః శ్లోకః

ప్రోక్తో యోజనసంఖ్యయా కుపరిధిస్సప్తాంగనందాబ్ధయ - ౪౯౬౭

స్తద్వ్యాసః కుభుజంగసాయక భువస్సిద్ధాంశకేనాన్వితాః - ౧౫౮౧

౧/౨౪

పృష్ఠక్షేత్రఫలంతథాయుగగుణస్త్రింశచ్చరాష్టాద్రయో - ౭౮౫౩౦౩౪

భూమేఃకందుకజాలవత్కుపరిధివ్యాసాహతేః ప్రస్ఫుటం॥

ఇందులో పూర్వపశ్చిమపరిధికోసులు విషువత్‌స్థానమునందలివి యోజనచతుర్గుణితములు - ౧౯౮౬ ఈకోసులుచిన్నవి॥ సామాన్యక్రోశలక్షణంలీలావత్యాం

యవోదరైరంగులమష్టసంఖ్యైర్హస్తోంగులైష్షడ్గుణితైశ్చతుర్భిః। హస్తైశ్చతుర్భిర్భవతీహదండః క్రోశస్సహస్రద్వితయేన తేషాం॥ స్యాద్యోజనం క్రోశచతుష్టయేనేతి॥

ఈమానముచేత ౮౦౦౦ మూళ్లుకోసు అయ్యెని-ఇంగ్రేజీమైలు ౩౧౬౮ మూళ్లది-దీనిద్విగుణము క్రోశమానము ౬౩౩౬ మూళ్లదియౌచున్నది॥

హస్తప్రమాణమునందున్న భేదమున్నది- యథా - శ్లో॥

బ్రహ్మవిష్ణుశివానాంతుయెహస్తాః పరికీర్తితాః। షట్పప్తాష్టయవోన్మానైరంగులైస్స్యుఃక్రమాదమీ॥

గౌకోసుచిన్నది- గౌకోసు అనంగా ఆవు అంభా అనిఒర్లితె రెండువంకల నెంతదూరమువినవచ్చునోయంతదూరమౌను - ఈమానము శ్రీకాశీక్షేత్రమునందుపంచక్రోశమునందుగలదు - మొగిలికోసుదీనికంటె కొంచముపెద్దది- గోండీకోసుఅంతకంటెపెద్దది. దక్షిణదేశమునందు క్రోశమానముపేరురెండుగడియలడోవమందురు - యోజనముపేరుగావు అందురు - ఇందులోనె మానముచేతనైనా నెబదికోట్లలెక్కచూడవచ్చినాయోజనమునకుబదులుమూరపట్టినాగానివిస్తారమవుచున్నది- గనుకనె బదికోట్లనెడిది యెట్లుసత్యమనవలెను॥

ఈపరిధెసత్యమనియెట్లునమ్మవలెనంటిరా—భా—శ్లో

శృంగోన్నతిగ్రహయుతిగ్రహణోదయాస్తచ్ఛాయాదికంపరిధినాఘటతేయునాహి।

నాన్యేనతేనజగురుక్తమహీప్రమాణప్రామాణ్యమన్వయయుజావ్యతిరేకకేణ॥

చంద్రశృంగోన్నతిగ్రహణాదికముగణితము ఈపరిధిచేతనెయవుచున్నది- రెండోదానిచేతకాదు - ఇట్లు అన్వయవ్యతిరేకములచేత నీపరిధె సత్యమనినమ్మవలెను - సాహెబుజనులకొలతలో నున్న ఈపరిధిప్రకారముగానెవచ్చినది - కొంచముయెక్కువతక్కువలు కోసులప్రమాణముపెద్దది చిన్నదియవుటచేతనవుచున్నవి॥

పృథివినిశెషుడుధరింపుచున్నాడనిభాగవతములో వ్రాసిరి అక్కడక్కడకూర్మముమీదనున్నదియని వరాహముమీదనున్నదియని వ్రాసిరి॥

యథాచాహుః—శ్లోకః

సర్వాస్సర్వదివౌకసాంవసతయః శృంగేషుయస్యాసతె

సోయంహేమగిరిఃక్షితావపివసన్కస్త్వస్తితిన జ్ఞాయతె।

సాశేషస్యశిరస్సుసర్షపసమాశేషఃకరేకంకణం

యస్యాస్తేసశివోయదీయహృదయెతత్త్వోమహాన్నాపరః॥

భర్తృహరిః

జాతఃకూర్మస్సఏకఃపృథుభువన భరాయార్పితంయెనపృష్ఠం

శ్లాఘ్యంజన్మధ్రువస్యభ్రమతినియమితంయత్రతెజస్వచక్రం।

సంజాతవ్యర్థపక్షాః పరహితకరణెనోపరిష్టాన్నచాధో

బ్రహ్మాండోదుంబరాంతర్మశకవదపరెజంతవోజాతనష్టాః॥

గీతగోవిందె

వసతిదశనశిఖరెధరణీతవలగ్నా. శశినికళంకకలెవనిమగ్నా

కెశవధృతసూకరరూపజయ జగదీశహరె॥

ఇట్లువ్రాసిరిగాని దీనికి ఉత్తరమునుభాస్కరాచార్యులు చెప్పిరి—యథా—శ్లో॥

భపంజరస్యభ్రమణావలోకాదాధారశూన్యా కురితిప్రతీతిరితి॥

భపంజరమనంగానక్షత్రగ్రహరాశిచక్రము- ఇదిభూమికి వేష్టనమై పశ్చిమగతిచేత భూమినిచుట్టుకొనితిరుగుచు మనకు కనుబడుచున్నది గనుకకుః అనగాపృథివి అది ఆధారశూన్యా అనగానెవరిమీదనున్నుండలెదు నిరాధారముగానున్నదియని ప్రతీతివచ్చుచున్నది- ఎందుకంటె క్రిందనెవరైనాయాధారముంటెచక్రమునకునడ్డపడును -అలాగులేదుగనుకనెతిరుగుచున్నది॥

అయ్యా భచక్రము పృథివికిబహుదూరముగాదిరుగుచున్నది గనుక పెద్దపెద్దపర్వతములుభూమిమీదనుండగా అంతరిక్షమునందు మెఘములుండగావాంటినిచుట్టుకొని యేలాగునతిరు

గుచున్నదో అలాగుననె శేషునిచుట్టుకొని తిరుగుచున్నంతవలెననితోచుచున్నదిమంటిరా-సాహే బుజనులు విలామతినుండి నావమీదగూర్చుండి పశ్చిమ ముఖముగానడిచి నడిచి భూమివచ్చె నా కాలినడతనున్న మళ్లిసము ద్రముపచ్చెనా నావచేతనున్నపశ్చిమముఖముగానెపోయిపోయి తమపూర్వస్థానమైనవిలామతికివచ్చిరి-ఈ ప్రకారముగానెపూర్వాభిముఖముగాపోయిన్నివచ్చి రి - ఈ ప్రకారమె విషువత్తువద్దనుండిదక్షిణోత్తరములు ౬౦ అంశలదనుకతిరిగిరి గానిమె క్కడనడ్డపడలెదు ॥

ఇది ప్రత్యక్షముగాతెలిసిన్ని శేషుడుమొదలైన వాడెక్కడనున్నారనవలెను - దీనిబట్టి పృథివిని రాధారమనిన్నిగోళాకారమనిన్ని ప్రత్యక్షముగానె తెలియుచున్నది ॥

ఇందులోనింకనొకమాశ్చర్యకరమైనచమత్కారమున్నది-అదిమెట్లంటె-పశ్చిమముఖము గాపోయివచ్చినవారికినొక్కొక్క ప్రదక్షిణమునకునొక్కొక్కదివసముతక్కువపడుచున్నది- పూర్వముఖముగాపోయివచ్చినవారికి ప్రదక్షిణమునకునొకదివసముయెక్కువౌచున్నది - ఇద్దరి సందునరెండుదివసములు అంతరముపడుచున్నది - దీనివివరణమెట్లంటె - ఇద్దరు పురుషులు మెష సంక్రమణ ప్రవేశ దివసమునందు నొకస్థలమునుండివెళ్లిపునః మెషసంక్రమణప్రవేశము నాడొక సౌరవర్షమునకునిద్దరొకసమయమునందె స్వస్థానముచెరగా స్వస్థానమునందున్న వారికిసౌరవర్షమునందు సావనదినములు ౩౬౫ ఔచున్నవి - పూర్వముఖముగాపోయివచ్చిన వారికి ౩౬౬ పశ్చిమముఖముగాపోయివచ్చినవారికి ౩౬౪ దివసములౌచున్నవి - దీనికారణ మెట్లంటె - పశ్చిమముఖముగాపొయ్యేవారు సూర్యునితోడనడుచుచున్నారు గనుక ప్రదక్షిణమునకునొకదివసముతక్కువౌను - పూర్వముఖముగాపొయ్యేవారు సూర్యునికినెదురునడుచు చున్నారుగనుగ ప్రదక్షిణమునకు నొకదివసమెక్కువౌను - దినరాత్రమానము ఎక్కువతక్కువౌట చేతనీచొప్పునవౌచున్నది - ఇదిసూక్ష్మదృష్టిచేత విచారించి చిత్తానకుతెవలెను - మెషసంక్రమణమనిబోధపడుటకు వ్రాసినాము గాని మేనాడుపోయి మేనాడువచ్చినా ప్రదక్షిణమునకు నొకదివసముతక్కువయెక్కువమీద వ్రాసినచొప్పునకాగలదు ॥

దీనివిచారమునుబాలబోధార్థముగాస్థూలమానముచేతగల్పనజెసివ్రాయుచున్నాము- అదిమెట్లంటె - భూగోళము పూర్వపశ్చిమపరిధి అంశలు ౩౬౦ టిని నాల్గుపాళ్లుచెసినాల్గుపురములనొకటికి నొకటి ౯౦ అంశలు అంతరముగల్గునట్లుకల్పించిరి ॥

అత్రభాస్కరః శ్లోకః

లంకాకుమధ్యె యమకొటిరస్యాః ప్రాక్పశ్చిమెరోమకపత్తనంచ

అధస్తతస్సిద్ధపురమితి ॥ కువృత్తపాదాంతరితానితానీతిచ ॥

ఇట్లునాల్గుపురములలోనొకపురములోనుదయమైతెదాని పూర్వపురమునందు మధ్యా

హ్నము - దానిపూర్వపురమునందు నస్తమయకాలము - దానికిపూర్వపురమునందు నర్ధరాత్రము - ఈచొప్పునవౌచున్నవి ॥

యథా శ్లోకః

లంకాపురెర్కస్యయదోదయస్స్యాత్తదాదినార్ధంయమకొటిపుర్యాం

అధస్తతస్సిధపురెస్తకాలస్స్యాద్రోమకేరాత్రిదళంతదైవెతి॥

ఈప్రకారముగానౌచున్నవిగనుకనిద్దరుపురుషులుభగవదారాధనజెసిసూర్యగతితుల్యగమనవిమానములసంపాదించుకొనియిద్దరులంకకువచ్చిఅక్కడనుండిమధ్యాహ్నకాలమునందునొకడుపూర్వాభిముఖముగా నొకడుపశ్చిమాభిముఖముగానొకపారెవెళ్లిరి-అందులొపశ్చిమాభిముఖము గానడిచెవాడు సూర్యునికివెంబడిగానెనడిచెనుగనుకనతనికినెక్కడికిపోయినామధ్యాహ్నకాలమె యౌచునుండెను ౬౦ ఘడియలకుసూర్యుడుభూగోళప్రదక్షిణముజెసిలంకకువచ్చేవరకునాపురుషుడున్నలంకకుచెరెను-ఇంతలోలంకలొనున్నవారిక్కినొకదినమురాత్రి పగళ్లాయను - ఆపురుషునికిసదామధ్యాహ్నమెకానిరాత్రిలేకపోమె గనుక నొకదినముకాకపోమెను - ఎందుకంటె-ఇనోదయద్వయాంతరంతదర్కసావనందినం-అనిమతనికినస్తమానమెలేకపోమెనుగనుకరెండో ఉదయములేదు-అందువలనసావనదినమున్నూలేదు - పూర్వాభిముఖముగానడిచెపురుషునికిఅతడులంకనుండి పూర్వముగా ౯౦ అంశలు ౧౫ ఘడియలకాలములోపొయ్యేవరకుసూర్యుడులంకనుండిపశ్చిమముగా ౯౦ అంశలు ౧౫ ఘడియలకుపోమెను - ఇద్దరికి ౯౦ అంశలు అంతరముపడెగనుక అక్కడనాపురుషునికి నస్తమయమాయెను - అక్కడనుండిమాపురుషుడు ౧౫ కాలములోముందరపూర్వముగా ౯౦ అంశలమీదయమకొటిపురముచెరెవరకు సూర్యుడు పశ్చిమముగా ౯౦ అంశలమీద రోమకపత్తనముజెరెను - అపుడుఇద్దరికి ౧౮౦ అంశలుఅంతరముపడెనుగనుకనాపురుషునికియమకొటిపురమునందర్ధరాత్రమాయను- అక్కడనుండియతడు ౧౫ కాలములో పూర్వముగా ౯౦ అంశలుపొయ్యేవరకుసూర్యుడురోమకపత్తనమునుండిపశ్చిమముగా ౯౦ అంశలుయెదురుగావచ్చె గనుక నక్కడనాపురుషునికి సూర్యోదయమాయను - అక్కడనుండ ౧౫ కాలములోపూర్వముగా ౯౦ అంశలమీదసిద్ధపురము పురుషుడుచెరెవరకు సూర్యుడున్నపశ్చిమముగా ౯౦ అంశలమీదసిద్ధపురముచేరెను- అక్కడపురుషునికి మధ్యాహ్నకాలమాయను - అక్కడనుండి ౧౫ కాలములొపూర్వముగా ౯౦ అంశలు పురుషుడు పొయ్యేవరకు సూర్యుడు పశ్చిమముగా ౯౦ అంశలుపోమె గనుక నక్కడనాపురుషునికి నస్తమయమాయను - అక్కడనుండి ౧౫ కాలములో పూర్వముగా ౯౦ అంశలమీదరోమకపత్తనముపురుషుడుచేరెవరకుపశ్చిమముగా ౯౦ అంశలమీదయమకొటిపత్తనము సూర్యుడు చేరెను - ఇద్దరికీ ౧౮౦ అంశలు అంతరమాయెగనుక నాపురుషునికి రోమకపత్తనములో నర్ధరాత్రమాయను-అక్కడనుండి పూర్వముగాలంకదిక్కుగా ౧౫ కాలములో ౯౦ అంశలు పురు

షుడునడిచేవరకు సూర్యుడు యమకోటినుండిపశ్చిమముగాలంకవంక ౪౫ అంశలు ఎదురువచ్చెను - అక్కడనాపురుషునికి పునరుదయమాయను - అక్కడనుండి ౭౫ కాలములో పూర్వముగా ౪౫ అంశలమీద లంకకుపురుషుడుచేరేవరకుసూర్యుడు ౪౫ అంశలు పశ్చిమముగానడిచిలంకచేరెను - అక్కడనా పురుషునికి రెండో మధ్యాహ్నమాయను - ఇట్లు ౬౦ ఘడియలకాలములోనె రెండు సూర్యోదయములౌట వలనపూర్వాభిముఖముగాపోయినపురుషునికి రెండుదినములాయను - గనుక లంకలోనున్న వారికి నొకదినము - పూర్వముగాపోయినవానికి రెండుదినములు - పశ్చిమముగాపోయిన వానికి నొకదినమున్నులేదు - గనుక యిద్దరుపురుషులకు రెండుదినములు అంతరమాయను - ఈప్రకారముగానెన్ని ప్రదక్షిణములైతె అన్నిదినములు మీదవ్రాసిన చొప్పునతక్కువయెక్కువలౌను-ఇట్లు తెలియవచ్చెను ॥

అయ్యా సాహేబుజనులువిషువద్దక్షిణమువంక ౬౦ అంశలపర్యంతముపోయినారనిమీరు చెప్పుచున్నారు సత్యమేకాని - అక్కడ శేషుడు లేడు - శేషుడుపృథివిక్రింద నున్నాడు - క్రిందనెక్కడనంటె - ఉత్తరధ్రువస్థానముమీదిప్రదేశము దేవతలది - దక్షిణ ధ్రువస్థానముక్రింది ప్రదేశము రాక్షసులది - గనుక దానిక్రింద శేషుడు భూమినితనపడిగెమీదధరించియున్నాడు - అందువలనభపంజరముతట్టుకోనదు - సాహెబులనడకకునుపరోధము లేదు - అనియంటిరా రెండో ధ్రువునిపేరెభాగవతమున లేదు - మంచిది ఈలాగుననైనాయెట్లుసంభవించెని ॥

భాస్కరః శ్లోకః

మూర్తోధర్తాచేద్ధరిత్ర్యాస్తదన్యస్తస్యాప్యన్యోప్యేవమత్రానవస్థా
అంత్యే కల్ప్యాచేత్స్వశక్తిః కిమాద్యే కింనోభూమిస్సాష్టమూర్తేశ్చమూర్తిః ॥

పృథివిబహుబరువు గనుక నాకాశములోనుండనేరదనిదానిధరించువాడున్నాడనియనవలెను అయితే ధరించేవాడున్నా పృథివికంటె పెద్దైతేనెధరింపగలుగును — అందుకై ॥

సాశేషస్యశిరస్సుసర్షపసమా - అనియన్నారుగనుక - అతడుతానెపెద్దవాడైయుండిన్ని పృథివినిబట్టుకొని యాకాశమునందెట్లుండెని - వుండనేరడు గనుక అతనిమూడోవాడుధరించుచున్నాడని కల్పించవలెను - అతనినాలుగోవాడు - ఇట్లుగల్పనకునంతముదగలకపొయ్యెని - అందుకుకొసవాడుతనశక్తిచేతనె యాకాశమునందున్నాడని కల్పన చేయవలసివచ్చెను - దానికినింతగురుత్వమునకంటె మొదటి పృథివితనశక్తిచేతయాకాశమునందున్నది యనియంటె తగివెలెదు - భూమిన్నిఅష్టమూర్తిధరుడైన శివునికి మూర్తియౌను గనుక దీనియందుశక్తిగల్పించవచ్చును - కావునభూమియాకాశమునందుండుటె సత్యము ॥

Tel. 4

ఎట్లున్నదియంటె — భాస్కరః శ్లోకః

భూమేఃపిండశ్శశాంకజ్ఞకవిరవికుజేజ్యార్కినక్షత్రకక్ష్యావృత్తైర్వృత్తోవృత
స్సన్మృదనిలసలిలవ్యోమతేజోమయోయం । నాన్యాధారఃస్వశక్త్యైవవియతినియతం
తిష్ఠతీహాస్యపృష్ఠేనిష్ఠంవిశ్వంచశశ్వత్సదనుజమనుజాదిత్యదైత్యంసమంతాత్ ॥
సర్వతఃపర్వతారామగ్రామచైత్యచయైశ్చితః । కదంబకుసుమగ్రంథిఃకేసరప్రసరైరివ ॥

పంచభూతాత్మకమున్ను గోళాకారమునైన్నియున్న భూపిండము గ్రహనక్షత్రకక్ష్యావృత్తములచేత వెష్టితమై యున్నది - గ్రహస్థితిముందుఖగోళవిచారములో జెప్పబడగలదు - ఇంకనెట్లున్నదియంటె - వేరెయాధారము లేకనె తనశక్తిచేతనె యాకాశమునందున్నది - దీనిపృష్ఠ భాగమునందంతట సర్వ కాలము మనుష్యులు దేవతలు దైత్యులుమొదలైనవారితో గూడియున్న ప్రపంచమున్నది - ఇంకనెట్లున్నదియంటె - చుట్టున్ను పర్వతములు ఉపవనములు గ్రామములు చైత్య ప్రాసాదములువీటితోగూడి - కడిమిపువ్వులోపలి గ్రంథికెసరములతో గూడియేలాగున్నదో ఆలాగున్నది ॥

పూర్వపక్షి

అయ్యా భూమిగోళాకారమై కొంచమువెడల్పై యాకాశమునందెయుండుగాని - దీనిచుట్టున్ను గ్రామాదులున్నవియని యనుచున్నారు - అందుకుమనము భూమిమీదనున్నాము గనుక నిలిచియున్నాము - క్రిందున్నవారుయెచొప్పుననిలిచియుండెరు - అంటిరా ॥

భాస్కరః శ్లోకః

ఆకృష్టిశక్తిశ్చమహీతయాయత్ఖస్థంగురుస్వాభిముఖంస్వశక్త్యా ।
ఆకృష్యతెతత్పతతీవభాతిసమెసమంతాత్క్వపతత్వియంఖె ॥

పృథివియందునాకర్షణశక్తిగలదు - అందువలన ఏగురుపదార్థము నాకాశమునందు వెసినా అదిపృథివిచేతస్వశక్తిచేతతనవంకగాగుంజబడుచున్నది - అదిమనకుపడుచున్నట్టుగనుపించుచున్నది - గానితనంతటతాను పడదు - తనంతటనెపడే పక్షమునందాకాశమంతట సమానమైయుండగాదానివంకబోకపృథివివంకనెయెందుకు వచ్చును - ఈప్రకారముగానెపృథివ్యాకర్షణశక్తిచేత క్రిందిజనులున్ను లోహచుంబకమును లోహమువలెపృథివినెయాశ్రయించుకొనియున్నారుగాని రెంటోవంకబడిపోరు ॥

పడిపోకయున్నాగాని క్రింది వారుకాళ్లు మీదతలలు క్రిందుగానుండవలెనంటిరా -

భాస్కరః శ్లోకః

యోయత్రతిష్ఠత్యవనింతలస్థామాత్మానమస్యా ఉపరిస్థితంచ ।
సమన్యతేతఃకుచతుర్థసంస్థామిథశ్చతెతిర్యగివామనంతి ॥
అధశ్శిరస్త్వంకుదళాంతరస్థాశ్ఛాయామనుష్యా ఇవనీరతీరె ।
అనాకులాస్తిర్యగధఃస్థితాశ్చతిష్ఠంతితెతత్రవయంయథాత్ర ॥

ఎవరెక్కడనున్నారో వారక్కడభూమితమక్రిందనున్నతాముభూమిమీదనున్నామనేమెంచుచున్నారు-అందువలనభూమిచతుర్థభాగమునందున్నవారుతమలోనెకరినియొకరువంకరగానున్నారని మెంచుచున్నారు-భూమ్యర్థభాగమునందున్నవారొకరినియొకరుతలక్రిందుగానున్నారని మెంచుచున్నారు - ఏచొప్పుననంటె - నీళ్లయొడ్డుననిలుచున్నవారికితమనీడ తమకుతలక్రిందుగాగనుపించినట్టు - కావుననెక్కడనున్నవారక్కడ మనమిక్కడ నెట్లుస్వస్థముగానున్నామో యిట్లుస్వస్థముగానేయున్నారు-ఈలాగుననుండగా శేషుడు పృథివిక్రిందనున్నాడనియనుచున్నారు - క్రిందిప్రదేశమేదియని తెలియవలెను - మీదిప్రదేశమేదియని తెలియవలెను - గనుక శేషుడుధరించుటసత్యమనినమ్మ తోచదు ||

పూర్వపక్షి

అయ్యా శేషుడు మనకుకనుపడడు - అతడుండే స్థానమును మనము చూడలేమని మీరు యుక్తిచేత లేడని చెప్పుచున్నారు - గాని భూకంపము మనకనుభవసిద్ధమేగదా - దానికి కారణము శేషుడేనని చెప్పుచున్నారు||

హనుమన్నాటకాంతె శ్లోకః

శ్రుత్వారావచరిత్రమద్భుతరసంకో విస్మయం నెప్యతె
జ్ఞాత్వా చై వవిరించినా త్రిభువన త్రాణాయమెనిర్మితాః।
అశ్రో త్రాః ఫణినస్త దెతదుచితంనొ చేదహిస్వామినా
నిర్ధూతె శిరసిక్వభూః క్వ గిరయః క్వైతెదిశాంనాయకాః ||

ఇట్లు శేషుడుశిరస్సు గదిలించగానె భూకంపమౌచున్నది గనుక శేషుడుధరించియుండుటే సత్యము

ఉత్తరము

భూకంపమునకు కారణము శేషుడుగాడు - ఇంక నేమియన్నను - భూమధ్యమునందునానాపదార్థములున్నవి - అవికలసియున్నవి - మనశరీరమునందువాయురక్తముల సంచారముననైనాడీమార్గములేచొప్పుననున్నవో - ఆచొప్పునపృథివియందున్న వాయుజలములు నడిచేటందుకై మార్గములున్నవి - నీళ్లగుణమీలాగునయున్నదిగదా - ఉష్ణత్వముచేతపలచనై యుబ్బియెక్కువౌచున్నది - ఆయుష్ణత్వమువలన నుదకములు ఆవిరివెళ్లిబైటికివెళ్లజూచుచున్నవి - వాటికి త్రోవలేకపోయెనాఅవితమశక్తిచేతపృథివినిపగలకొట్టిబైలువెళ్లగాభూకంపమౌచున్నది-ఇటుగనుకనే యొకచోటభూకంపమౌచున్నది - ఒకచోటకాదు - శేషుడేకారణమై తేనంతటనొకపారే కావలెను - గనుక శేషునితలకదిలించుటకారణముకాదు - నీళ్లుపగలగొట్టుటే కారణమనెడిదిసత్యము - నీళ్లయావిరిబల్లముచేత నావలుబండ్లునడుచుచున్నవి - ఇదిముందుగా తెలుసుకొనేవారికిన త్యాశ్చర్యమై తోచును - ఎందుకంటె - బహుదినములనుండి పృథివియద్దమువలెనున్నది శేషునిమీదనున్నదియనెడిపురాణ వాక్యములయందుమతిదృఢమై యున్నదిగనుకమ

థార్థమై యుండగానున్నచక్కగావివరించిచెప్పగానున్న దీనియందుల త్యముగదిరిచక్కగామనుస్సునపట్టదు ||

ఇక్కడనేయీలాగునగాదు - ఏదేశమునందున్న ముందుగానీరీతిగానె యౌచున్నది - పూర్వమునందు 300 సంవత్సరముల క్రిందటవిలాయతిలో కొలంబససాహెబు పూర్వదిక్కునుండికాలినడనబోయి హిందుస్థానమునుజూచితిమి యింక పశ్చిమదిక్కునుండి నావమీద గూర్చుండి పోయిచూడవలెననియత్నము జేయగానక్కడిజనులు పృథివి గోలాకారముగానున్నదని తెలిసియుండియునతనితో మీరుగోళముదిగిపొయ్యెరు గానిమళ్లీయేలాగుననెక్కివచ్చేరు కావునపోగూడదనంగా నాసాహెబుబుద్ధిమంతుడు గనుక నందరినిసమ్మలిబెట్టికలాసీవారికిధైర్యమిచ్చియక్కడనుండియమరికయనేనూతనద్వీపముజూచి మొదటనదియెహిందుస్థానముకొసమనుకొని పశ్చిమహిందుస్థానమని పేరుబెట్టెను - తరువాతదానికొసకు పశ్చిమముగాపోగా సముద్రమునడమరొకటిగానిది రెండొద్వీపము అమరిక అని పేరుబెట్టెను - అక్కడనుండియతడు మళ్లివచ్చుటజూచి యావెనుకనందరు పోసాగిరి - ఇట్లున్నది గనుక మొదట తెలుసుకొనువారుచక్కగవిచారించిసూక్ష్మదృష్టితోజూడగా దెలుసును ||

పౌరాణికులయుత్తరములు

పౌరాణికులనుచున్నారు - శేషుడుభూగర్భమునందుండి భూమినిధరింపుచున్నాడు - అదియెట్లంటె - భాగవతమునందు శేషుని క్రిందనరకస్థితిని వ్రాసిరి - శిరోమణిగోళాధ్యాయమునందు - ఔర్వేచ సర్వేనరకాస్సదైత్యాః - అనిదక్షిణ ధ్రువస్థానమునందుబడబానలమునందు దైత్యసహితముగా నరకముల వ్రాసిరి-గనుక నానరకస్థానమునకుదూరముగాభూగర్భమునందున్నాడు-ఏబదికోట్లయోజనవిస్తారములోకాలోకపర్వతపర్యంతము వ్రాసిరి గనుక నౌచున్నది||

లోకాలోకపర్వతస్వరూపమునుజెప్పెనుభాస్కరుడు - శ్లో

కోటిఘ్నైర్నఖనందషట్కనఖభూభృద్భుజంగెందుభి ౧౮౭౨౧౩౬౯౨౩౦౦౦౦౦౦౦౦
ర్జ్యోతిశ్శాస్త్రవిదోవదంతినభసఃకక్ష్యామిమాంయోజనైః తద్బ్రహ్మాండకటాహసం
పుటతటె కెచిజ్జగుర్వేష్టనం కెచిత్ప్రోచురదృశ్యదృశ్యకగిరింపౌరాణికాస్సూరయః||

ఈకక్ష్యావ్యాసము ఎక్కువౌచున్నది గానియోజనముల పెద్దమానముచేతబట్టి యేబదికోట్లని స్తారము వ్రాసిరి||

కమలపత్రమువలెపృథివినియేల వ్రాసిరియంటె

ఎక్కడనుండిచూచినాక్షితిజరేఖయద్దమువలెసమానముగా వృత్తముగాగనుపించుచున్నది గనుక కమలపత్రమువలెనున్నదియని వ్రాసిరి - అనియివ్విధంబునపౌరాణికులుయుక్తిచేతనేక వాక్యతజేయజూచుచున్నారు - దీనివిచారముకొసనగాగలదు ||

ఈమూడువాక్యములను భాస్కరాచార్యులు మతాభిమానమునుబిడియమునున్ను విడిచి యథార్థముగా వ్రాసిరి - ఎందుకంటె - ప్రత్యక్షవిరుద్ధముగానుండగా జూచుచు సంగోపనముజేయమనలవిగాక వ్రాసిరి - ముందుయుక్తిగల్పించి ఋష్యుక్తిసత్యము చేయవలెననిపురాణమునా శ్రయించిద్వీపసముద్రాదుల వ్రాసిరి ॥

యథాహభాస్కరః - శ్లో -

భూమేరర్ధంక్షారసింధోరుదక్స్థం జంబూద్వీపం ప్రాహురాచార్యవర్యాః ।
అర్ధేన్యస్మిన్ద్వీపషట్కస్యయామ్యే క్షారక్షీరాద్యంబుధీనాం నివేశః ॥
లవణజలధిరాదౌదుగ్ధసింధుశ్చపశ్చాదమృతమమృతరశ్మిః శ్రీశ్చయస్మాద్బభూవ ।
మహితచరణపద్మః పద్మజన్మాదిదేవైర్వసతిసకలవాసోవాసుదేవశ్చయత్ర ॥
దధ్నోఘృతస్యేక్షురసస్యతస్మాన్మద్యస్యచస్వాదుజలస్యచాంత్యః ।
స్వాదూదకాంతర్బడబానలోసౌపాతాళలోకాఃపృథివీపుటాని ॥
చంచత్ఫణామణిగణాంశుకృతప్రకాశా ఏతేషుసాసురగణాఃఫణినోవసంతి ।
దివ్యంతిదివ్యరమణీరమణీయదేహైస్సిద్ధాశ్చతత్రవిలసత్కనకావభాసైః ॥
శాకంతతశ్శాల్మలమత్రకౌశం క్రౌంచంచగోమేదకపుష్కరేచ ।
ద్వయోర్ద్వయోరంతరమేకమేకంసముద్రయోర్ద్వీపముదాహరంతి ॥

ఇత్యాదికములు వ్రాసిరిగాని - ప్రాహురాచార్యవర్యాః - అనియాచార్యోక్తినివ్రాసితిమియని తెలియజేసినందువలన - తమకుసత్యముగాతోచకపోయినా ఋషిప్రోక్తమునురక్షించవలెనని ప్రత్యక్షవిరోధము గనుబడనట్లుగా విస్తారమునుమాత్రముతక్కువజేసివిషువద్దక్షిణమునందు ద్వీపసముద్రాదులున్నట్లు వ్రాసిరియని తోచుచున్నది ॥

దీనికిగారణము - అప్పటిదినములలో విషువద్దక్షిణమునందు మనుష్యసంచారమే లేదని నిశ్చయముండెను - గనుకనే గ్రహలాఘవములోచతుర్థాధికారము నందుగణేశదైవజ్ఞుడు - తథాక్షఛాయేషుఘ్న్యక్షభామ్యాః కృలిదశమలవోనామమాశాపలాంశాః - అనిదక్షిణమునందక్షాంశవ్రాసెను - దీనిటీకలోమల్లారిదైవజ్ఞుడు - తేసదాదక్షిణా ఏవయతోలంకాతోదక్షిణేమనుష్యసంచార ఏవనాస్తి అతస్తేనోక్తాః - అనివ్రాసెను॥

ఆచార్యులుపూర్వమునందు నెవరుచెప్పిరంటె। రోమకసిద్ధాంతేగోళాధ్యాయే - శ్లో॥

క్షారాబ్ధిగర్భంపరివృతో దేవాసురవిభాగకృతే।
మేఖలేవస్థితస్తస్యాస్తత్రద్వీపాశ్చషట్స్థితాః॥
తేచామీపుష్కరఃప్లక్షఃశాల్మలశ్చకుశఃక్రమాత్।
క్రౌంచశ్శాకష్షడ్విధాస్తైస్సౌమ్యాద్యాస్తుప్రదక్షిణాః॥

దుగ్ధంస్వాదుజలంచేక్షుః సురాఘృతదధీనితే।
తత్రసాక్షాత్ప్రసిద్ధపర్యాఃపూర్వేక్షారోదధిఃస్మృతఇతి॥

ఈప్రకారముగా మొదటనున్నదివెనకవ్రాసిరి - ఒకతీరులేదు - భాగవతమునందు-శ్లో॥

లవణేక్షుసురాసర్పిఃపయోదధిజలార్ణవాః।
జంబూప్లక్షౌశాల్మలశ్చకుశఃక్రౌంచస్తథైవచ॥
శాకశ్చపుష్కరశ్చైవసప్తద్వీపా అనుక్రమాదితి॥

ఈమూడుప్రకారములలో నిదియనుక్రమపాఠమిదివ్యుత్క్రమపాఠమని నిర్ణయము చేయగూడదు - పతికుడ్యేచిత్రమనివీరువ్రాసినద్వీపసముద్రములుగనుబడెనేని నిర్ణయముచేయవచ్చు - అవేకనుబడలేదు - అదినీకెట్లుదెలిసెనంటె - సాహేబుజనులు నావమీదగూర్చుండి దక్షిణమునందు ౭౦ అంశలవరకుబోయిరనిమనుపేవ్రాసితిమి - వారికినిందులోనొకటియుం గనుబడలేదు - అంతటనొకక్షారసముద్రమేకనుబడెను - అదిన్ని మేఖలవలెనుండలేదు - ఉత్తర దిక్కునునున్నన్నది - ఈలాగుననుండగా నావ్రాతమెట్లు సత్యమనవలెను ॥

ఈప్రకారముగానే యుత్తరదిక్కున మేరుపర్వతము దానిచుట్టు విష్కంభపర్వతములు వాటిమీదజంబూవృక్షాది వృక్షములు సరోవరములున్నన్నవియనివ్రాసిరి॥ భా ॥ శ్లో ॥

ఇహహిమేరుగిరిః కిలమధ్యగః కనకరత్నమయస్త్రిదశాలయః।
ద్రుహిణజన్మకుపద్మజకర్ణికేతిచ పురాణవిదోముమవర్ణయన్॥
విష్కంభశైలాః ఖలుమందరోస్యసుగంధశైలోవిపులస్సుపార్శ్వః।
తేషుక్రమాత్సంతిచకేతువృక్షాఃకదంబజంబూవటపిప్పలాఖ్యాః॥
జంబూఫలామలగళద్రసతఃప్రవృత్తాజంబూనదీరసయుతేర్మృదభూత్సువర్ణం।
జాంబూనదంహితదతస్సురసిద్ధసంఘాః శశ్వత్పిబంత్యమృతపానపరాఙ్ముఖాస్తే॥
.వనంతథాచైత్రరథం॥

ఇత్యాదులుప్రదములు దిక్పాలపురములున్నవ్రాసిరి - అదిశ్రవణమనోహరముగానున్నది - విస్తారముగా జూడవలెననియుండెనా సిద్ధాంతశిరోమణి గోళాధ్యాయమునందు జూడవచ్చును॥

రోమకసిద్ధాంతేగోళే

మేరుర్జాంబూనదమయోగిరిర్భూగోళమధ్యగః।
వినిర్గతశ్చోభయతస్తద్గ్రేచసురాసురాః॥
విపులశ్చసుపార్శ్వశ్చమందరోగంధమాదనః।
వైభ్రాజంనందనంధృత్వాహ్వయంచైత్రరథంక్రమాత్॥
గంధమాదనమధ్యేతు ప్రాగాదిషుసరాంసితు।
అరుణోదంమహాచంద్రమసితోదంసమానసం॥

కదంబజంబ్వశ్వత్థవటాస్తైతద్గిరి కేతవః।
సరోవ్యాసకృతావృక్షాశ్ఛామాపడ్యోజనానిహీతి॥
మెరుమధ్యేబ్రహ్మపురమిత్యాదితత్రద్రష్టవ్యం॥

ఈలాగున వ్రాసుటకుమూలము - పూర్వమునందుత్తరదిక్కుననున్న బహు దూరము గానెవరుపోజాలరనెడినిశ్చయముండెను - ఇట్లుండెగనుకనే గ్రహలాఘవమునందు రెండో మధికారములో పలభాసాధించిరి॥ శ్లోకః

మేషాదిగెసామనభాగసూర్యేదినార్ధజా భాపలభాభవేత్సా।
త్రిస్థాహతాస్స్యుర్దశభిర్భుజంగైర్దిగ్భిశ్చరార్ధానిగుణోద్ధృతాంత్యేతి॥

దీనివ్యాఖ్యలో మల్లారివిరోధమున్నదిమని వ్రాసెను - ఎట్లంటె ॥ యావదష్టాంగుళపలభా తావదంతరం నాస్తితత్పరతస్సాంతరాణిభవంతీతిబుద్ధిమద్భిర్విశేషాధ్యమితి॥

ఎనిమిది మంగుళముల పలభాపర్యంతమంతరము లేదని వ్రాసెనుగనుకనంతపర్యంతమక్షాంశలు ముప్పదిమూడున్నర ౩౩।౩౬ అయెను-దీనికి నావల నెవరున్నపో లేరనితమమధ్యదేశమునుమాత్రమే సాధించిరి-భాగవతమునందున్నదినమానవృద్ధిక్షయములారు ఘుడియలపర్యంతమే చెప్పిరి-సారాంశములైన మనకరణగ్రంధములుకూపగతభేకన్యాయముతో గూడియున్నవి - సిద్ధాంతమునందున్న గణితమునుసమగ్రపృథివీవిషయముగా జెప్పిరి - మనుష్యగతినిమాత్రము కరణగ్రంధములకంటెనెక్కువగా వ్రాసిరిగాని సాంప్రతమునావలెంతపర్యంతము పోచున్నవో అంతపర్యంతము వ్రాయలేదు॥ రోమకసిద్ధాంతె - శ్లో

అమనాంతెవిలోమేననాడీషష్ట్యాసకృద్దినం।నాడీషష్ట్యాసకృద్రాత్రిర్మర్త్యలోకావధిశ్చసఇతి॥

ఇట్లు రెండమనములనంతమునందు ౬౦ ఘుడియలదివసమున్ను ౬౦ ఘుడియలరాత్రిన్ని విషువద్దక్షిణోత్తరములమందు నెక్కడనౌచున్నదో అంతపర్యంతమే మర్త్యలోకావధి జెప్పిరి-గనుకజెప్పినప్రకారముగా దినరాత్రిళ్లు రెండువంకల ౬౬౪ అక్షాంశలమీదటనౌచున్నవి-దీనికారణము - సూర్యునిప్రకాశమన్ని దిక్కుల ౯౦ అంశలపర్యంతము పడుచున్నది - అమనాంతమునందు ౨౩౪ అంశలుక్రాంతియౌచున్నది - గనుక ౬౬౪ అంశలమీదట సూర్యుడు క్షితిజముక్రిందికిబోడుగనుక ౬౦ ఘుడియలుగలది ౧ దివసముక్రాంతివశముచేత రెండువంకలనౌచున్నది - ఈప్రకారముగానెన్ని యంశలమీదనెంతదినరాత్రివృద్ధిక్షయములౌచున్నవో - అదిముందరసవిస్తారముగా వ్రాయగలము॥ శిరోమణావపి - శ్లో

యత్రలంబజలవాజిమోనకాస్తత్రనోదయమచరాద్యముక్తవతీ।
నాన్యసంస్థితితమాన్యథోదితం మేననైషవిషయోనృగోచరఇతి॥

లంబాంశ అనంగా - యంత్రవేధవిధినాధ్రువోన్నతిర్యానతిశ్చభవతోక్షులంబకావితి-ధ్రువోన్నతి అక్షాంశధ్రువునినతిలంబాంశ - ఎక్కడలంబాంశ ౨౮ కంటెతక్కువౌనో - అస్థాన

మేదియంటె ౬౬ అంశలమీదనౌచున్నది - సిద్ధాంతములో పరమక్రాంతి ౨౪ వ్రాసిరి - ఇది కించిత్తుస్థూలమానము - ఇట్లుసిద్ధాంతములో ౬౬ అంశలపర్యంతమే మనుష్యగతియని నిశ్చయమున్నదిగనుకనే యాదేశముమనుష్యగోచరముగాదని వ్రాసిరి - మీదట దేవభూమిదేవోద్యానాదులు వ్రాసిరి - అయితెదక్షిణదిక్కున వ్రాసినక్షీరదధ్యాది సముద్రప్లక్షాదిద్వీపముల వలెనుత్తరదిక్కున వ్రాసినవియన్నిమిథ్య గా గనుపించలేదు - ఇందులో మానససరోవరమున్నది — అరుణోదమునకులాలీసముద్రమనియెరువు చేతవచ్చినపేరున్నది - ఇంకరెండు పెద్దచెరువులున్నవి - వాంటికి మహాచంద్రము అసితోదము అనిపేళ్లు లేవుగాని తెలుపుగానలుపుగానీళ్ల భేదములున్నవి - మిక్కిలియామ్రాదికేతువృక్షములువనములున్న సాహేబుజనులు ౮౧ అంశలపర్యంతముపోయిరిగానివారికినెక్కడగనుబడలేదు॥

ఆ మ్రాదివృక్షములు లేవనుటకు ప్రమాణము

ఈవృక్షములుపూర్వమునందుండి యీవలపడిపోయెననవలెను - అయినా ౧౧౦౦ యోజనములపొడవు వెడల్పుగల వృక్షములు పృథివియందునెక్కడనగుపడవు - లేదులోమకసిద్ధాంతములో నారుయోజనములవిస్తారము వ్రాసిరి - అది సత్యమనవచ్చునేమంటె అంతలేసివృక్షములున్నెక్కడగనుబడలేదు - కాబట్టిభాస్కరాచార్యులువృక్షముల ప్రమాణము వ్రాయలేదు॥

రెండో ప్రమాణము

పృథివిమీద ఉష్ణకటిబంధముసమశీతోష్ణకటిబంధము శీతకటిబంధమని మూడు ప్రదేశవిశేషములజెప్పిరి - అదియేలాగంటె - విషువత్స్థానమువద్దనుండియుత్తరము ౨౩౪ అంశలుదక్షిణము ౨౩౪ అంశలుకూడి ౪౭ అంశలు ఉష్ణకటిబంధము - అనగానుష్ణత్వము చాలాగానుండును - ఇందుకుకారణము - సూర్యుడుదానికినావలనెన్నటికిన్నిపోడు - అందులోనుత్తరక్రాంతియపుడుదక్షిణదిక్కునచలికాలము - దక్షిణక్రాంతియపుడుత్తరదిక్కునచలికాలము ఎక్కడశిరస్సుమీదికిసూటిగ సూర్యుడువచ్చుచున్నాడో అక్కడ నెండకాలము - మనకుశిరస్సుమీదికిసూర్యుడువచ్చునపుడు మందోచ్చముమీదనెక్కువపొడవుననుంచున్నాడుగాని కిరణములు సూటిగబడుచున్నవిగనుక నుష్ణత్వములావుగానుంచున్నది - దక్షిణక్రాంతియందు దూరముననుండగా శీఘ్రోచ్చము మీదనెక్కువపొడవుననుండడుగాని కిరణములువంకరగాబడుచున్నవిగనుకనుష్ణత్వముతక్కువౌచున్నది - దీనికినావలరెండుదిక్కుల ౪౩ అంశలు అర్థాత్తువిషువత్తునుండి ౬౬౪ అంశలపర్యంతము రెండుదిక్కులసమశీతోష్ణకటిబంధము - అనంగాశీతోష్ణములుసమానములుగానుంచున్నవి - ఎందుకంటె - సూర్యుడాస్థానమునకుమిక్కిలిదావుగాబోడు - గనుకనీలాగుననుంచున్నవి - అందులోనున్న తారతమ్యముచేతనుత్తరోత్తరమున శీతముకొంచముకొంచమువెక్కువగానుండును - దానికినావలరెండుదిక్కుల ౨౩౪ అంశలు అర్థాత్తురెండుధ్రువస్థానములపర్యంతము ౯౦ అంశలుశీతకటిబంధము - అనగానక్కడశైత్యముమెండుగానుంచున్నది - గనుక

నక్కడనుంచుకరుళ్లుగట్టియుంచున్నవి - నీళ్లుపేరుకొనియుంచున్నది - ఇందుకుగారణము అస్థలము నకు సూర్యుడుసదాదూరముగానే యుంచున్నాడు ॥

ఇందులో నుష్ణకటిబంధమునకునావల మామిడిచెట్లు టెంకాయచెట్లు చెరుకుఇవిబహూథా ఉండవు - ఎందుకంటె - ఆచెట్లకునుష్ణత్వముచాలాకావలెను - గనుకనే మనదేశమునందు నుష్ణకాలమునందే మామిడిచెట్లుఫలింపుచున్నవి - విషువత్థానమువద్దఅర్థాత్తులంకలో ౧౨ నెలలున్నుమామిడిచెట్లుఫలింపుచున్నేయున్నవి యనిచెప్పుచున్నారు - గనుక మేరువద్దశీతకటిబంధములోనా వృతుమసంభావితమేను - అందునిమిత్తమే మాచార్యులుదానికిబదులుపిప్పలవృతుమును అనగా రావిచెట్లును వ్రాసిరి - దీనివలనమిగిలినచెట్లున్న సంభావితములనేలోచుచున్నది ॥

భాస్కరః

వసంతి మేరౌసురసిద్ధసంఘా ఔర్వేచసర్వే నరకాస్సదైత్యా ఇతి ॥

ఈప్రకారముగానే రోమకసిద్ధాంతమునందున్ను - ఉత్తరధ్రువుని క్రింద మేరుస్థానము అక్కడదేవతులున్నారు - దక్షిణధ్రువుని క్రిందబడబానలస్థానము అక్కడనరకములున్నరాక్షసులున్నారని వ్రాసిరి - గానిసాహేబుజనులు రెండుదిక్కుల ౮౦ అంశలపర్యంతముపోయిరి - దానికినావలమంచుకరుడుగట్టి పర్వతమువలెకనుబడుచున్నది-అందులోనేమియున్నదో తెలియదు

మనుష్యగతివిచారము

మనుష్యగతిదక్షిణదిక్కునవిషువత్తుకునావలనున్ను ఉత్తరదిక్కున ౬౬ అంశలకునావలనున్నమనుపులేదు - ఇక్కాలమునందుముక్తిచేతగలిగెనంటె - అక్కడ ప్రాచీనములైనకొన్నియరణ్య గ్రామములుగొప్పనగరములు ద్వీపములుమొదలైనవియున్నవి - ఉత్తరదిక్కున ౬౦ అంశలపర్యంతముసాహేబుజనులవిలాయితియున్నది - ౭౦ అంశలపర్యంతములపలాండయున్నది - ౭౮ అంశలపర్యంతమురూసదేశమున్ను ఉత్తరఅమరికయున్నీచొప్పుననేయున్నవి ౮౧ అంశలపర్యంతముస్పిచబర్గన అనేద్వీపమున్నది - దక్షిణదిక్కున ౩౪ అంశలమీద అఫరికాదేశము కేపగుడహోప అనెబందరున్నున్నవి- ౩౮ అంశలమీదనయాహాలాండ అనేద్వీపమున్నది అపరాధముజేసినవారినినక్కడికికారాగారప్రవేశప్రకారముగాపంపించుచున్నారు - దానికి నావల ౪౦ అంశలమీద వెండీమసలాండ అనేద్వీపమున్నది ౫౫ అంశలమీదదక్షిణఅమరికా బందరు కేపహార్న అనేపేరటిదియున్నది - వాటియంశలబద్ధములనుటకు నక్కడక్కడ సిద్ధాంతములో జెప్పినట్టుదినరాత్రుల్లైచున్నవి ॥

భాస్కరః

లంబాధికా క్రాంతిరుదక్చయావత్తావద్దినంసంతతమేవతత్ర ।
యావచ్చయామ్యాసతతంతమిస్రా తతశ్చ మేరౌసతతం సమార్థం ॥

ఈహిందుస్థానమునందున్ను ఉజ్జయినీపునామొదలుచేసియక్కడక్కడ సాహేబుజనులు యంత్రవేధచేతనక్షాంశనిశ్చయముజేసిరి - అదియతిసూక్ష్మముయథార్థమైయున్నది - ఇట్లు ప్రత్యక్షముగానుండగా నావలమనుష్యగతి లేదని యెట్లనవలెను ॥

భాస్కరాచార్యులున్ను - ఎంతపర్యంతమీమధ్య దేశజనులుపోగలరో - ఏవిషయముతామున్న చోటనుండే గణితమున దెలుసుకొనశక్యమో - అంతమట్టుకుభిడియమునువిడిచిసత్యమునే వ్రాసిరి - కడమవర్ణనమునసత్యమని తెలిసిన్ని పూర్వగ్రంథవిరోధమున్ను ఋుష్యుక్తివిరోధమున్ను ఆగమ విరోధమున్ను వచ్చుచున్నదియనెడిభయముచేత వ్రాసిరి ॥

ఇందులో ఋుష్యుక్తివిచారముభాగవతమునన్నున్నది సముద్రములుమొదలుసేసి వ్రాసితిమి - ఇదిమేమేకల్పనజేసిచెప్పుచున్నామని యెంచవలదు - సిద్ధాంతశిరోమణివ్యాఖ్యయైనమితాక్షరమందు భాస్కరాచార్యులే వ్రాసిరి. ఏతత్సర్వంపురాణాశ్రితం - అని ॥

ఆచార్యులుమాత్రమేపురాణమునాశ్రయించివ్రాసిరియనికాదు - రోమకసిద్ధాంతమున్నపురాణమునాశ్రయించినదే - అదియెట్లంటె - ఆసిద్ధాంతమున్ను శిరోమణికంటెప్రాచీనముగాని పురాణముకంటె ప్రాచీనముగాదు - గనుక ఋుష్యుక్తివిరోధమును సహింపలేకనే దానియందు వ్రాసియున్నది॥

ఆగమవిరోధభయమున వ్రాసినదియుందరకుగోళవిచారములో గ్రహణనిర్ణయమునందు జెప్పగలము - సాంప్రతము ప్రాచీనగ్రంథానుసారవిచారమును వ్రాయుచున్నాము ॥

భాస్కరః

లంకాకుమధ్యే యవకోటిరస్యాః ప్రాక్పశ్చిమే రోమకపత్తనంచ ।
అధస్తతస్సిద్ధపురంసుమేరుస్సౌమ్యే౽థయామ్యే బడబానలశ్చ ॥
కువృత్తపాదాంతరితానితానిస్థానానిషడ్గోళవిదోవదంతీతి ॥

ఇవ్విధంబునలంకవిషువత్తుకుదగ్గిర నుత్తరపునంకనున్నదిగనుక - కుమధ్యే - అనిభూమధ్యభాగమునందు వ్రాసిరిగాని గణితమున్మాత్రము నిరక్షదేశమని విషువత్థానమువద్దనుండే చెప్పిరి- ఏపూర్వగ్రంథమునుజూచివ్రాసిరియంటె - రోమకసిద్ధాంతములోగోళాధ్యాయమునందు॥

శ్లోకము

చతుష్పార్శ్వాంతరద్వీపేష్వాశాసుసురనిర్మితాః ।
యవకోటీచలంకాచరోమకంసిద్ధపుర్యపి॥
భూపాదమధ్యాదన్యోన్యంస్వర్ణప్రాకారతోరణాః ।
పూర్వాద్యాస్స్యురమీషాంచమధ్యే మేరుర్ద్వయోస్తథా॥

ఇట్లుండగానే - గోళవిదోవదంతి - అనిపరస్పరమే చెప్పిరి॥

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY MADRAS

రామాయణమునందు రాములనుగూర్చి హనుమద్వాక్యము - శ్లో

లంకాదివ్యపురీ దేవత్రికూటశిఖరేస్థితా।
స్వర్ణప్రాకారసహితా స్వర్ణాట్టాలకసంయుతా॥

ఇట్లులంకసువర్ణనిర్మితమనిన్ని అందువిభీషణుండు రాజుగానున్నాడనిన్ని రాక్షసులున్నారనిన్ని వ్రాసిరిగాని సాహేబుజనులుచూడగాలంకయున్నమన దేశమువలెనేయున్నది- సువర్ణమయముగానుండలేదు - సాంప్రతమక్కడనింగ్రీజుజనులసత్తెయున్నది - రాక్షసులు లేరు- ఇది ప్రత్యక్షముగాజూచినది॥

పౌరాణికులు జెప్పుచున్నారు

మీరేద్వీపవర్తమానమును జెప్పుచున్నారో - అదిలంకాద్వీపముగాదు - అదియుపద్వీపములలో జేరినసింహళద్వీపమౌను - అదిలంకకుదాపునరామేశ్వరమునుండి లంకకుపోవుమార్గమునందున్నది- హనుమంతుడు సీతాదేవినివెతకబోగా మైనాకుడుమూర్తిమంతుడై యాద్వీపమునందెనిలిచిహనుమంతుని నిక్కడవిశ్రమించిపోవలెనని ప్రార్థించెను - ఈకథావిస్తారమునురామాయణములోజూడవచ్చును-ఈద్వీపము పేరెతురకలుపలంకాఅనుచున్నారు॥

లంకవిషువత్స్థానమునందెయున్నది- అదిసువర్ణనిర్మితమున్ను - అక్కడవిభీషణాదులున్ను ఉన్నారు - ఎందుచేతనంటె - శ్రీరాములవారు విభీషణునికి లంకారాజ్యమునిచ్చేసమయమునందు బలికిరి॥

శ్లోకము

యావచ్చంద్రశ్చసూర్యశ్చయావత్తిష్ఠతి మేదినీ।
యావన్మమకథాలోకే తావద్రాజ్యంకరోత్వసౌ॥

ఇట్లుచంద్రసూర్యులుపృథివిరామకథ ఇవియున్నపర్యంతమురాజ్యమునిచ్చిరి - ఇదియునుంగాక॥

శ్లోకము

అశ్వత్థామాబలిర్వ్యాసో హనూమాంశ్చవిభీషణః।
కృపః పరశురామశ్చ సప్తైతేచిరజీవినః॥

ఇట్లువిభీషణుడుచిరజీవియనిరి - ఇదిగాక శ్రీ రామవాక్యమసత్యముకాదు।

శ్లోకము

ద్విశ్శరంనాభిసంధత్తే ద్విస్స్థాపయతినాశ్రితాన్ ।
ద్విర్దదాతినచార్థిభ్యో రామోద్విర్నాభిభాషతే॥

అనియీప్రకారముగానున్నది గనుక లంకాపురముసువర్ణమయమన్నది - అక్కడవిభీషణాదులున్నారన్నది సత్యమేననుచున్నారు - అయితేనెక్కడనున్నదొయాపుమంటె అందుకు ననుచున్నారు - కలియుగముపాపభూయిష్ఠము - ఎట్లంటె॥

శ్లోకము

నదేవే దేవత్వంకపటపటవస్తాపసజనా జనోమిథ్యావాదీవిరళతరవృష్టిర్జలధరః।
ప్రసంగోనీచానామవనిపతయోదుష్టమతయోజనాశ్లిష్టానష్టా ఇహహికలికాలె విలసతి।

నక్షులిట్లుపాపాత్ములుగనుకకనుపడదు - తథాచమహాభారతేగజేంద్రమోక్షె॥ శ్లోకః

నైతత్రాత్రఘ్నాఃపశ్యంతినన్నృశంసానవాస్తికాః।
నాతప్తతపసోలోకె మేచపాపకృతోనరాః॥
నానారాధితగోవిందాఃశైలంపశ్యంతితేనరాఇతి॥

ఇందువలనలంకయున్నగనుపించదు - ఈప్రకారముగానే క్షీరసముద్రాదులున్న కనుపించవనియనుచున్నారు॥

అయితెలంకాద్వీపమునకు పూర్వదిక్కున భూమిలోచతుర్థాంశమనంగా ౯౦ అంశలమీద యమకోటి నగరమున్నదియని వ్రాసిరి - ఆస్థానమునందుసముద్రమేయున్నది - దానిపేరేలేదు- గానియమకోటి నగరము పేరు తురకలున్న తమకితాబుతో వ్రాసియున్నారు - ఇంతదూరమునందే పశ్చిమదిక్కున రోమకపత్తనమును వ్రాసిరి - అక్కడనున్న సముద్రమేయున్నది - గానిరూము అనేశహరుపశ్చిమదిక్కునదగ్గిరనున్నది - ౯౦ అంశలదూరములేదు - లంకనుండి అర్ధభూమి అనంగా ౧౮౦ అంశలమీదసిద్ధపురమును వ్రాసిరి - అక్కడనున్న సముద్రమేయున్నది- గాని పేరుకుమాత్రము సిద్ధిదేశము అఫరికాఖండములో పశ్చిమభాగమునందు రూముశహరుకుదగ్గిరనేయున్నది - ౧౮౦ అంశలకుదగ్గిర అమరికా అనేమహద్వీపమున్నదిగాని అక్కడసిద్ధపురము పేరేలేదు - ఇందువలన - మధ్యగ్రహములస్పష్టముచేసేనిమిత్తముమందఫలమునుశీఘ్రఫలమును దెచ్చుటకై యిట్లుప్రతిమండలాదివృత్తత్రయమును కల్పించిరోయనితోచుచున్నది॥

భాస్కరః - శ్లో

మధ్యోహిమందప్రతిమండలేస్వేమందస్ఫుటోద్రాక్ప్రతిమండలేచ।
భ్రమత్యతశ్చంచలకర్మణీహమందస్ఫుటోమధ్యఖగఃప్రకల్ప్యః॥
భ్రమన్గ్రహఃస్వేప్రతిమండలేనృభిస్సమత్రకక్ష్యావలయేవిలోక్యతే।
స్ఫుటోహితత్రాస్యఫలోపపత్తయేప్రకల్పితంతుంగమిహాద్యసూరిభిః॥

ఈప్రకారముగానే సూర్యునికినుదయమధ్యాహ్నాస్తకాలాదులదెలుపుటనిమిత్తములంకవద్దనుండి మూడుపురములనొక్కొక్కటికి ౯౦ అంశలమీదనిర్మించిరిగనుకనేయాచార్యులు-స్థానాని - అనివ్రాసిరిగాని పురములవర్ణనమునువ్రాయలేదు॥

యథాశ్లోకః

లంకాపురేర్కస్యయదోదయస్స్యాత్తదాదినార్ధంయమకోటిపుర్యాం।
అధస్తతస్సిద్ధపురేస్తకాలస్స్యాద్రోమకేరాత్రిదళంతదైవెలి॥

ఇట్లుగల్పనేకాని పురత్రయము వాస్తవముగా లేకనేయుండవలెనని తోచుచున్నది - ఈలా
గున జెప్పితిరేని సిద్ధాంతమునకు దూషణము వచ్చును ఆచార్యులకు సమ్మతముగాకపోనంటిరా వా
రు పూర్వమునందు గణక జనులను ప్రార్థించియున్నారు - అలాగున మేము వారిని ప్రార్థించు
చున్నాము ॥ యథాహభాస్కరః

మేవృద్ధాలఘవోపిమేత్రగణకాబధ్వాంజలిం వచ్మితాన్ ।
క్షంతవ్యం మమతైర్గ్మమాయదధునాపూర్వోక్తయోదూషితాః ॥
కర్ణేవ్యేస్ఫుటవాసనాప్రకథనేపూర్వోక్తివిశ్వాసితం ।
తత్తద్దూషణమంతరేణనితరాం నాస్తి ప్రతీతిర్యతః ॥

వారికి నే ప్రకారముగా పూర్వోక్తిదూషణము జేయక యథార్థగ్రంథము నడవలేదో ఆ ప్ర
కారముగా నిక్కడనున్న పూర్వోక్తివిశ్వాసమును దూరము జేయక యథార్థనిశ్చయము గాదు ॥

ఎట్లంటె - భాగవత ౧౦ స్కంధమున బ్రంహ్మస్తుతియందు - శ్లోకః

అంతర్భవేనంతభవంతమేవహ్యాతత్త్యజంతోమృగయంతిసంతః ।
అసంతమప్యంత్యహిమంతరేణసంతంగుణంతంకిముయంతిసంత ఇతి ॥

ఇట్లున్నది గనుకనే అబద్ధమై నానిజముగా దోచియున్నపుడు ప్రత్యక్షసోపపత్తికము
గా దూరము జేయవలనే వచ్చుచున్నది గనుక క్షమించవలసినది ॥

అయ్యా ఆచార్యులు నూతన గ్రంథము నరచించిరి గనుక పూర్వోక్తులను దూషించుట
యుక్తమాయను - మీరైతే శిరోమణి ప్రకాశమని దాని వ్యాఖ్యాతుల్య గ్రంథమును జేయుచు
న్నారు గనుక నందులో విరోధమున్నదియని యెట్లనుచున్నారంటిరా - సత్యమే - అయితే - శ్లోకః

గీర్భిర్గురూణాంపరుషాక్షరాభిస్తిరస్కృతాయాంతినరామహత్త్వం ।
అలబ్ధశాణోత్కషణానృపాణాంనజాతుమౌళౌమణయోవసంతి ॥

మాణిక్యము సానపట్టి మాలిన్యమును పోగొట్టకపోతే ప్రకాశమును పొందనేరదు ।

యథాహమరీచికారః - శ్లోకః

మునీశ్వరాపరాఖ్యేణ విశ్వరూపేణఘృష్యతే । మరీచ్యర్థం బుద్ధిశాణే సిద్ధాంత శిరోమణిః ॥

ఇట్లు సంఘర్షణ చేత హేయాంశము పోయి చిన్నదియై నాగాని ప్రకాశగుణమును ప
టికంటే నెక్కువౌను ॥

యథాహుః - శ్లోకః

మణిశ్శాణోల్లీఢస్సమరవిజయీహేతిదళితో
మదక్షీణోనాగశ్శరదిసరిదాశ్యానపులినా ।
కళాశేషశ్చంద్రస్సురతమృదితా బాలవనితా
తనిమ్నాశోభంతే గళితవిభవాశ్చార్థిషునృపాః ॥

హస్తీస్థూలతరస్స చాంకుశవశః కింహస్తిమాత్రోంకుశో ।
దీపే ప్రజ్వలితే ప్రణశ్యతి తమః కిందీపమాత్రంతమః ॥
వజ్రేణైవహతాః పతంతిగిరయః కింవజ్రమాత్రోగిరి ।
స్తేజోయస్య విరాజతే సబలవాన్ స్థూలేషుకః ప్రత్యయః ॥

ఆచార్యులిది తెలియక వ్రాసిరి యని కాదు గాని అప్పటి దినములయందు దూరముగా బోయి
చూచువారు లేకయుండిరి గనుక సిద్ధాంతోక్తిని సమర్థించుటకై పురత్రయమును వ్రాసిరి - ఇ
క్కాలమునందు జూచువారుండగా నాచెప్పున నే వ్రాసినట్టైతే గ్రంథమంతయు నబద్ధమౌను-
అదియెవరున్ను చేతముట్టక బోదురు - పూర్వోక్త ప్రకారముగా నేయసత్యమునున్ను వ్రాసినట్టై
తే నూతన గ్రంథరచనకు ప్రయోజనము లేకపోను - గనుక ప్రత్యక్షవిరోధమనే మాలిన్యము
ను బోగొట్టగా పరిశుద్ధమౌను ॥

ఇంక - ౯ వర్షములు - ౯ ఖండములు - ౭ పాతాళములు - ౭ ఊర్ధ్వలోకములు -
౭ కులాచలములున్న వ్రాయబడియున్నవి ॥ భాస్కరః శ్లోకః

లంకాదేశాద్ధిమగిరిరుదగ్ఘ్యుమకూటోథతస్మా ।
త్తస్మాచ్చాన్యోనిషధ ఇతి తే సింధుపర్యంతదైర్ఘ్యాః ॥
ఏవంసిద్ధాదుదగపిపురాచ్ఛృంగవచ్ఛ్వేతనీలా ।
వర్షాణ్యేషాంజగురిహబుధా అంతర ద్రోణిదేశాన్ ॥
భారతవర్షమిదంహ్యుదగస్మాత్కింనరవర్షమతోహరివర్షం ।
సిద్ధపురాచ్చతథాకురుతస్మాద్విద్ధిహిరణ్మయరమ్యకవర్షే ॥
మాల్యవాంశ్చయమకోటిపత్తనాద్రోమకాచ్చకిలగంధమాదనః ।
నీలశైలనిషధావధీచతావంతరాళమనయోరిలావృతం ॥
మాల్యవజ్జలధిమధ్యవర్తి యత్తత్తుభద్రతురగం జగుర్బుధాః ।
గంధశైలజలరాశిమధ్యగం కేతుమాలకమిలాకలావిదః । ఇతి ॥

భద్రతురగంభద్రాశ్వవర్షం

ఐంద్రంకశేరుశకలంకిలతామ్రవర్ణమన్యద్గభస్తిమదతశ్చకుమారికాఖ్యం ।
నాగంచసౌమ్యమిహవారుణమంత్యఖండం గాంధర్వసంజ్ఞమిహభారతవర్షమధ్యే ॥
వర్ణావ్యవస్థితిరిహైవకుమారికాఖ్యే శేషేషుచాంత్యజజనానివసంతిసర్వే ।
మాహేంద్రశుక్తిమలయర్క్షకపారియాత్రాః సహ్యస్సవింధ్య ఇహసప్తకులాచలాఖ్యాః ॥
భూలోకాఖ్యాదక్షిణేవ్యక్షదేశాత్తస్మాత్సౌమ్యోయంభువస్స్వశ్చ మేరుః ।
లభ్యః పుణ్యైః ఖేమహస్స్యాజ్జనోతోనల్పానల్పైః స్యైస్తపస్సత్యమంత్యః ॥

ఇన్నిటిలో జంబూద్వీపము భారతవర్షము కౌమారికాఖండము ఇవి యీ దేశమునందలి

ప్రసిద్ధములై యున్నవి - మిగిలినవాటిపేళ్లిక్కాలమునందు నేవియై నవో తెలియదు - సముద్రములలో నెక్కడా క్షారసముద్రమేయున్నది - అదిన్ని విషువత్తుకుదక్షిణమువంక భూమికి మొలకట్టువలెవ్రాసిరి గానియామాచొప్పున లేదు - ఉత్తరము వంకనున్న మేరుస్థానపర్యంతమున్నది - అక్కడనంతటమంచుకరుళ్లున్నవి - అవినీళ్లు పేరియై నవో భూమిమీద నేమున్నవో యిదిస్పష్టముగా దెలియదు ||

పర్వతములలో హిమవత్పర్వతముప్రసిద్ధము - దానిశృంగమొకటిధవళగిరియని రెండున్నరకోసులపొడవునను న్నది - ఇంతపొడవుగలపర్వతముపృథివియందునెక్కడలేదు - మలయాచలము రామేశ్వరముదిక్కునను న్నది - దానిసంబంధముననా దేశము పేరుమళయాళమైనది - అక్కడచందనవృక్షములున్నవి యని ప్రసిద్ధియున్నది - సంహ్యపర్వతము పేరుశహ్యాద్రియనుచున్నారు- అదితప్తీనదివద్దనుండిసముద్రతీరమునుబట్టుకొని రామేశ్వరముదనుకబోయియున్నది - వింధ్యపర్వతమునర్మదోత్తరతీరమునందుదాపునేయున్నది - దానిమీద నేమాళవదేశమున్నది ||

యథాహుః - శ్లోకః

అవంతీమభితో దేశంమాళవం కోవిదావిదుః |
మాళవ్యామంవింధ్య కుధ్రాధిత్యకాయామవస్థిత ఇతి ||

ఇంకచిన్నవి పెద్దవిగాననేక పర్వతములున్నవిగాని వాటపేళ్లుమును పేమియుండెనో యిపుడేమియై నవో తెలియదు ||

అయ్యాయింత లేసిపర్వతములు పృథివిమీదనున్నవి - అక్కడక్కడభూమియొడ్డుమిట్ట గానున్నది - ఈచొప్పుననుండగా భూమిగోళాకారమని యెట్లనవచ్చునంటిరా- చెప్పుచున్నాము- ఘిరంగిగుండుమీద దోమలొకదిక్కునగూర్చుండి యొకదిక్కున లేకయుంటే దానిగోళత్వమేలాగునబోదో యీలాగునే యీపెద్దభూగోళమునకు పర్వతములుదోమలకంటే చిన్నవిగనుకదానిగోళత్వమునకుహాని లేదు||

భూర్లోకాదులేడులోకములున్నవియని వ్రాసిరి - అందులో మూడులోకములు భూమిమీదనేమున్నవియని వ్రాసిరి - కడమనాల్గున్నాకాశమునందునుండీని - సప్తపాతాళములను పృథివీగర్భమునందువ్రాసిరి - వాటినిర్ణయముజేయ శక్యముగాదు - కాని ప్రత్యక్ష విరోధము గనుబడనిచోటశాస్త్రమునుమన్నించనేవలెను||

విరోధోక్తివిషయమునందుజ్యోతిషికుల సమాధానవాక్యము|

సిద్ధాంతిజనులనుచున్నారు - లంకను మీరుశిలోను అనుచున్నారు - అదేకాని-యవకోట్యాదిపురములు మూడున్ను పూర్వమునందునుండును - గనుకనే సిద్ధాంతమునందువ్రాసిరి - పిమ్మటసముద్రముముంచియుండును - గనుకనే యాచార్యులు - స్థానాని - అని వ్రాసిరిగాని విశేషముగాపురములనువర్ణించలేదు-ఇంక క్రొత్తద్వీపములమకరాలామనమనెడికీటకములు చేయు

చునుంచున్నవి- అందువలనసిద్ధాంతములో వ్రాసినట్టుద్వీపసముద్రములు సమానములుగాలేవు ద్వీపములుమునిగిపోవుటకు గారణములుజలప్రళయము భూకంపము మొదలైనవియున్నవి - ఇట్లు పురాతనద్వీపములు మునుగకయుండగా నూతనద్వీపములుకరాలామనకీటకముల చేత బుట్టుచున్నేయుండెనా గొన్నిదినములకు నంతయున్నుపృథివియేయై సముద్రము లేక నేపోవలెను-గనుక క్రొత్తవిపుడుచున్నుండగా పాతవిపోచున్నుంచున్నవి - ఇదేసత్యము - దీనికిదృష్టాంతము - శ్రీరాములవారుసముద్రముమీద సేతువుగట్టేసమయమునందు సముద్రమురామేశ్వరునిదేవాలయమువద్దనుండెను - అక్కడనుండి సేతువుగట్టిరి - దానిపాషాణములుగొన్నిపడియున్నవి - గనుబడుచున్నవి- వెనకగొన్నిదినములకు ౧౦ కోసులదూరముపోయినది - మళ్లీయేబదియేండ్లక్రిందట ౬ కోసులుముందరికివచ్చెను - సముద్రమురీతియీప్రకారముగానున్నది ||

మనుష్యగతియనంగా - ఈకౌమారికాఖండమునందే వర్ణవ్యవస్థితి అనంగా జాతినిర్ణయమున్నది గాని రెండోచోట లేదు - గనుక విక్కడిజనులు నావమీదగూర్చుండిసముద్రముమీదబోగూడదనినిషేధమున్నది- ఇందువలనవీరిగతి లేదని వ్రాసిరిగాని శేషేషుచాంత్యజజనానివసంతిసర్వే - అనియక్కడమనుష్యగతియున్నట్టే వ్రాసిరి - లేదని వ్రాయలేదు - అనియనుచున్నారు - మంచిదియీసమయమునందు లోకులవిచారమీలాగుననేయుండెను గనిసాంప్రతము లోకులువిచారవంతులైరి ||

దేశాటనగుణవిచారము.

జలప్రళయకాలమునందుభగవంతుడు మనువుమొదలైనవారిని నావమీదనేయుంచిరక్షించెను - వారుగొన్నిదినములునావమీద నేయుండిరి - పిమ్మటప్రళయజలము తీసిపోగా వెనకనామనువువద్దనుండియందరుపుట్టిరి - ఈచొప్పుననేయందరిశాస్త్రములలోనున్నది - మనువు పేరుమాత్రము గొందరు నోహా అనుచున్నారు - కొందరు నూః అనుచున్నారు - గానిమిక్కిలివృత్తాంతమంతయు సమముగానున్నది - ఇట్లుండగా నావమీదగూర్చుండిపోవుటకునిషేధముండగూడదు - అయితే నెవరో నిరుద్యోగులు నిషేధించియుండవలెను - ఇట్లైతే జాతినియమము లేకబోవునంటిరా - కౌమారికాఖండమునందు భగవదాజ్ఞావిహిత నియమమును గ్రహించవలెనుగనుక తగినట్టు దేశకాల విచారముజేసి జాతినిరక్షించుకొనవలెనుగాని దేశాటనముమాత్రముచేయవలెను -

శ్లోకః

దేశాటనంపండితమిత్రతాచతథామహీపాలసభాప్రవేశః|
అనేకసచ్ఛాస్త్రవిలోకనంచచత్వారిచాతుర్యకరాణిలోకే||

అనియివ్విధంబున దేశాటనముచేత బహుచాతుర్యాది గుణములుగల్గునుగనుక దేశాటనముజేసుటయుత్తమము - అయితే - మహాభారతాంతర్గతవనపర్వమునందుయక్షప్రశ్నలో-శ్లో|

పంచమేహనిషష్ఠేవాశాకం పచతిస్వేగృహే|
అనృణీచాప్రవాసీచసరాత్రించరమోదతె||

ప్రసంగరత్నావళియందు - శ్లోకః

కోలాభోగుణిసంగమః కిముఖం ప్రాజ్ఞైతరై స్సంగతిః।
కాహాని స్సమయచ్యుతిర్నిపుణతా కాధర్మతత్త్వేరతిః॥
కశ్శూరో విజితేంద్రియః ప్రియతమా కానువ్రతా కింధనం।
విద్యా కింసుఖమప్రవాసగమనం రాజ్యం కిమాజ్ఞాఫలం॥

అనియీలాగున ప్రవాసగమనమును కష్టముగా జెప్పిరే యనుచున్నారా - సత్యమే కాని - కష్టీఫలీ - అని కష్టము లేక ఫలముగలుగదు - గనుక కష్టమునకు వెరచియింటిలో నేయుండుట బహు దూషణమని చెప్పిరి॥ ఎట్లంటె - విశ్వావసు - శ్లోకః

ఆకించన్యాదతిపరిచయాజ్ఞాయమోపేక్ష్యమాణో।
భూపాలానామనుసరణాద్భిభ్యదేవాఖిలేభ్యః॥
గేహేతిష్ఠన్మతిరలసఃకూపకూర్మస్సృథక్స్మా।
కింజానీతే భువనచరితం కిం సుఖం చోపభుంక్తే॥
కించ॥ వ్యాపారాంతరముత్సృజ్య వీక్షమాణో వధూముఖం।
యోగృహేష్వేవ నిద్రాతి దరిద్రాతి స దుర్మతిః॥

అనియిట్లు చెప్పెగనుక నుద్యోగమును విడువగూడదు ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీః - అని దేశాటనమున బహులాభమున్నది॥ విశ్వావసు - శ్లోకః

దేశే దేశే కిమపి కుతుకాదద్భుతం లోకమానా।
స్సంపాద్యైవ ద్రవిణమమితం సన్మభూమోప్యవాప్య॥
సంముజ్యంతేసుచిరవిరహావార్తకంఠితాభిస్సతీభి।
స్స్వాఖ్యంధన్యాః కిమపి దధతే సర్వసంపత్సమృద్ధాః॥

అనియిట్లు చెప్పెగనుక దేశాటనము జేసుటయుత్తమ మేననిలోచుచున్నది - ఇవ్విధంబున సామాన్య దేశాటనమే గుణప్రదము - అదియటుండగా - సాహేబుజనుల ఇలామతి ఇలావృత వర్షములో నున్నది గనుకనే రెంటికి నామమాత్రములు సమానములై యున్నవని యెమోనను చున్నారు - ఇలావృతవర్షవర్ణనము శిరోమణిలో వ్రాసిరి॥ శ్లోకః

నిషధనీలసుగంధసుమాల్యకైరలమిలావృతమావృతమాబభౌ।
అమరకేళికులాయసమాకులం రుచిరకాంచనచిత్రమహీతలమితి॥

కాంచనమహీతలమనంగా పైడిభూమియున్నదియని యర్థము గాదు - అక్కడ ద్రవ్యము చాలాగానున్నది గనుక నక్కడికి పోయిన వారికి నుద్యోగమూలముగా ద్రవ్యలాభము గలుగునని శ్రేష్ఠత్వమును బోధింపుచున్నది - జాతౌ జాతౌ యదుత్కృష్టం తద్రత్నమభిధీయతే - అనియెక్కడనున్నీ చొప్పున నే శ్రేష్ఠత్వమును వ్రాసిరియని తెలియవలెను - అమరకేళిస్థానమనగా నది భోగభూమి

గాని కర్మభూమి గాదు - భాగవతమునందు కుబేరపుత్రులైన నళకూబరమణిగ్రీవుల వర్ణనము న్నట్టు అక్కడనున్న మద్యపాననగ్న జలక్రీడాది ధర్మములున్నవి - అక్కడి స్త్రీలు అప్సరస్సులవలె బహు రూపవతులు సుకుమారులు చాతుర్యవతులు విద్యావతులున్ను - అక్కడ స్త్రీల చాలా సన్మానించుచున్నారు - పురాణములయందు దమయంతీస్వయంవరమును ఇందుమతీస్వయంవరమును వ్రాసిరిగాని యీ దేశమునందు నా చొప్పున నడక లేదు - అక్కడ స్వయంవర వివాహమే యాచున్నది - ఇట్లు బహుగుణంబుల దెలిసి యక్కడికి బోవుట మిక్కిలి యుత్తమమని దలచి రామమోహనరాయడనే బంగాళీ బ్రాహ్మణుడు కలకత్తానుండి యిలాయతికి బోయెను - అతడా దేశమనోహరత్వము జూచి యత్యానందమును బొందెను - ఇంగిలాండు దేశములో లండను నగరములో నక్కడి రాజదర్శనము జేసి బహు సన్మానమును బొందియంతట ప్రసిద్ధుడాయను - అతడు మళ్లి యీ దేశమునకు వచ్చుగదా అక్కడి మనోహర వృత్తాంతమును జెప్పగా విని యింకనీ దేశపు బ్రాహ్మణాదులా దేశమునకు బోదురు గాని యతడక్కడనే మృతిబొందెను - గనుక నీ దేశము వారికి మనము నా మీదనెక్కి బోరాదనేనిషేధమును విడిచిపోయినా గాని మా దేశము శైత్య ప్రధానమైనది గనుక నక్కడికి యోగ్యమైన భక్షణముండెనే నిజీవితము నిలుచునది మనకు నెన్నటికి గానేరదు గనుక మనకు జీవితమే మక్కడ నిలువక బోననిలోచియున్నది - అయినా మోహనలాలు అనే కాశ్మీరి డిల్లీనుండి యిరానతురాన దేశముల పర్యంతము పోయి మళ్లి వచ్చెను - ఆ దేశపు వృత్తాంతమును వ్రాసెను - ఇదిగాక క్యాంటనే అని చీన దేశమునందు బందరున్నది - అక్కడికి మాళవ దేశమనే గుజరాతి దేశము నుండి హిందు సావకార్లు బహుమంది నల్లమందు తీసుకొని నావమీద గూర్చుండి ధైర్యము జేసి పోయి లక్షలకొద్ది లాభమును సంపాదించుచున్నారు - ఈ ప్రకారముగానే యింక జనులు విచారవంతులు గాగలరు.

విషువత్తు కు దక్షిణము వంక రాక్షసభూమియని వ్రాసిరి - అది సత్యమే - అక్కడి ద్వీపముల లోనుండెడి మనుష్యులు కేవలమున్నడవి మనుష్యులు - మాంసమత్స్యములను పచనము చేయకనే తినుచుండిరి - నగ్నత్వముతోనుండిరి - ఇపుడు సాహేబుజనులక్కడికిన్ని పోయి యా మనుష్యులకు వివేకమును దెలిపిరి - ధాన్యము బట్టలు మొదలైన పదార్థముల నక్కడికి దీసుకొనిపోయి బట్టలు గట్టుకొనడమును వండుకొని తినడమున్ను నేరిపిరి - ఇపుడు వారున్నందరివలె వ్యవహారము జేయుచున్నారు - వ్రాత నేరిచిరి - కానిటటహేటీ అనే ద్వీపములో మనుష్యుల నుతినే వ్యవహారమిపుడున్ను నడుచుచున్నన్నది - రాక్షసులనంగా వేరే లేరు - ఎవరియందు దయా సత్యములు లేవో వారే రాక్షసులు - గనుక వ్రాసినది సత్యమేను - ఆ ద్వీపములలో నొక ద్వీపమునందు బోగాకుండగా ౩౦౦ సంవత్సరముల క్రిందట విలాయతికి దెచ్చిరి - అక్కడనుండి యన్ని వంకల ప్రసరించెను - పూర్వమునందు లేకయున్నందుననే సంస్కృత భాషయందు పొగాకు పేరు లేదు - ఈ ప్రకారముగా దేశాటనము వలన స్వహితము పరహితము పుణ్యము పురుషార్థము ప్రాప్తమౌచున్నది - ఇందు

కుసాక్షులుసాహేబుజను లేయున్నారు - భగవంతుడున్ను-ఈచొప్పుననుండవలెననే ప్రతిదేశము నందువిశేషముగా విలక్షణవస్తువులనుబుట్టించియున్నాడు - ఇందువలననుద్యోగమునడిచియుద రనిర్వాహమౌచున్నది-ఒకరికి నొకరికిబనిబడి స్నేహమున్నౌను-అందరున్నుదమవారేమౌదురు॥

యథాశ్లోకః

అయంనిజః పరోవేతిగణనాలఘుచేతసాం । ఉదారచరితానాంతువసుధైవకుటుంబకం॥

అనియిట్లగుటవలన దేశాటనమునుయథాయోగ్యముగానవశ్యముగాజేయవలెను॥

నదులవిషయమైనవిచారము.

భాగవతమున ౫ స్కంధమునందు ౧౭ అధ్యాయమునందుగంగావతరణ కథయున్నది- గద్యం॥

తత్రభగవతస్సాక్షాద్యజ్ఞలింగస్యవిష్ణోర్విక్రమతోవామపాదాంగుష్ఠనఖ

నిర్భిన్నోర్ధ్వాండకటాహవివరేణాంతః ప్రవిష్టాయాబాహ్యజలధారేత్యాది॥

విస్తారమునక్కడజూడవలెను - సంక్షేపముగాదీనియర్థమును వ్రాయుచున్నాము - ఎట్లంటె - వామనావతారమునందు బలిబంధనార్థముగాభగవంతుడు దనవామచరణమును బ్రహ్మాండముమీదబెట్టెను - అక్కడబ్రహ్మదేవుడుతనకమండలూదకముచేతచరణక్షాళనము జేసెను - అపుడువిష్ణుచరణనఖముదగిలిబ్రహ్మాండముపగిలి యాఛిద్రమునుండి యాయుదకముబ్రహ్మాండములోదిగిధ్రువునిమీదినుండిసప్తఋషులమీదికివచ్చిఅక్కడనుండిమేరువుమీదికిదిగియక్కడనాలుగుప్రవాహములై మేరువుకునలుదిక్కులనాల్గునదులుగాబారెను - వాటినామములు - సీతా - అలకనందా - చక్షుః - భద్రా - యని - వీటిలోమూటినామములుప్రకటములుగావుగాని యలకనందయనెడిదిదక్షిణదిక్కునభారతవర్షముసకువచ్చెను - ఇదేభగీరథుడుదెచ్చి నందున భాగీరథియైనది - దీనిశివుడుజటాజూటమునధరించెను - ఇదేస్వర్గమునందుమందాకిని - పాతాళమునందుభోగవతి - ఇట్లుత్రిపథగయైనది - దీనిమాహాత్మ్యమునుచాలావర్ణించిరి - ఇంకపురాణములయందు - యమునా నర్మదా గోదావరీ కృష్ణా కావేరీ తామ్రపర్ణీ సరయూగండకీ ఇవిమొదలైనయనేకనదులీ దేశమునందున్నవి - సింధునది బ్రహ్మపుత్రిన్నియున్నవి - మిశ్రదేశమునందునీళమనినదియున్నది - దానివలననాదేశమునందుబహుపంటలౌచున్నవి - అక్కడనానదీ స్తోత్రము జేయుచున్నారు - పృథివిమీదనన్నినదులకంటె గొప్పనదిదక్షిణయమరికలోయెమజనమనెడిదియున్నది - ఇన్నియున్నవి గానిభాగీరథివలెనీ హిందుస్థానమునందు నేనదిప్రశస్తముగాదు - దీనిప్రశంససిద్ధాంతమునందున్నన్నది॥ భాస్కర - శ్లోకః

విష్ణుపదీవిష్ణుపదాత్పతితామేరౌచతుర్ధాస్మాత్।

విష్కంభాచలమస్తకశస్తసరస్సంగతాగతావియతా॥

సీతాఖ్యాభద్రాశ్వంసాలకనందాచభారతంవర్షం।

చక్షుశ్చకేతుమాలంభద్రాఖ్యాతూత్తరాన్కురూన్యాతా॥

యాకర్ణితాభిలషితాదృష్టాస్పృష్టావగాహితాపీతా।

ఉక్తాస్తుతాస్మృతావాపునాతిబహుధాపిపాపినః పురుషాన్॥

ఇవ్విధంబునబహుప్రశంస యున్నది - ప్రకృతమునందునాప్రకారముగానేనడకయున్నది - సాహేబుజనులు చూచుటలోహిమాలయమునుండివచ్చుచున్నదియనుచున్నారు - అదేగంగోత్తరి - అక్కడనుండి గంగాజలమును కావళ్లతోదెచ్చిరామేశ్వరునికినభిషేకము జేయుచున్నారు - ఈవిధిసామాన్య జనవిషయముగాని యోగిజనులుదీనిమన్నించరు - శ్లోకః

తీర్థానితోయపూర్ణాని దేవాన్పాషాణమృణ్మయాన్।

యోగినోనప్రపద్యంత ఆత్మధ్యానపరాయణాః।

పరాపవాదేమూకాః పరస్త్రీషునపుంసకాః।

పరద్రవ్యేషుయేచాంధాస్తేషాంగంగాపదేపదే॥

అనియిట్లున్నదిగాని ఆత్మధ్యానమున్నులేక తీర్థాదులనున్ను మన్నింపకయుండెనా ఉభయభ్రష్టుడౌను - పౌరాణికులనుచున్నారు - మానససరోవరమువద్దకైలాసపర్వతమున్నది - గంగయాకాశమునుండి కైలాసశిఖరమునశివునిజటాజూటమునందుబడి యక్కడనుండి మానససరోవరమునందుబ్రవేశించెను - గనుకనేయాచార్యులు - విష్కంభాచలమస్తకశస్తసరస్సంగతా - అనివ్రాసెను - అక్కడనుండివెళ్లి హిమవత్పర్వతమును భేదించి వచ్చెను- అస్థానమేగంగోత్తరియనుచున్నారు - అక్కడనుండే కావళ్లుబహుధాముఖ్యముగా దెచ్చుచున్నారు-ఇట్లు గంగామాహాత్మ్యముమిగిలిన నదులకంటెనతిశయించి యున్నది - గనుకనే హిందుజనులలో గంగానది బహుప్రమాణమై యున్నది.

బౌద్ధమతఖండనం - భాస్కరః - శ్లోకః

ఖస్థంనదృష్టంచ గురుత్వమాతః క్షితిః ప్రయాతీతివదంతిబౌద్ధాః॥

బౌద్ధమతస్థులనుచున్నారు - బరువైనవస్తువాకాశమునందు నిలిచియుండగా జూడలేదు- నిలుచుటయశక్యంబు - గనుకభూమియాకాశమునందుగ్రిందికి బోవుచున్నేయున్నదియని॥

ఉత్తరము - భాస్కరః - శ్లోకః

భూః ఖేధః ఖలుయాతీతిబుద్ధిబౌద్ధముధాకథం।జాతాయాతంతుదృష్ట్వాపిఖేయత్క్షిప్తంగురుక్షితిం

ఓరిబౌద్ధ -భూమిక్రిందికిబోవుచున్నేయున్నదియని యీనిరర్థకబుద్ధి నీకునెట్లుబుట్టెను- ఇదేసత్యమైతే - మీదికినాకాశమునందు వేయబడినబాణముమొదలైన గురుపదార్థములు భూమిమీదికి రాకపోవలెను - ఎందువలననంటె - ఆబాణముమొదలైనది మీదినుండిభూమి వద్దికివచ్చేవరకు భూమిమరిన్ని క్రిందికిబోవుగనుకనంతరమే యెల్లపుడునుండవలెను - అందులో భూమిపెద్దదిగనుక గురుత్వముచేత వేగిరముగాబోవును - బాణముచులకనైనదిగనుక మెల్లగావచ్చును - అందువలనదీనికి దానికిసంయోగముగాకనేపోవలెను - మరిన్నెక్కువయెడముగావలెను-

మనముచూచుచునుండగా బాణమువచ్చి భూమిమీదబడుచున్నది - గనుక భూమిక్రిందికి బోదని తెలియవలెను - క్రిందికిబోచున్నది యే నేపక్షమునందున్న - భూమిమీదనెక్కడనున్నవారున్ను తామున్న ప్రదేశము మీది ప్రదేశమే ననుచున్నారు గనుక క్రింది ప్రదేశమేదియని తెలుసుకొనవలెను - ఆకాశమన్నివంకల సమానమై యుండగా బడెడివస్తువేకడ బడవలెను - ఈప్రకారము సంభవము గనుక భూమిక్రిందికిబడదు.

భూభ్రమణవిషయవిచారము.

సాహేబుజనులనుచున్నారు - సూర్యుడుస్థిరముగానున్నాడు - పృథివిజుట్టుకొని తిరగడు - తక్కిన గ్రహములున్ను పృథివిన్ని సూర్యునిజుట్టుకొని తిరుగుచున్నవి - ఇందులో పృథివి ౬౦ గడియలకు నొకమాత్మప్రదక్షిణము జేయుచున్నది - ఆ ప్రదక్షిణమునందే దిక్కున సూర్యుడు గనుబడునో యక్కడదివసము - ఏదిక్కున పృథివీఛాయచేత సూర్యుడు గనుపడడో యక్కడ రాత్రియౌచున్నది - ఇట్లుదినరాత్రులౌచున్నవి - రెండోది ౩౬౫ దివసములు ౧౫ గడియలు ౩౦ విగడియలు ౨౨ । ౩౧ లిప్తలకు సూర్యునిజుట్టుకొని పృథివియొక ప్రదక్షిణము జేయుచున్నది - అదిసౌరవర్షమౌచున్నది - ఈరీతిన పృథివికి రెండుగతులౌచున్నవియని జెప్పుచున్నారు ॥

అయ్యాయీ ప్రకారముగా నేదినరాత్రులౌచున్నవి మరియొక ప్రకారముగా గానేరదని లేదు - సమస్తసిద్ధాంతములలో సూర్యుడే తిరుగుచున్నాడనియుండగా వీరీరీతి గాననుటకు నేమి కారణమనియనుచున్నారా, ముందుగా దినరాత్రి జనకగతి కారణమును జెప్పుచున్నాము - సూర్యుడు పృథివిమీద ౪౫౦౦౦౦౦౦ కోసులకునధికమై నయంతరమున నున్నాడు - దీనికినినుమడి సూర్యకక్ష్యావ్యాసము తొమ్మిదికోట్ల కోసులకునధికమౌచున్నది - ఇవి త్రిగుణము సేసిమీద కొంచము అంశమును గలపగా సూర్యకక్ష్యామానము ముప్పదికోట్లకోసులకుదగ్గిరగా నౌచున్నది - ఇంతకక్ష్య ౬౦ గడియలలో దిరగవలెను - ఇందులో నొక్కగడియకు ౫౦౦౦౦౦౦ కోసులుదిరుగబడుచున్నవి - సూర్యునిదేయిట్లాయెను - సూర్యునిమీదనున్న మంగళబృహస్పతిశనులకక్ష్యలైతేను త్తరోత్తరమెక్కువలౌను - నక్షత్రకక్ష్యలైతే మిక్కిలిమధికములౌను నక్షత్రములొక గడియలోదిరిగే యోజనములు ౩౧౧౮౬౭౮౨౦౦౦౦౦౦౦ ఇవిచతుర్గుణములైతే కోసులౌను - ఈలాగుననిందరుదిరుగుట మిక్కిలిగురుత్వము - దీనికంటే పృథివిదిరుగుటే బహులాఘువము - ఎట్లంటే పృథివిపరిధి పూర్వపశ్చిమములనుమారుగా ౧౨౪౨౦ కోసులున్నవి - ఇది ౬౦ గడియలకుదిరిగెనా నొకగడియకు ౨౦౭ కోసులౌచున్నవి - ఇదిన్ని మధ్యభాగమునందు - అనగా విషువత్స్థానమునందు, దీనికినుత్తరదక్షిణస్థానములయందుతక్కువే యౌను - ఎట్లంటే - నిరక్షదేశమునందు పూర్వపశ్చిమపరిధియంశ యొకటింటికి కోసులు ౩౪½ ఇవి ౩౬౦ చేత గుణించగా నంతర్యపరిధి కోసులు ౧౨౪౨౦ ఇవి ౬౦ చేత భాగించగా నొకగడియకు కోసులు ౨౦౭ అవుచున్నవి - లేదా పరిధియంశలు ౩౬౦ ఇవే ౬౦ చేత భాగించగా నొకగడియకునంశలు ౬

అవుచున్నవి - యీమారింటిచేత ౩౪½ గుణించగా కోసులు ౨౦౭ అవుచున్నవి - అక్కడనుండి యుత్తరదక్షిణములు రెండువంకల ౧౦ అంశలమీద పూర్వపశ్చిమాంశ ౧ కోసులు ౩౪ ఇవి పూర్వోక్తప్రకారముగా గుణించగా ౨౦౪ అవుచున్నవి - ఈచొప్పుననే రెండువంకల ధ్రువస్థానములపర్యంతము ౯౦ అంశలౌచున్నవి - అంతపర్యంతమున్ను త్తరోత్తరము తక్కువే యౌను - నిరక్షదేశమువద్దనుండి రెండు ధ్రువస్థానములపర్యంతము పరిధి కోసులుగొలిచి గణితముచేత నిశ్చయము జేసియున్నారు - అందులో వికొన్ని యిక్కడ బోధపడుటకై వ్రాయుచున్నాము ॥

అంశలు - కోసులు	అంశలు - కోసులు	అంశలు - కోసులు	అంశలు - కోసులు	అంశలు - కోసులు
౦ - - ౩౪½	౩౬ - ౨౮	౫౩ - ౨౧	౬౬ - ౧౪	౭౯ - ౭।
౧౦ - - ౩౪	౩౮ - ౨౭	౫౫ - ౧౯½	౬౮ - ౧౩	౮౨ - ౫
౧౭ - - ౩౩	౪౧ - ౨౬	౫౭ - ౧౯	౭౦ - ౧౨	౮౫ - ౩
౨౨ - ౩౨	౪౩ - ౨౫	౫౯ - ౧౮	౭౨ - ౧౦½	౮౮ - ౧
౨౬ - ౩౧	౪౬ - ౨౪	౬౧ - ౧౬½	౭౩ - ౧౦	౯౦ - ౦
౩౦ - ౩౦	౪౮ - ౨౩	౬౩ - ౧౫½	౭౫ - ౮½	
౩౩ - - ౨౯	౫౦ - ౨౨	౬౪ - ౧౫	౭౭ - ౭½	

ఇట్లు మేరుస్థానములయందుపరిధ్యభావమౌచున్నది ౮౮ అంశలమీద పరిధి కోసులు ౩౬౦ అక్కడ ౧ గడియలో ౬ కోసులే తిరుగుచున్నవి - ఈరీతిన బహులాఘువమున్నది - మిక్కిలి గ్రహనక్షత్రముల పశ్చిమభ్రమణమునకు గారణమే లేదు - గ్రహములకు నొకపూర్వగతి మాత్రమునంగీకరించగా సమగ్రగణితమౌచున్నది - నక్షత్రములు స్థిరములేననవచ్చును - ఇంతలాఘువమిందులోనుండగా గోటనయ్యేపనికి గొడ్డండ్లజేటని భగవంతుడంత సాయాసమైన పనినేల జేసును గనుక భూభ్రమణము సత్యమే యౌను ॥

అంగారకాది గ్రహములున్నొకటొకటి యొక్కొకలోకములే యౌను - అవిన్ని సూర్యునికంటే చిన్నవి - గనుకనవి స్థిరంగీగుండవలెనుండుకొని మాత్మ ప్రదక్షిణము జేయుచు సూర్యుని జుట్టుకొని తిరుగుచున్నవి - ఆత్మప్రదక్షిణము జేసుట దుర్భిణీయంత్రము చేత ప్రత్యక్షముగా గనుబడుచున్నది - ఇవియన్నియు దిరుగగా పృథివియేల తిరుగకబోవును - సూర్యగ్రహము గొప్పది గనుక దానియాకర్షణశక్తి యన్నిటినిన్నంటుచున్నది ॥

అయ్యా మీరు యుక్తిచేత నంతయు నిబద్ధి జేసి చెప్పుచున్నారుగాని మాకు పృథివి స్థిరముగానున్న సూర్యుడు మొదలుగా గలభపంజరము భ్రమించెడిదిగానున్ను ప్రత్యక్షముగా గనుబడుచుండగా మేము పృథివీభ్రమణము నేరీతి వినమ్ముదుమంటిరా దీనికినుత్తరము జెప్పుచున్నాము వినుడు

మనము నావమీద గూర్చుండి నదిపాడవునబోగా నొడ్డుననున్న యిండ్లున్ను చెట్లున్ను నడిచినట్టు కనుపడుచున్నవి గాని మనము నావచేత నడవడము గనుబడదు ॥

మంచిదినావమీదగూర్చున్నమనముసమానముగాబోవుచున్నాము గనుక అప్రకారమాయెను-పృథివితిరిగెనాచీనిమీదనున్న పదార్థములెందుకు క్రిందబడవంటిరా - దీనికినుత్తరమాదిమందే - ఆకృష్టిశక్తిశ్చమహీ అనియ్యా - మోమ త్రతిష్ఠత్యవనింతలస్థామనియుం జెప్పియుంటిమి-ప్రత్యక్షుని దానమునున్ను జెప్పుచున్నాము - పృథివిదిరుగుటవలన నేదీనివ్యాసము దక్షిణోత్తరములుకొంచముతక్కువగానున్నవి పూర్వపశ్చిమములెక్కువగానున్నవి. పృథివిగోళాకృతిగానుండిన్నియీలాగునుండుటకుగారణమేమియంటేతిరుగుటవలననేపూర్వపశ్చిమములుపొంగినవియనిన్నిదక్షిణోత్తరములుసగ్గినవియనిన్ని తెలియవలయు-ఇందులోబాధకాభావమున్నులాఘవగుణాధిక్యమున్నున్నది గనుకనిదేసత్యమనినమ్మవలెను ॥

ఇవ్విధంబునమీరేచెప్పుచున్నారా పూర్వమునందునెవరైనాచెప్పిరా అంటిరేని ॥

ఆర్యభటః - శ్లోకః

భపంజరః స్థిరోభూరేవావృత్యావృత్య ప్రాతిదైవసికౌ ।
ఉదయాస్తమయౌసంపాదయతిగ్రహనక్షత్రాణాం ॥

ఈలాగునార్యభటులున్ను పూర్వమునందుజెప్పిరి గనుకనిదేసత్యమనినిశ్చయముగా దెలియవలెను - ఇకనురెండోగతి సూర్యునిచుట్టువర్షావధిదీనివిచారము ॥

సూర్యుడుసర్వగ్రహములకంటేగొప్పవాడు-పృథివికంటెకొంచముతక్కువగాపదునాలుగులక్షలమంశలుపెద్దగానున్నాడు - భగవంతుడన్నిటియందున్నాకర్షణశక్తినుంచియున్నాడు-గనుక పెద్దపదార్థము చిన్నపదార్థమునుదనవంకగుంజుచున్నదిగాని చిన్నదిపెద్దదాని గుంజనేరదు - ఎలాగుతక్కెడలోనొకపక్కమణుగుబరువున్నొకపక్క శేరుబరువున్నుయేమగామణుగుబరువువంక శేరుబరువుగుంజబడునోఆలాగేనాకాశమనేతక్కెడమందలి గ్రహాదులలోసూర్యుడుపెద్దవాడు గనుక వాతరశ్ములచేతసర్వగ్రహములనున్ను పృథివినిన్నితనవంకగుంజుచున్నాడు

యథాసూర్యసిద్ధాంతె - శ్లోకః

అదృశ్యరూపాః కాలస్యమూర్తయోభగణాశ్రితాః ।
శీఘ్రమందోచ్చపాతాఖ్యాగ్రహాణాంగతిహేతవః ॥
తద్వాతరశ్మిభిర్బద్ధాస్తైస్సవ్యేతరపాణిభిః ।
ప్రాక్పశ్చాదపకృష్యంతెయథాసన్నంస్వదిఙ్ముఖమితి ॥

ఇట్లుసిద్ధాంతములో వేరేవేరే అదృశ్యమూర్తులవ్రాసిరి-అందుకుకారణమేమియంటే అక్కడసూర్యునికిగతిచెప్పిరి గనుక నొకనితోచారితార్థ్యముకలగలేదు - ఈపక్షమునందునొక్కసూర్యునియాకర్షణశక్తినుండి నందరిగతులున్ను సాధింపబడుచున్నవి గనుకనిదేసత్యమనితెలియవలెను - అయితేనివి సూర్యునిమీదనెందుకుబడవంటె - భగవంతుడన్నిటికిన్నివెనకవిక్షేపశక్తినుంచియున్నాడు - ఆశక్తిపదార్థమునుముందరికిలోయ్యజూచుచున్నది - పెద్దపదా

ర్థముతనవంకగుంజుచున్నది - యీరెంటివలన ముందరికిజరగలేకమీదనుంబడలేకజుట్టు తిరుగుచున్నది ॥

అదియెట్లన్నను-మనముపోడవుత్రాటికొసనగుండుగట్టిత్రిప్పగాదానికిరెండుబలములుతగులుచున్నవి - త్రాటిబలముమనతట్టుగుంజుచున్నది - గుండుబలమావలికిగుంజుచున్నది-యీచొప్పునరెంటిచేతమనదిక్కుకున్నురాకనావలికింబోకజుట్టుతిరుగుచున్నదిఅందులోగుండుబలములేకుండెనెనిమనమీదబడును త్రాటిబలములేకుండెనేనివెళ్లిపోవును-అత్రాడుదెగెనాగుండావలబోవుచున్నది - త్రాడుమనమీదికివచ్చుచున్నది గనుక రెండుబలములున్నుసత్యములేను ॥

ఇట్లుసూర్యుడందరినిన్నిగుంజుచున్నాడు - అతనికంటెపెద్దదియొకటిన్నిలేదు గనుక నతనినేదిన్నిగుంజనేరదు - సూర్యుడువిక్షేపశక్తిచేతనాత్మప్రదక్షిణముమాత్రముజేయుచున్నాడు చంద్రుడుపృథివికంటె ౪౯ అంశలుచిన్నవాడు పృథివిమీద - ౧౨౦౦౦౦ లక్షయున్నిరువదివేలకోసులమంతరముననున్నాడు - పృథివికిదగ్గిరమున్నందున పూర్వముజెప్పినరీతిగా పృథివిచేతనాకర్షింపబడిమాత్మప్రదక్షిణముజేసుకొనుచు పృథివినిజుట్టితిరుగుచున్నాడు - పృథివితోడ సూర్యునిచుట్టుదిరుగుచున్నాడు - దీనివలనపూర్ణిమామావాస్యలయందుజంద్రునికళావృద్ధిక్షయములున్ను చంద్రసూర్యగ్రహణములున్నవుచున్నవి ॥ భాస్కరః - శ్లోకః

తరణికిరణసంగాదేషపీయూషపిండోదినకరదిశిచంద్రశ్చంద్రికాభిశ్చకాస్తి ।
తదితరదిశిబాలాకుంతలశ్యామలశ్రీర్ఘట ఇవనిజమూర్తిచ్ఛాయయైవాతపస్థః ॥

ఇట్లుసూర్యునికిరణములచేతనేచంద్రునికిప్రకాశముగలుగుటవలనపూర్ణిమాంతమునందుపక్షాంతరమునంగా ౧౮౦ అంశలమంతరమునగోళార్థమునందుజంద్రసూర్యులుండుటవలనసంపూర్ణకాంతిగలచంద్రునిగోళార్థముమనకు గనుబడుచున్నది - అమావాస్యాంతమునందుసమానస్థానమునందునిరువురున్నుండుటవలనచంద్రునియుపరి గోళార్థము ప్రకాశముగలిగియుండునదిమనకుగనుబడదు - అచ్చటనుండి శీఘ్రగతిచేతజంద్రుడుముందర దూరముగాబోవుటవలనకళావృద్ధిమనకు గనుబడుచున్నది - ఆకళావృద్ధివలన ౧౫ తిథులవుచున్నవి - కలాక్షయమువలన ౧౫ తిథులుగాననంతయుంగూడి ౩౦ తిథులవుచున్నవి - ఒకచంద్రుడు మాత్రమేసూర్యప్రకాశమువలనప్రకాశింపుచున్నవాడుగాదు - అన్నియున్ను సూర్యునివలననేప్రకాశింపుచున్నవి ॥ యథా - శ్లోకః

తేజసాంగోళకస్సూర్యోగ్రహర్క్షాణ్యంబుగోళకాఇతి ॥ తథాచస్కాందపురాణె - శ్లో-
అమాదిపౌర్ణమాస్యంతాయాఏవశశినఃకలాః తిథయస్తాస్సమాఖ్యాతాష్షోడశైవవరాననే ।

ఇట్లుప్రతిపత్తుమొదలుకొని చతుర్దశిపర్యంతము పదునాలుగుతిథులు రెండుపక్షములయందున్ను సమానములేను - పూర్ణిమామావాస్యలు రెండున్ను పరస్పర భిన్నములుగనుక ౧౬ కళలనిచెప్పిరి గానివస్తుతః ముప్పదితిథులనుభవసిద్ధములేను - ఈప్రకారమేగ్రహణములు

న్నవుచున్నవి- మెట్లన్నను - దర్శాంతకాలేవమవై గృహాద్యైః - అనియున్నందున అమావాస్యాంతమునందుచంద్రసూర్యులొక్కస్థలమునకువచ్చుచున్నారుగానిదక్షిణోత్తరములుశరాంతరముచాలాగానుండు నేనిచంద్రుడడ్డమురాడు - ఎపుడుదక్షిణోత్తరములుశరాంతరము లేకసమీపింపుచున్నారో అపుడుమనదృష్టికి జంద్రుడడ్డమువచ్చుటవలన సూర్యగ్రహణమవుచున్నది - పూర్ణాంతకాలేతు సమౌలవాద్యైః-అనియున్నందున పూర్ణిమాంతమునందు సమానసష్ఠాంతరమున జంద్రసూర్యులుందురు - అపుడిద్దరికినడమ శరాంతరము లేకపృథివివచ్చునేనిదానిఛాయచంద్రునిగప్పుచున్నదిగనుక జంద్రగ్రహణమవుచున్నది - దీనివిచారము విశేషముగాఖగోళములోజెప్పెదము॥

ప్రకృతము ననుసరింపుచున్నాము- భాస్కరః - శ్లోకః

కరతలకలితామలకవదమలం సకలంవిదంతి యేగోళం।
దినకరకరనికరనిహతతమసోనభసఃపరిధిరుదితస్తైః॥

ఆకాశపరిధి సూర్యకిరణప్రసరణపర్యంతమే గోళవేత్తలుజెప్పిరి - అవలసూర్యప్రకాశమే లేదుగనుక సూర్యుడుబ్రహ్మాండమధ్యభాగస్థుడాయెను - సూర్యభ్రమణాంగీకార పక్షమునందుపరిధియొకచోటనుండకబోవును-ఆలాగాయనాబ్రహ్మాండమేభ్రమింపవలెను- ఈలాగునింతగురుత్వముసంభవించును-పృథివిదిరుగుచున్నదియనేపక్షమునందు గ్రహములకు వక్రగతిస్తంభనాతిచారములను పృథగుపపత్తులచేత సిద్ధపరచవలసినదిలేదు - సూర్యునిజుట్టిసర్వగ్రహములున్ను పృథివియున్నుతిరుగంగగతిలాఘవగౌరవ వశమువలనపూర్వగతిని నడుచునపుడు వేగముగానడుచువారుముందరదాటిపోగా మందగమనముగలవారు అర్థాత్తువెనకగనుపడుచున్నారు। ఈరీతిగనన్నియుంసిద్ధింపుచున్నవి - ఇవియన్నియుం భూగోళఖగోళచిత్రముపైనుంచిసూక్ష్మదృష్టితోజూడంగ లక్ష్యములౌను - ఈచొప్పున లాఘవగుణాధిక్యమున్నదిగనుక పృథివికి రెండు గతులున్న సత్యములేను - ఏలాగున బండియింట్టిచుట్టునెక్కప్రదక్షిణము జేయునంతలోనడియనేకమారు లాత్మప్రదక్షిణము జేసునో యాలాగేపృథివియున్ను రెండుగతులతో దిరుగుచున్నది॥

దీనికిబాధకపూర్వపక్షము।

అయ్యాపృథివి సూర్యునిజుట్టి తిరుగుచు దేశాంతరముబోవునేని నిపుడు రెండు ధ్రువతారలనడుమనున్న పృథివియిచ్చటనుండి దూరముబోవగా రెండు ధ్రువులున్న వంకరగాగనుపడవలెను-ఒకవేళధ్రువునివంకనగ్రభాగమునుంచితిరుగుచున్నదియనేపక్షమునందున్నొక్కధ్రువునివంకనగ్రభాగముంచగలదుగాని రెండవధ్రువునివంకనున్నుంచనేరదు - ఆ ధ్రువుడు మిక్కిలివంకరగానౌను-మాపక్షమునందైతేధ్రువుడుమూడుకాలములయందున్నొక్కతీరుననే కనుపడుచున్నాడు - ఇట్లుండగాపృథివిసూర్యునిచుట్టుతిరుగుచున్న దియనిమేమెలాగునమ్ముదుమంటిరాచెప్పుచున్నాము॥

Tel. 4

బాధకనివారణము

ఉభయధ్రువమండలములున్న పృథివికి బహుదూరముననున్నవి - ఆదూరము లెక్కపెట్టనలవిగాదు-ఇందువలనపృథివిదూరముబోయినా గానియంతరముగనుపడనేరదు-ఏరీతిననక్షత్రములకుపశ్చిమచలనముగలదో యాలాగు ధ్రువచలనమున్ను కించిత్తుగానున్నది - ఇందుకు కారణము ధ్రువుడు కేవలముగాపృథివియగ్రభాగమునందు లేకయుండుటేగనుక పృథివిదిరుగగానతడు దిరుగుచున్నట్టుతోచుచున్నాడు - అయినాసూక్ష్మమయినందునజూడక ధ్రువుండచలుండనుచున్నారు॥

నక్షత్రములుపశ్చిమగతిని నడుచుచున్నవియని జెప్పుచున్నారు - దీనివిచారముగొంతమట్టుకు తత్త్వవివేకమనేసిద్ధాంతగ్రంథమునందు వ్రాయంబడియున్నది - దూరస్థగ్రహములసూక్ష్మమేర్పడదనిస్థూలమయినందున దేశాంతర సంస్కారమెక్కచంద్రునికే చెప్పిరి॥

గ్రహలాఘవమందలి - శ్లోకము

నిజనిజపురరేఖాంతస్థితాద్యోజనౌఘాద్రసలవమితిలిప్తాఃస్వర్ణమిందౌపరేప్రాక్॥

అనియిల్లుచంద్రుడు పృథివికిదగ్గిరయున్నందున దేశాంతరముగనుబడుచున్నదియనిసంస్కారమునుజెప్పిరి కడమగ్రహములు దూరముననున్నవిగనుకనంతరమున్నను సూక్ష్మమేర్పడదని యేచొప్పునజెప్పలేదో ధ్రువదేశాంతరమున్నా చొప్పుననే యేర్పడదుగనుకజెప్పబడలేదు॥

శబ్దవ్యుత్పత్తిబాధకము

అయ్యా అమరసింహుడు నామలింగానుశాసననిఘంటునద్వితీయకాండమందలి భూవర్గమందు - భూభూర్భూమిరచలానంతారసా విశ్వంభరాస్థిరా -అనిపృథివికినభిధానములజెప్పెను- అందులో - నచలతీత్యచలా - అనేవ్యుత్పత్తిచేత పృథివి సూర్యునిచుట్టుకొనితిరుగుట లేదనియుక్ -స్థిరత్వాత్స్థిరా-అనేవ్యుత్పత్తిచేత నాత్మప్రదక్షిణము లేదనియుక్ దెలియవచ్చుచున్నదియంటిరేనిజెప్పెదము - అక్కడనే అనంతా అనే అభిధానముజెప్పబడియున్నది - నవిద్యతేంతోస్యా అనంతా - అనియీశబ్దవ్యుత్పత్తినిబట్టిబౌద్ధులనంత ద్వీపములున్న నంతసముద్రములున్నవియనియుక్ పృథివికినంతము లేదనియుక్ జెప్పిరి - ఇదేసత్యమనవచ్చునా - ఆచార్యులు పరిధియోజనములు ౪౯౬౭ వ్రాసిరి - ఈపరిధిగణితముచేతనే గ్రహణాదిగణితమునుప్రత్యక్షముగాజూపిరిగనుక నంతము లేదని యేలాగుననవచ్చును - శబ్దవ్యుత్పత్తి సర్వత్ర ప్రమాణముగా నేరదు- ఎందువలననంటే - నామలింగానుశాసన నిఘంటుద్వితీయకాండమందే క్షత్రియ వర్గమందు- కబంధోస్త్రీ క్రియాయుక్తమపమూర్ధకళేబరం - అనియున్నది - దీనితాత్పర్యము - కబంధమనగాయుద్ధమునదలదెగిపడిన వెనకనడిచిపోవుచున్న మొండెమని - ఈశబ్దమునకు - కస్యశిరసః బంధోస్యాస్తీతి కబంధః - అనేవ్యుత్పత్తి విరుద్ధము గానున్నదిగనుక - పృథివికిగతిసత్యమేను॥

తురకలపూర్వపక్షము

తురకలున్ను భూభ్రమణము లేదనే చెప్పుచున్నారు- ఎందువలననంటేమనముపావురపుల

ట్టనుమింటనెగసేలాగు విడిచితే మేనియది మింటనేతిరుగుచు గడియసేపువచ్చుటనే యుంచున్నది- అంతలోపృథివి ౨౦౦ కోసులుదిరిగిబోతే ఆపావురపుపిట్టమనకు బడమటనిన్నూరు కోసుల దూరముననుండవలెను - ఏ హేతువువలననాలాగు కాలేదు- కాబట్టిభూమితిరుగుట సత్యము గాదు!

ఉత్తరము

పృథివియందునాకర్షణశక్తియున్నదియనిమును పేజెప్పి యున్నాము-అదియెదివరకునున్న దియంటేచంద్రునికంటేదూరముగానే పైనవ్యాపించియున్నది-గనుకనాశక్తిచేతపావురమున్నా కర్షింపబడుచున్నదిగనుక మనకుసమము గానేయుంచున్నది - అలాగైతేచంద్రుడున్నెందుకు నాకర్షింపబడడు - అతడు పశ్చిమమునందునేలాగున స్తంగతుడవుచున్నాడంటిరేనిజెప్పెదము

శిరోమణౌమధ్యగతివాసనాధ్యాయె-భాస్కరః- శ్లోకః

భూవాయురావహ ఇహ ప్రవహ స్తదూర్ధ్వస్స్యాదుద్వహ స్తదనుసంవహసంజ్ఞికశ్చ।
అన్యస్తతోపిసువహః పరిపూర్వకోస్మాద్బాహ్యః పరావహఇమెపవనాఃప్రసిద్ధాః॥

ఇట్లు వ్రాసినతర్వాత వ్రాసినదియేమియంటే - శ్లోకః

భూమెర్బహిర్ద్వాదశయోజనాని భూవాయురత్రాంబుదవిద్యుదాద్యం।
తదూర్ధ్వగోయః ప్రవహస్సనిత్యం ప్రత్యగ్గతిస్తస్యతుమధ్యసంస్థా॥

ఇట్లు వ్రాసిరిగనుకభూమికిపైట ౧౨ యోజనములవరకుభూవాయువున్నది - అందులోనేపావురమున్నందున భూమివెంటనేవచ్చుచున్నది - చంద్రుడుదూరమునప్రవహానిలములో నున్నందునదానివశమువలనపశ్చిమమునందున స్తంగతుడౌచున్నాడు-మరిన్నిప్రత్యక్షముగాజూచిన యొకదృష్టాంతమునుజెప్పుచున్నారు - పెద్దనావలుసముద్రమునందు సహాయవాయువువిసిరెనేనినొకగడియకు ౪ కోసులు నడుచుచున్నవి - ఇట్లునడవగా నావస్తంభముకొసనుండి రౌతు పడినానిమ్మపండునువిడిచినా ఆరౌతుమీదనుండినీళ్లవద్దికి వచ్చునంతకంటేనావముందరదాటిపోవుచున్నది- గనుక నారౌతువెనకబడవలెను - అలాగుబడక నావకంభము మొదటబడుచున్నాడు నిమ్మపండున్ను పూర్వమువిడచిన స్తంభమూలమున నేబడుచున్నది - ఈచొప్పున నేగుళ్లుము పరుగెత్తగావిడచినా గానిన్నిముందరివంకనేబడుచున్నది - గనుకనావ స్తంభాగ్రముననున్నమనుష్యనిచేతినుంచివిడవబడినవస్తువుకున్ను నడుచుచున్న నావయొక్క వేగమంటుచున్నదియనినిర్ణయించవలెగదా -ఈలాగుననేతిరుగుచున్నపృథివియొక్క వేగముమీది పదార్థమునకున్నంటుచున్నదిగనుకనదిసమానము గానేయుంచున్నది॥

ఇంతసమ్మతిబెట్టిచెప్పగావినియున్నజ్యోతిషికులనుచున్నారు - పృథివిసూర్యనిజుట్టుకొనితిరుగుచున్నదియనేపక్షమునందు-గ్రహములవక్రగతి సాధింపబడేనిగానిగురుని యతిచారగతిన్నికుజస్తంభనమున్నివిమట్టుకుసాధింపబడనేరవు॥ రెండవది - భాస్కరాచార్యులు

మరుచ్చలోభూరచలాస్వభావతో। యతోవిచిత్రాబతవస్తుశక్తయః॥

అనియిట్టిధంబునభూమికినచలత్వముజెప్పియున్నారేమేమేలాగుచలత్వమంగీకరింతుమను చున్నారు - ఈలాగుగోళములెస్పదెలియకననుచున్నారుగనుక -జ్ఞానలవదుర్విదగ్ధం బ్రంహ్మాపిన రంనరంజయతి - అనేశ్లోకముచొప్పునవారినేలాగుసమ్మతిబెట్టశక్యమగును - అయితే సాహేబుజనులింతసమ్మతిజెప్పినాతెలుసుకొననిహిందుజనులు మూర్ఖులనుచున్నారుగానిపూర్వము నందన్నిచోట్లనీలాగేమూర్ఖత్వముండినది అదియెట్లన్నను - మునుపు ౨౦౦ సంవత్సరముల క్రిందనుయిటాలీఅనేద్వీపమునందునుండినగాలిలీయోసాహేబుపృథివిదిరుగుచున్నది దీనిచుట్టునూళ్లున్నుమనుష్యులున్నున్నారువారొకరినొకరుతలక్రిందుగానున్నారని యనుకొనుచున్నారని యివిమొదలగుయథార్థవాక్యములబలుకగావినికొందరుబుద్ధిమంతులువిచారించివీనిపలుకులుసత్యములనినమ్మగాజూచియచ్చటివిద్వాంసులుప్రత్యుత్తరము జెప్పయీమతమునుఖండింపనేరకమునుపుతాముసేసిన గ్రంథములకుబాధవచ్చునని యెంచియొకయుక్తిజేసిరి - అదియెట్లన్నను అక్కడధర్మశాస్త్రప్రజ్ఞుడున్ను ప్రపంచికుడున్నయినపాపాసాహేబనియొకడుండెనుఅతనివద్దనావిద్వాంసులాసంగతినిజెప్పనేడుమాగ్రంథములకు విరోధముతెచ్చినవాడు రేపుమీధర్మమునున్ను చెరచగలడనిజెప్పిరి అదివిని పాపాసాహేబుయుసవీసన్న ౧౬౧౬ సాలులోనన్నిదిక్కులనుంజాహిరనామా అనగావిదితపత్రము వ్రాసెను అందులోనెవరుగాని నూతనముగానబద్ధమతముగల్పించి రేనివారుసరకారుకుగునేగారులు అనగారాజాపరాధులవుదురు వారివలనదండుగపుచ్చుకొనబడునని వ్రాసియుండెను - అందువలనభయపడియతడుతనమతమును ప్రకటనమాత్రముజేయలేదుగానిసత్యవాక్యమునెవ్వరున్ను నమ్ముదురుగనుకనామతమునానాటికి ప్రబలమాయెను దాన్నిజూచిగాలీలియోసాహేబునుబట్టియుసవీసన్న ౧౬౩౩ సాలులోబందీశాలల వేసిబహువిపత్తుగలగజేసి నేనుబుద్ధిభ్రంశచేతనీమాటలాడితిగాని మీమతమే నిబద్ధమని వ్రాసియిమ్మనియడిగిరి వెనకనతడునిరుపాయముజూచివారన్నట్లు వ్రాసియిచ్చి చెరవలనవిడబడెను॥

ఇదేబుద్ధిమంతులకులక్షణము - యథాహుః - శ్లోకః

మూర్ఖానద్రష్టవ్యాద్రష్టవ్యాశ్చేన్నతైశ్చసహతిష్ఠేత్।
యదితిష్ఠేన్నతుకథయెద్యదికథయెన్మూర్ఖవత్కథయేత్॥

ఆసాహేబుబుద్ధిమంతుడుగనుక నీలాగుసమయోచితముగామాటలాడి విడిపించుకొనివచ్చిమరియొకదేశములోజేరియేదిసత్యమోయామతమునే ప్రకటనజేసెను - అందరున్నదేసత్యమనియమన్నించిరి - తర్వాతన్యూటనసాహేబున్నా మాటలేగణితముజేసియథార్థముదెలిపిచూపెను గానియపుడతనిబుద్ధికౌశలమునుగొంతమందే తెలుసుకొనిరి బహుమంది తెలుసుకొనలేకబోయిరి॥ ఎందువలననంటే - శ్లోకః

విద్వానేవవిజానాతి విద్వజ్జనపరిశ్రమం। నహివంధ్యావిజానాతిగుర్వీం ప్రసవవేదనాం॥

ఇటీవలనందరున్ను గణితముచేతనిదృష్టముగానగుబడినందున దాన్నే నమ్మిరి - ఎప్పటికి

న్నదిసత్యమో అది ప్రకటముగానే అవుచున్నది - గనుక నీజ్యోతిషికులున్ను గోళమును జెప్ప దెలుసుకొనిరే నివీరికినన్ని విచారములున్ను తమంతటనే తెలియుచున్నవి - అదివినాగా దెలియదనేగదా ఆచార్యులు గోళానభిజ్ఞో గణకశ్చతద్వత్ అని నిందించిరి - అయితే - ఆచార్యులే - భూరచలా - అని జెప్పిరే మదిసత్యమె కానియుంటే - స్వభావతః అచలా అన్నారు గనుక స్వభావము చేత నచలత్వము గలిగియున్నను విష్ణుపదస్యాకర్షణశక్తుల చేత భూమిదిరుగుచున్నే యున్నది - ఇది భాస్కరాచార్యులకు దెలియక బోయెనా అంటే యెమతడు దనకు సర్వము దెలుసునని సర్వజ్ఞత్వము దనయందుంచుకొన లేదు ॥

యథాహ - శ్లోకః

గర్వాద్రసరాభస్యాత్పరవిశ్వాసాత్ప్రమాదతశ్చాపి।
ముహ్యంత్యపిమతిమంతః కిం మందోనైకస్తథాహోక్తమితి॥

ఈచొప్పున వ్రాసిరిగనుక బహుమంది పృథివినిచలమని వ్రాసియున్నందున దామున్ను పరవిశ్వాసము చేత వ్రాసియుందురు ॥

జ్యోతిషికులు సెప్పుచున్నారు - అతిచారమనంగా క్రమము దప్పి శీఘ్రముగా నొకరాశినుండి ముందరి రాశికి బోవుట - స్తంభనమనగా నొక్క రాశి మీద నేతనపూర్వపు నియమమును విడిచి బహుదినములవరకునుండుట - అదియెట్లన్నను - కుజుడు గొంచమెక్కువ తక్కువగా నెలయుంబదియేను దినములొక్క రాశిమీద నుంచున్నాడు - అతడేయొక్కొకవేళ బదినెలలవరకు నొక్క రాశిమీద నుంచున్నాడు - ఇదియే కుజస్తంభనమనబడును - బృహస్పతి సౌరవర్షమునకు కించిదధికముగా నొక్క రాశిమీద నుండును - ఇతడొక్క సమయమున నొకసంవత్సరములోపలనే రాశిత్రయస్పర్శ జేయుచున్నాడు - ఇదియే గుర్వతిచారమనబడును - ఇవి రెండున్ను సహింపనేరవని పృథివీపర్యగతికి బాధకము జెప్పుచున్నారు - ఇవి రెండున్ను గోళము దెలిసిన వెనకనే నమ్మకురు గానిదినరాత్రి గతికి బాధ లేదుగదా - దీనికి నార్యభటుల వచనమున్నున్నది - గనుకనిది సత్యమైనపుడొక గతిగలిగినా గాని పృథివికి నచలత్వమెట్లు సత్యమవును - గనుక నే పృథివికి రెండుగతులున్ను సత్యము లేసనిదృఢతరముగా నమ్మవలెను ॥

సాహేబుజనులు సకలసముద్రములున్ను సర్వదేశములనున్ను జూచిరి - వారేచొప్పున బోయిచూచిరో దానివిచారమును ముందరజెప్పగలమని మొదట వ్రాసియుంటిమి - దానినిపుడు విశదము జేయుచున్నాము - ఎట్లన్నను - సముద్రముమీద గొప్పనావలనెక్కి బోవుచునుండగా జుట్టున్ను నీళ్లే కానిమరివేరే ద్వీపములు గాని యిండ్లుగాని చెట్లుగాని యేవిన్ని గనుపించవు గనుక మన మెక్కడనుండి నేకడకు వచ్చితిమి ముందర నేకడకు బోవలెనిది యేమియుం దెలియ లేదని యెంచి అది దెలియుటకై దినార్ధసమయమునందు తురీయమంత్ర వేధచేత సూర్యునినతోన్నతాంశలనున్ను దక్షిణోత్తరాంశలనున్ను జూచుచున్నారు - తర్వాత క్రాంత్యంశలు దక్షిణోత్తరాంశలెన్నో వాటిని గణితము జేసి తెలుసుకొనుచున్నారు - వెనకనా రెంటి సంస్కారమునన గా యోగవియోగముల జేయు

చున్నారు - ఈలాగు జేయగా విషువత్‍స్థానమువద్దనుండి దక్షిణోత్తరముల యందునిన్ని యంశల మీద నావయున్నదియని దెలియుచున్నది - ఈకృత్యము గ్రహలాఘవములో నాలవయధికారమునందు వ్రాయబడియున్నది ॥ శ్లోకః

తథాకుచ్ఛాయేషుఘ్న్యతుభాయాః కృతిదశమలవోనామమాశాపలాంశా ఇతి॥
స్యుఃఖం దానిఖవార్ధయోంబరకృతాశ్శైలాగ్నయోభ్యగ్నయః॥

ఇత్యాదిశ్లోకములలో నతాంశలున్ను క్రాంత్యంశలున్ను జెప్పిరి - మరియున్ను - శ్లోకః

క్రాంత్యక్షజసంస్కృతిర్నతాంశాస్తద్ధీనానవతిస్స్యురున్నతాంశాః॥

ఇట్లు సంస్కారమును జెప్పిరిగాని దీనినెవరున్నేరుగరు - దీని చేత పని లేదనియీయధికారము నేచదవరు - అయితే కాని - ఇవియిట్లు తెలియవలెను - మనకు మధ్యాహ్నమునందు సూర్యుని దక్షిణనతాంశలు ౪౩ దక్షిణ క్రాంతిగణితము చేత నంశలు ౨౦ అయె నేని విషువత్తుకునుత్తరపువంక ౨౩ అంశల మీద నున్నామని తెలియవలెను - ఈచొప్పున నేయంతట నుత్తరదక్షిణాక్షాంశలు తెలియవలెను - ఇవ్విధంబున దక్షిణోత్తరములు దెలిసిన వెనక పూర్వపశ్చిమ దేశాంతరము దెలియనేనిమనమున్న స్థలము నిశ్చయముగా దెలుసును - అందుకుమన సిద్ధాంతములో దేశాంతరమును లంకమొదలు జేసుకొని భూమధ్య రేఖవద్దనుండి జూచుచున్నారు - చంద్రుని సంస్కారమునిమిత్తమై గ్రహలాఘవములో దేశాంతరము సెప్పబడియున్నది - యథా - శ్లోకః

నిజనిజపురరేఖాంతస్థితాద్యోజనౌఘాద్రసలవమితిలిప్తాః స్వర్ణమిందౌపరెప్రాక్॥

దీనికినుపపత్తిమల్లారివ్యాఖ్యలో జక్కగానున్నది యక్కడజూడగా దెలుసును।

భూమధ్యరేఖ తిథిచింతామణియందు జెప్పబడెను - శ్లోకః

పురీరాక్షసీ దేవకన్యాథకాంచీ। సితః పర్వతః పర్యలీవత్సగుల్మం॥
పురీచోజ్జయిన్యాహ్వయాగర్గరాటం। కురుక్షేత్ర మేరూభువోమధ్యరేఖా॥

ఈచొప్పున సాహేబుజనులు దమవిలాయితి యింగిలాండులో లండనపట్టణమువద్దనుండి దేశాంతరమును బట్టి గణితము జేయుచున్నారు - అక్కడనుంచి నావలు వెళ్లునపుడు మంచి ఘటికామంత్రముల నక్కడి మధ్యాహ్నకాలమునకు సమానముగా జేసి మూటిని వాటింటిని నావమీద నుంచుకొనుచున్నారు - ఒకఘటికామంత్రమును దామున్న చోటి మధ్యాహ్నమునకు సమానముగా జేయుచున్నారు - తదనంతరము లండను యంత్రమునకున్ను దామున్న చోటి యంత్రమునకున్నెన్ని గంటలంతరము పడుచున్నవో వాటిని జూచి యొకగంటకు ౧౫ అంశల చొప్పున పూర్వపశ్చిమముల దెలుసుకొనుచున్నారు - విలాయితి యంత్రమునకంటె నెక్కువైతే పూర్వదిక్కునను న్నామనియు దక్కువైతే పశ్చిమమునందున్నామనియు దెలుసుకొనుచున్నారు - ఎట్లన్నను - మన శాస్త్రములో అర్కశుక్రాదిహోరలు రెండున్నరగడియ కాల ప్రమాణము గలవియున్నవి - ఆ రీతిగా నేయింగిరీజు జనులున్ను రెండున్నర గడియకాల ప్రమాణము గల గంటల నేర్పరచుకొనిరి - ఆగం

టలు అహోరాత్రములు ౬౦ గడియలకు ౨౪ అవుచున్నవి-పృథివిపరిధ్యంశలన్నియున్ను ౩౬౦ ఇవి ౨౪ గంటలలో పృథివియేకాని సూర్యుడేకాని తిరగవలెను - అయితే ౧ గంటకు ౧౫ అంశలౌచున్నవి - మనముపూర్వపువంకనుంటే మొదటమనకు సూర్యోదయమై తర్వాత విలాయితులోనవునుగనుక మనమున్న చోటరెండుజాములప్రొద్దైతే అక్కడతక్కువ ౧౧ గంటలు ౧౦ గంటలుదూరత్వతారతమ్యముచొప్పున నవుచున్నవి - పశ్చిమపువంకను మనముంటే దీనికి విపరీతముగానౌచున్నవి - గనుక రెండు జాములమీద నొక్కటిరెండు గంటలెక్కువౌచున్నవి - దీనిబట్టితామున్న స్థలమునునిశ్చయముజేసుకొని యచ్చటనుండి తామేదిక్కుకుబోవలెనోదాన్ని భూగోళచిత్రములోజూచుచున్నారు - అదిక్కునుగనిపట్టుటకుకంపాసు అనిలోహచుంబకముతోజేసినయంత్రముదిక్స్థానసూచన సాధనమున్నది - ఆలోహచుంబకము కేంద్రము ఉత్తరదిక్కుననున్నందునదానిశలాకసదా ఉత్తరదక్షిణముల జూచుచున్నేయుంచున్నది - ఒక్కొక్కచోటలో హాఖనిపర్వతములుండునేనినచ్చటమాత్రము అంతరము పడుచున్నది - దానికిన్ని సూక్ష్మసంస్కారమున్నది గాని అది వ్రాయనలవిగాదు ఈకంపాసుచేతపగలున్ను రాత్రిన్ని దిక్కులుదెలుసుకొనిమాదిక్కుకుబోయి మాద్వీపమునుజూచుచున్నారు - ఈరీతిన సర్వద్వీపములనున్ను సర్వదేశములనున్నుజూచిరి ॥

అథసంగ్రహః

ఇంతవ్రాసినందువలన భూగోళసిద్ధాంతమేమాయనంటేసంక్షేపముగాదాన్నిజెప్పుచున్నాము - భూమిగోళాకారమై యాకాశమునందునిరాధారముగానున్నది - రెండుగతులతోసూర్యునిజుట్టుదిరుగుచున్నది - ఆగోళముచుట్టుజగత్తుయావత్తున్నున్నది - క్షారసముద్రమొక్కటేయున్నది - అదియున్ను భూమికిమేఖలవలెనుండలేదు - ఉత్తరదక్షిణములుబహుదూరమువ్యాపించేయున్నది - కడమసముద్రములున్ను ద్వీపములున్ను కనుబడలేదు - ద్వీపములలోనొక్కజంబూద్వీపమేప్రసిద్ధముగానున్నది - ఇందులోనొక్కభారతవర్షమున్ను ఖండములలో కౌమారికాఖండమున్నే ప్రసిద్ధములుగానున్నవి - సప్తపాతాళములున్ను భూగర్భమునందున్నవి యని వ్రాసిరిగనుక నిర్ణయముజేయశక్యములుగావు - భూలోకముమొదలుసత్యలోకమువరకున్నేడులోకములలోనున్నుమూడుపృథివిమీదనున్నునాలుగుగగనమునందున్నుండవలెను - యవకోట్యాదిపట్టణములుమూడున్ను ఆమ్రాదివృక్షములున్నుచైత్రరథాదివనములున్నుగనుబడవు - హ్రాదములలోనొక్క మానససరోవరమేయున్నది - పర్వతములలోహిమాలయవింధ్యకైలాససహ్యమలయాదులుగొన్ని ప్రసిద్ధములుగానున్నవి - జంబూనదిలేదుగానిభాగీరథిప్రసిద్ధముగానున్నది - ౫౬ దేశములలో మాళవఘూర్జరమరుకొంకణమహారాష్ట్రవంగాంధ్రకర్ణాటచోళమళయాళాదులుగొన్నిప్రసిద్ధములుగానున్నవి - వీటిలోఘూర్జరదేశమునుగుజరాతమనియున్ను మరుదేశమును మారువాడియనియున్నువంగదేశమును బంగాళియనియున్ను కర్ణాటదేశమును కన్నడి అనియున్ను కర్ణాటమనియున్నయనుచున్నారు - కడమమహారాష్ట్రముమొదలైనవియథో

క్తనామములతోనే ప్రసిద్ధములుగానున్నవి - కొన్ని దేశములనామములుసాంప్రతమువ్యవహారములోనేలాగుననున్నవో పూర్వమేరీతినుండినవో తెలియవు - ఈ ౫౬ దేశములలోసముద్రమధ్యదేశములపేళ్లు లేవుగానియొక్కయింగ్రీజుదేశముమాత్రము హూణదేశమనియున్ను మ్లేచ్ఛదేశమనియున్నున్నది - సాంప్రతముసాహేబుజనులుసకల దేశములనున్ను జూచి నిర్ణయించిరి ॥

అదియెట్లన్నను

భూగోళముమూడుపాళ్లు సముద్రముగానున్నరెండుపాళ్లు దేశముగానున్నున్నది - అందులో నాల్గుఖండములేర్పరచబడియున్నవి - వాటికియురోపుదేశమనియున్ను - ఏశియాదేశమనియున్ను - అఫరికాదేశమనియున్ను - అమరికాదేశమనియున్ను - ప్రత్యేకముగాపేళ్లుకలిగియున్నవి - వాటిలోనమరికాదేశము ఉత్తరఖండమనియున్ను దక్షిణఖండమనియున్ను రెండుఖండములుగాభేదపడియున్నది - ఈనాలుగుగొప్పదేశములలోనున్న చిన్నదేశములున్నవి - వాటిపేళ్లను వ్రాయుచున్నాము ॥

యురోపుదేశములో.	౧ ప్రుశియా	౧ న్యూహాలాండు	అమరికాదేశములో
౧ ఇంగలాండుస్కాటి	౧ స్విటుసలాండు	౧ వెండమస్సల్యాండు	ఉత్తరయమరికా
లాండు ఐరీలాండు	౧ పీటర్సుబర్గు	౧ జావాసుమాత్రా	దేశములు.
ఈమూడున్నుఒక్క		ఆది.	౧ కానాదా
పరకారేను.	౧౪	౧౪	౧ మెఖట్టీర్యాసతు
౧ ఫ్రాన్సీసు	——	——	౧ లాబరడోరే
౧ అండలూసదీన్నిసాం	ఏశియాదేశములో.	అఫరికాదేశములో.	౧ మకసీకో ఆది
ప్రతముస్పైనే అను	౧ హిందుస్థానము	౧ కేపుగూడుహోపు	౪
చున్నారు.	౧ చీనుదేశము	౧ మిసరదేశము	——
౧ పోరతగాలుఅచ్చ	౧ టిబ్బతు	౧ కాబీసు	
టనుండేవారుపోరత	౧ ఇరాను		దక్షిణయమరికాదేశ
గీసులు.	౧ తురాను	౧ ఫైజాను	ములు.
౧ ఇటలి	౧ కాబులీకంధారు	౧ మోరక్కో	౧ బ్రాజీలు
౧ ఆస్ట్రియా	౧ అర్బస్తాను		౧ గ్వానా
౧ తురకస్తాను	౧ తురకస్తానురూసుస	౧ అలీజమర్సు	౧ పాటగోన్యా
౧ రూసుసఘుము	గముపేరురుముశహరు	రెండోపేరుతునీసు	౧ గ్రానాదా
౧ హాలాండు	౧ తతరు	౧ హిప్పిస్తానుఆది	౧ చీలీ
౧ స్వీడను	౧ రూసుసగము	౭.	౧ పీరూఆది
౧ గ్రీసు	౧ బ్రహ్మదేశము	——	౬
			౧౦

ఈదేశనామములిపుడువ్యవహరింపబడుచున్నవి - ఉత్తర ధ్రువస్థానమునందు దేవతలున్నుదక్షిణ ధ్రువస్థానమునందునరకములున్ను రాక్షసులున్నున్నారని వ్రాసిరిగానిమచ్చట నంతటమంచుకరుడుగట్టిపర్వతమువలెనగుబడుచున్నది - అందులోనేమియున్నదోనిర్ణయింపనలవిగాదు ఇవ్విధంబునభూగోళసిద్ధాంతమునుమావద్బుద్ధిన్ని విచారించి వ్రాసితిమి - శుభంభవతు ॥

అథఖగోళః

శ్రీమద్భాగవతాంతర్గతపంచమస్కంధే కవింశాధ్యాయసంగ్రహశ్లోకః

ఏకవింశేరవేః కాలచక్రేణ భ్రమతోన్వహం।
స్వర్గత్యా రాశిసంచారైర్లోకమాత్రా నిరూప్యతే॥

అందమనద్వయము చేతదినరాత్రివృద్ధిక్షయప్రకారమున్ను - మానసోత్తరగిరివర్ణనమున్ను - దానియోజనములు ౯౫౧౦౦౦౦౦ లున్ను ఇంద్రాదిదిక్పాలపురముల పేళ్లున్ను అందునుదయాస్తాదినిర్ణయమున్ను - మేరువుమీదనుండువారికిసదామధ్యాహ్నముగానే యుండుటయున్ను - సూర్యుడుసవ్యదక్షిణములుగా మేరువుకు ప్రదక్షిణముజేయుటయున్ను సూర్యుడెక్కడనుదయమవుచున్నాడో దానికిసమానసూత్రమునందునస్తంగతుడౌటయున్ను - ఇంద్రపురివద్దనుండియమపురిదనుక - ౧౫ గడియలలో ౨౩౭౭౫౦౦౦ యోజనములుసూర్యసంచారమున్ను - ఈప్రకారముగాముహూర్తమునందు ౩౦౦౮౦౦ యోజనములుసూర్యసంచారమున్ను - సౌరరథచక్రమునకు రెండిరుసులుండుటయున్ను - సారథివర్ణనమున్ను - క్షణములో సూర్యుడు ౨౦౦౦ యోజనములు ౨ కోసులునడుచుటయున్ను జెప్పబడియున్నవి ॥

ద్వావింశాధ్యాయసంగ్రహశ్లోకః

ద్వావింశేసోమశుక్రాదేః స్థానమాహోత్తరోత్తరం।
తత్తద్గత్యనుసారేణ ఇష్టానిష్టేతథాన్నృణాం॥

ఇందులోకులాలచక్రముతిరుగుచునుండగాదానిపైనున్నచీమలుచక్రముతోడదిరుగుచు స్వశక్తిచేతనెదురుగాదిరుగునట్లు గ్రహముల పూర్వపశ్చిమగతిద్వయవర్ణనమున్ను - సూర్యగతివశముచేతసంవత్సరాంతకాలవర్ణనమున్ను - సూర్యకిరణములమీదలక్షయోజనాంతరమున జంద్రస్థితియున్నతని గతివర్ణనమున్ను - అక్కడనుండిమూడు లక్షలయోజనముల మీదనక్షత్రములస్థితిన్ని - అక్కడనుండి రెండులక్షలయోజనములమీద శుక్రస్థితిన్ని - అచ్చటనుండి రెండులక్షలయోజనములమీదబుధస్థితి యున్నచ్చటనుండి రెండేసిలక్షల యోజనములమీదమంగళబృహస్పతిశనులముప్వురిస్థితులున్ను - శనికక్ష్యమీదపదనకొండులక్షలయోజనములనంతరమునను త్తరపువంకనుసప్తఋషులస్థితియున్ను - వీరందరును భపంజరమువెంబడిపశ్చిమగతినినడుచుచున్నారనియు పశ్చిమగతియందరికిన్ని సమానమేకాని గ్రహములుదమతమభిన్నపూర్వగతులచేత మేరుప్రదక్షిణముజేయుచున్నారనియున్ను వ్రాయబడియున్నది ॥

త్రయోవింశాధ్యాయసంగ్రహశ్లోకః

త్రయోవింశే ధ్రువస్థానంజ్యోతిశ్చక్రాశ్రమంతతః।
శింశుమారస్వరూపేణ హరేశ్చస్థితిరుచ్యతే॥

ఇందులోసప్తఋషిమండలముమీదబదమూడులక్షలయోజనములనంతరమున ధ్రువస్థితిన్ని అతడచలుడనియున్నక్కడనేకొందరుశింశుమారమూర్తిస్వరూపమును వర్ణించి దానియవయవములయందుధ్రువాదితారాగణస్థితివర్ణనముజేయుటయున్ను ధ్రువోపస్థానకథనమున్ను వ్రాయబడియున్నవి ॥

చతుర్వింశాధ్యాయసంగ్రహశ్లోకః.

చతుర్వింశేరవేరర్వాక్ స్వర్భాన్వాదిస్థితిః క్రమాత్॥

ఇందులోసూర్యునిక్రింద ౧౦౦౦౦ యోజనములనంతరమున రాహువున్నాడు - సూర్యమండలవిస్తారము ౧౦౦౦౦ యోజనములున్నది - చంద్రమండలము ౧౨౦౦౦ యోజనములు - రాహుమండలము ౧౩౦౦౦ యోజనములు - రాహువుచంద్రసూర్యులపైనురికిబోవుటే గ్రహణమగును - రాహువుక్రింద ౧౦౦౦౦ యోజనములనంతరమున సిద్ధచారణాదుల నివాసస్థానములున్నవి - దానిక్రిందనెంతపర్యంతము వాయుసంచారమో ఎవివరకు మేఘములు గనుబడుచున్నవోయంతపర్యంతమంతరిక్షము - దానిక్రిందనెంతదూరము హంసాదిపక్షులు పోవుచున్నవోయంతపర్యంతము పృథివి - అనివ్రాయబడియున్నది - యీలాగుశ్రీమద్భాగవతమునందు విస్తరించివ్రాయబడియున్నది - దాన్నియిక్కడ సంగ్రహముగావ్రాసితిమి - సవిస్తారముగా జూడవలసియుండెనేని ౫ స్కంధముజూడగాదెలుసును.

అథసిద్ధాంతశిరోమణౌగోళాధ్యాయే - శ్లోకః

భూమేఃపిండశ్శశాంకజ్ఞకవిరవికుజేజ్యార్కినక్షత్రకక్ష్యావృత్తైర్వృత్తోవృతస్సన్॥

భూమిమీదముందుగా చంద్రకక్ష్యదానిమీద బుధకక్ష్యదానిమీద శుక్రకక్ష్యదానిమీదసూర్యకక్ష్య దానిమీదమంగళగురుశనుల కక్ష్యలనుక్రమముగానున్నవి - శనిమీద బహుదూరమున నక్షత్రకక్ష్యయున్నది-ఇట్లు ఈకక్ష్యావృత్తములు భూగోళముజుట్టువేష్టించియున్నవి- ఇందులోగ్రహములు రెండుగతులనుందిరుగుచున్నవి॥

భాస్కరః - మధ్యగతివాసనాధ్యాయే - శ్లోకః

భూమేర్బహిర్ద్వాదశయోజనాని భూవాయురత్రాంబుదవిద్యుదాద్యం।
తదూర్ధ్వగోమః ప్రవహస్సనిత్యం ప్రత్యగ్గతిస్తస్యతుమధ్యసంస్థా॥
నక్షత్రకక్ష్యాఖచరైస్సమేతాయస్మాదతస్తేన సమాహతోయం।
భపంజరఃఖేచరచక్రయుక్తో భ్రమత్యజస్రం ప్రవహానిలేన॥

మాంతో భచక్రే లఘుపూర్వగత్యా ఖేటాస్తు తస్యాపరశీఘ్రగత్యా।
కులాలచక్రభ్రమి వామగత్యా యాంతోనుకీటా ఇవభాంతి యాంతః।

ప్రవహానిలమునందు భపంజరమనగా ఖగోళము అదిపశ్చిమగతిని శీఘ్రముగా నడువంగానందులోనున్న గ్రహములున్ను దానితోగూడి పశ్చిమముగాదిరుగుచు తమతమ పూర్వగతులతో పూర్వముగా నడుచుచున్నవి - ఇందుకు దృష్టాంతము సెప్పబడుచున్నది - కుమ్మరవాడు గుండలు సేయునపుడు సారెను ద్రిప్పుచున్నాడు - అదిపశ్చిమముగా దిరుగగా దానిమీదనున్న పురుగులు దానివెంబడి పశ్చిమముగా దిరుగుచున్ను తమనడకతో నాచక్రముపై నెదురునడిచి పూర్వముగానున్నుదిరుగుచున్నవి - ఇదియేలాగు దెలియబడుచున్నదియంటే చక్రముమీద నెక్కచోట నేయుండకమరియొకస్థలాంతరములయందు గనుబడుచున్నవిగనుక దెలియుచున్నది - ఇవ్విధంబుగా గ్రహములున్ను రాశ్యంతరగమనము సేయుచున్నవి - ఎట్లన్నను మేషమునుండి వృషభమునకు వృషభమునుండి మిధునమునకున్నీలాగు ౧౨ రాసులున్ను దిరుగుచున్నవిగనుక - పూర్వగతిని నిశ్చయముజేసిరి - గ్రహములకునంతర యోజనములనున్ను వ్రాసిరి - అయినా భాగవతములో భూగోళవిషయమునందు సముద్రద్వీపాదుల విస్తారమంతయున్నెక్కువగా వ్రాసిరి - ఇక్కడ గ్రహములనంతరములుగొన్ని యెక్కువ కొన్ని తక్కువగా వ్రాసిరి - అంతరయోజనములెక్కువతక్కువలుండుగాని గ్రహములనేక్రిందుమీదుగా వ్రాసిరి - భూగోళవిచారమునందు సముద్రములముందువెనకగా వ్రాసిరి - అవేకమబడవుగాన వాటిక్రమవిచారము నెందుకు జేయవలెనని యుపేక్షజేసితిమి - గ్రహములు ప్రత్యక్షములుగానుండగాను పేక్షజేయగూడదుగనుక వాటిక్రమవిచారమును జేయుచుముందుగా ముఖ్యవిచారము జేయుచున్నాము - చంద్రుడు సూర్యునిమీదనున్నాడని భాగవతమునందు వ్రాసిరి - ఇదిసత్యముగా గనుపించదు - ఎందుకంటిరా।

గ్రహలాఘవమునందు గ్రహణాధ్యాయములో గణేశదైవజ్ఞుడు - శ్లోకః
ఛాదయత్యర్కమిందుర్విధుం భూమిభా ఛాదకశ్ఛాద్యమానైక్యఖండం కురు॥

ఇట్లు సూర్యగ్రహణమునందు సూర్యుని చంద్రుడాచ్ఛాదింపుచున్నాడు - చంద్రుని పృథివిఛాయ అని వ్రాసిరిగనుక చంద్రుడు సూర్యునిమీదనుండెనేని సూర్యగ్రహణమే రాకపోవును - అయ్యా రెండు గ్రహణములకు గారణము రాహువని జెప్పిరి - అదియెట్లన్నను - మాధవః - శ్లోకః

పూర్ణిమా ప్రతిపత్సంధౌ రాహుస్సంపూర్ణమండలం।
గ్రసతే చంద్రమర్కంచ పర్వప్రతిపదంతరే॥

ఈ చెప్పుననే భాగవతమునందున్ను రాహువే కారణమని వ్రాసిరియంటిరా - దీనిని రాకరణమును గ్రహలాఘవ వ్యాఖ్యయందు మల్లారి వ్రాసెను - అందులో దీనివిస్తారము చూడవచ్చును - రాహువనంగా క్రాంతిమండల చంద్రవిమండల సంపాతములౌను - ఆసంపాతములు రెండుగనుకనా రెంటికి రాహువు కేతువు అని రెండు పేళ్లు పెట్టిరి - అందుచేత నేనిమతపక్షాంతరమునందును

చున్నారు - ఇక్కడ గ్రహములు క్రిందుమీదుగానుండుట నేనినిర్ణయించి వ్రాయుచున్నాముగా వికత్థ్యాగణితాదులను వ్రాయము - అదిసిద్ధాంతముజూచి తెలియదగినది - ఇక్కడ వ్రాయకబోవుటకుమూడు కారణములున్నవి - ఏవియన్నను - మొదటిది - గ్రంథము బహువిస్తారమాయెనాజూచువారుదిగులుబడుదురనేది భయము - రెండవది - ఇతరగ్రంథవిషయమంతయున్నిక్కడ వ్రాయబడేనేనియా గ్రంథమువలనబని లేకబోవును - మూడవది - అంత యున్నితరులుసిద్ధముజేసినవిషయము నేతీసుకొని వ్రాసుట యుత్తమము గాదు॥

మీరందురు - రాహుకేతువులు గ్రహములుగాకపోయి రేని గ్రహములేడేయౌను - గణితములోనెక్కడనున్ను గ్రహసంఖ్యతొమ్మిదిగానే గ్రహింపబడుచున్నది - దానికి విరోధమువచ్చునని - రాదు - ఎట్లన్నను - గణితములోనర్కసంఖ్యపండ్రెండుగానే గ్రహింపబడుచున్నది సూర్యుడొకడే ప్రత్యక్షుడైయున్నాడు - గనుకనొకనికే ద్వాదశాత్మయనిపండ్రెండుసంజ్ఞలు సేసిరి - ఈలాగుననే సంఖ్యకై సంపాతములనున్ను జేర్చినవ సంఖ్య జేసియుందురుగాని గ్రహములేడే సత్యములు - కావునవారములేడేయైనవి - కాకుండునేని తొమ్మిదివారములౌను - అవియేలకాలేదు - అందుచేతనేకడమ గ్రహములకువలె రాహుకేతువులకు రాశ్యాధిపత్యాదులు లేవని కాలచక్రజాతకకారుడు వ్రాసెను॥ యథా - శ్లోకః

రాశ్యాధిపత్యంనదినాధిపత్యం హోరాధిపత్యంనచజాతకేపి।
నసద్గ్రహఃకర్తరికోనదోషో రాహుగ్రహశ్చేతివదంతిమూఢా ఇతి॥

ఈలాగు దెలిసిన్ని భాస్కరాచార్యులాగమవిరోధభయముచేత విరోధపరిహారము జేసి వ్రాసిరి॥ యథా - శ్లోకః

దిగ్దేశకాలావరణాదిభేదైర్నచ్ఛాదకో రాహురితి బ్రువంతి।
యన్మానినః కేవలగోళవిద్యాస్తత్సంహితావేదపురాణబాహ్యం॥
రాహుః కుభామండలగశ్శశాంకం శశాంకగశ్ఛాదయతీనబింబం।
తమోమయశ్శంభువరప్రదానాత్సర్వాగమానామవిరుద్ధమేతత్॥

అనియిట్లు వ్రాసిరిగాని యీయాచార్యులమతమిదేననగూడదు - ఎందుకంటే - శ్లోకః

పశ్చాద్భాగాజ్జలదవదధస్సంస్థితోభ్యేత్యచంద్రో
భానోర్బింబంస్ఫురదసితయాఛాదయత్యాత్మమూర్త్యా।
పశ్చాత్స్పర్శోహరిదిశితతోముక్తిరస్యాతఏవ
క్వాపిచ్ఛన్నఃక్వచిదపిహితోనైషకక్ష్యాంతరత్వాత్॥

ఇతిసూర్యగ్రహణవిషయే॥ చంద్రగ్రహణవిషయేపి॥ శ్లోకః

పూర్వాభిముఖోగచ్ఛన్కుచ్ఛాయాంతర్యతశ్శశీవిశతి।
తెన ప్రాక్ప్రగ్రహణంపశ్చాన్మోక్షోస్యనిస్సరతః॥

అనియిట్లుసోపపత్తికముగా వ్రాసియురాహుస్థాపనజేసిరిగనుక - ఇందుచేతనే సముద్రద్వీపాదులనుండెలిసే వ్రాసిరిమని స్పష్టముగాదోచుచున్నది - ఇదియెపైనా వ్రాయుదురుగాని చంద్రుడుసూర్యుని క్రిందనుండుటేసత్యము ||

రెండవది - సూర్యునిమీదచంద్రుడు - అతనిమీదనక్షత్రకక్ష్య - దానిమీదకుజబుధులున్నారని వ్రాసిరి గానియిదేసత్యమైతే సూర్యునకిన్ని బుధశుక్రులకున్ను నడమచంద్రుడున్ను నక్షత్రములున్నుండగా సూర్యబుధశుక్రులమధ్యగతియొకటియేచొప్పుననౌను - గ్రహలాఘవమునందు - స్వఖనగలవహీనోద్యుప్రజోర్కజ్ఞశుక్రాః - అనిముగ్గురిగతి యొకటేనని వ్రాసిరిగనుక బుధశుక్రులుసూర్యునికిదగ్గిర క్రిందనున్నారు- ఇదేసత్యము - నక్షత్రకక్ష్యయన్ని గ్రహములకుమీదనేయున్నది - మనదృష్టికి నాకారము నందునన్నియొకపొదవునగనుపింపుచున్నవి గాని-సిద్ధాంతమునందు వేధజేసిగణితము జేసినిర్ణయము జేసిరి-ఆగణితము చేత జేయబడిన గ్రహణాది భవిష్యన్నిర్ణయము సత్యము గానున్నది గనుకసిద్ధాంతోక్తక్రమమె సత్యమని తెలియవలెను

భాస్కరః - శ్లోకః

ద్వౌద్వౌరవీందూభగణౌచతద్వదేకాంతరంతావుదయం ప్రజేతాం।
యదబ్రువన్నేవమనంబరాద్యా బ్రవీమ్యతస్తాన్ప్రతియుక్తియుక్తం॥

బౌద్ధులనుచున్నారు - చంద్రసూర్యనక్షత్రగణములురెండేసియున్నవి - ఒక మేరువేమంతరమౌచునుండగానుదయాస్తమయములనుబొందుచున్నవియని - వీరికియుక్తియుక్తోత్తరమునుజెప్పుచున్నాను ||

శ్లోకః

కింగణ్యంతవవైగుణ్యం ద్వైగుణ్యంయోవృథాకృథాః।
భాకేందూనాంవిలోక్యాహ్నిధ్రువమత్స్యపరిభ్రమమితి॥

ఓరిబౌద్ధ - నీవిగుణత్వమేమిమెంచవలెను - ఎందుకంటే - నీవుచంద్రసూర్యనక్షత్రములకు ద్విగుణత్వమునువృథాగాగల్పించితివి - ఇదిసంభవించదు - ఎట్లన్నను - ధ్రువమత్స్యమొక్కదివసములోనుదయాస్తమయస్థానములయందునదేతిరుగగాభరణీనక్షత్రమునందు సూర్యుడుండగాగనుపడుచున్నది . దానిజూచియురెండేసిచంద్రసూర్యనక్షత్రములున్నవి- యనుచున్నావుగనుకనిన్నేమియనవలెను - రెండేసియుండెనేనియాధ్రువమత్స్యపుచ్ఛమునందున్నయాసూర్యుడేరెండవదినమునందునెట్లుదయమౌను - అందువలనచంద్రసూర్యనక్షత్రములొక్కొకటేనని తెలియవలెను||

సాహెబుజనులున్ను సూర్యాదిగ్రహములనున్ను నక్షత్రములనున్ను సిద్ధాంతప్రకారముగానే చెప్పుచున్నారుగాని యొక్క బుధుడుమాత్రము శుక్రునిమీద సూర్యుని క్రింద దగ్గిరనున్నాడని యనుచున్నారు - ఇంకనేడుగ్రహములకంటె నెక్కువగ్రహములనుజూచియున్నారు- వాంటిపేళ్లు - ౧ హర్శాలీ - ౧ సేరేజె - ౧ పల్లాస - ౧ జూనో - ౧ వేస్తా ఈయయిదుగ్రహ

ములనుగొన్నిసంవత్సరములక్రిందటనే దుర్భిణీయంత్రము చేత జూచి తెలుసుకొనిరి- సూర్యునివద్దనుండి వాంటియంతరమును కక్ష్యాగణితమునున్ను జేసిరి గాని దానినిక్కడవ్రాయము- గ్రహములస్థితిక్రమమునుమాత్రము ముందువ్రాయగలము.

ఇంకబృహస్పతిలోకమునకు ౪ చంద్రులుశనికి ౭ చంద్రులుహర్శాలుకు ౬ చంద్రులున్నన్నట్టుగాజూచివ్రాసియున్నారు - అయ్యా ఆకాశమునందు నీచెప్పునననేకతారాగణములున్నవి యందులోనివే గ్రహములని యేలాగుననవలెనంటిరా - కడమతారలుస్థిరములైయున్నవి-ఇవి సూర్యునిజుట్టుకొని తిరుగుచున్నవి గనుకగ్రహములని నిశ్చయించిరి - అయితే నీనామములువాంటికినెట్లుగలిగెనంటిరా - హర్శాలీసాహెబు గొప్పదుర్భిణిచేతజూచి తెలుసుకొనె గనుకనతని పేరునెకదానికినుంచిరి - కడమనాల్గింటికిన్ని సంజ్ఞార్థమైయునానీదేవతలపేళ్లనుంచిరి||

మంచిది యీగ్రహముల హిందుజనులు చూడకయుందురుగాని బుధుని శుక్రునిక్రిందనున్నాడని యెట్లువ్రాసిరియంటిరా - చెప్పుచున్నాము - సిద్ధాంతమునందు పృథివిస్థిరముగా నున్నది దానిజుట్టునన్నిగ్రహంబులుందిరుగుచున్నవియని చెప్పిరిగనుకపృథివిదగ్గిరనేగ్రహమున్నదో దానిప్రదక్షిణము వేగిరముగానౌనుగనుక శుక్రునిగతికంటే బుధునిగతియెక్కువగనుక బుధుడు భూమివద్దనున్నతనిమీద శుక్రుడున్నున్నారని వ్రాసిరి- సాహెబుజనులు సూర్యుడుస్థిరముగానున్నాడు అతనిజుట్టున్నన్ని గ్రహంబులున్ పృథివియుందిరుగుచున్నవి యనిపలుకుచున్నారు గనుక బుధునిప్రదక్షిణము వేగిరముగానౌచున్నదియని సూర్యునిదగ్గిరవ్రాసిరి - ఈభేదముసూర్యుడుదిరుగుచున్నాడు పృథివి దిరుగుచున్నదియని రెండువిధములుగాజెప్పుటవలనవచ్చెను - కడమయంతయుఁ సమంబేను||

కొందరనుచున్నారు - సాహెబుజనుల మతమునందు చంద్రుడు పృథివిచుట్టుదిరుగుచుసూర్యునిజుట్టుదిరుగుచున్నాడని యెట్లువ్రాసిరో యాలాగున మాకుదోచుచున్నది - బుధశుక్రులిద్దరుసూర్యుని జుట్టుదిరుగుచు సూర్యునివెంబడి పృథివిచుట్టుదిరుగుచున్నారు - అందువలననే సూర్యబుధశుక్రులమధ్యగతియొకటియైనది - సూర్యునికి నెక్క ప్రదక్షిణమయ్యేవరకు రెండుదిక్కుల రెండుమార్లుదయాస్తమయములౌచున్నవి - సూర్యునివిడిచి షడ్భాంతరాధికముపోలేరు-అందులోబుధకక్ష్య సూర్యునిదగ్గిరనున్నదిగనుక బుధుడు ౨౮ అంశలపర్యంతమే దూరముపోచున్నాడు - ఎక్కువపోలేడు - సూర్యునిదగ్గిరనుండుటచేతనే మనకు మెండుగాగనుపించడు - శుక్రకక్ష్యబుధునికిక్రింద సూర్యునికిదూరముగానున్నది - గనుక శుక్రుడు సూర్యునివద్దనుండి ౪౭ అంశలపర్యంతమేపోచున్నాడు - ఎక్కువగాపోలేడు - మనకుగనుబడుచున్నాడు - చంద్రుని కళల వృద్ధిక్షయములుగనుపించినట్టు శుక్రునికళల వృద్ధిక్షయములున్ను దుర్భిణిలోగనుపించుచున్నది- సూర్యునిమీదికి బోకయుండెనేనియివి సంభవించవుగనుక నిదేసత్యమనినమ్మవలెనని ||

ఈమూడు ప్రకారంబులున్ను యుక్తియుక్తములుగానే కనుపించుచున్నవిగాని సాహేబుజనులు దుర్భిణిలో జూచిన్ని యీప్రకారముగా గణితము సేసిన్ని చెప్పుచున్నారుగనుక నిదే సత్యమని నమ్మవలెను॥

యథావారహసంహితాయాం - ఉక్తాభావోవికృతిః ప్రత్యక్షపరీక్షణైర్వ్యక్తిరితి - ఇందులోనున్న పృథివి తిరుగుట సత్యమని నమ్మిరా అర్థాత్తు అన్నిగ్రహములు సూర్యునిజుట్టు దిరుగుచున్నవియని నమ్ముదురుగనుక బుధశుక్రులవిచారమున్ను చక్కగానౌను అన్నిమతములున్న విరోధములౌను॥

ఈవిషయమునందు జ్యోతిషికులనుచున్నారు - హిందుజనులునూతనగ్రహముల జూడలేదనిజెప్పిరిగదా - అందుకు సూక్ష్మములుగనుక జూడలేదనుచున్నారా - బుధుడున్ను బహుభాగను పించడు - అతనిగణితమును జేసిరి - దూరముగనుక హర్శలు గణితమునువిడిచిరి యనుచున్నారా- నక్షత్రములకంటే నేదిన్ని దూరముగాదు - ఫలగ్రంథములయందు వీటిప్రయోజనమును వ్రాయలేదనుచున్నారా - లుబ్ధకుడు అగస్త్యుడు సప్తర్షులువీరిప్రయోజనమున్ను ఫలగ్రంథములలో లేదు గాని వీరినియుపేక్షజేయక ధ్రువములు ఉదయాస్తమయములుగత్యాదులు వ్రాసిరి॥

యథాహుః - శ్లోకః

ఉదేతియామ్యాంహరిసంక్రమాద్రవేరేకాధికే వింశతిమేహ్యగస్త్యః।
ససప్తమేస్తంవృషసంక్రమాచ్చప్రయాతిగర్గాదిభిరిత్యభాణి॥
అగస్త్యోదక్షిణామాశామాశ్రిత్యనభసిస్థిత ఇతిచ॥

ఈలాగునగస్త్యోదయాస్తమయాదులవ్రాసిరి - సప్తర్షులగతిరోమకసిద్ధాంతమునందు॥

శ్లోకః

ఉద్ఘోషణాద్యాఋషయస్సప్తసౌమ్యేప్రకాశినః।
ప్రత్యబ్దంప్రాగ్గతిస్తేషామష్టాలిప్తాఃప్రకీర్తితాః॥

అనియీలాగున సంవత్సరమునకు నెనిమిదికళలుపూర్వముగానడుచుచున్నారని వ్రాసిరి-ఇట్లున్నియున్నుండగా నీగ్రహములజూడలేదని యెట్లనవలెను - ఇందువలన నూతనగ్రహములు సత్యములనినమ్మదోచదని - దీనినిరాకరణము॥

ఇట్లనుచున్నారుగదా - మంచిది - ఈనూతనగ్రహములు గనుబడనివిగాని ధూమకేతువుదయమైనపుడు ప్రత్యక్షమౌచున్నది - దానిగణితమునెందుకుజేయలేదు - శాస్త్రమునందు ననిష్టఫలమునుమాత్రము వ్రాసిరి - సాహేబుజనులు ధూమకేతు గణితముజేసితమపంచాంగమునందు వ్రాసిరి - ఇసవీసన్న ౧౮౩౫ సంవత్సరములో ఆగస్టునెలవద్దనుండి కొన్నిదినములు గనుపించుచునుండునని వ్రాసిరి - ఆచొప్పుననే కనుపడినది - ఇట్లుప్రత్యక్షమైయుండగా వారిసిద్ధాంతమసత్యమని యెట్లనవచ్చును - దీనివలనవారువ్రాసినదియంతయుసత్యమేనని నమ్మవలెను॥

అయ్యామీరునక్షత్రతారాగణము ధ్రువమనిచెప్పుచున్నారుగానియక్కడక్కడచుక్కలు రాలుచున్నవి యనెడిపలుకులువినబడుచున్నవి - యథాహవేదాంతాచార్యః - శ్లోకః

విక్షేపైఃపక్షతీనామనిభృతగతిభిర్వ్యాదితవ్యోమతూర్యో
వాచాలాంభోధివీచీవలయవిరచితానేకశబ్దానుబంధః।
దిక్కన్యాకీర్యమాణక్షురదుడునికరవ్యాజలాజాభిషేకో
నాకౌకాన్నాథామగచ్ఛన్నరకమథసమేనాగహంతానిహంతాతే।

ఇక్కడక్షురదుడునికరమనిచుక్కలురాలిపడుచున్నవి యని వ్రాసిరియనుచున్నారా - ఇది కవిచమత్కృతిగానియథార్థముగాదు - అదియైతే మనకురాత్రియందునెక్కొకసమయమునందు జుక్కలురాలుట ప్రత్యక్షముగానేలయుంచున్నది యనుచున్నారా - దీనికివాస్తవమైనయుత్తరమును జెప్పుచున్నాము - మనకురాత్రిళ్లురాలిపడుచున్నట్టుగాగనుబడుచున్న ప్రకాశములునక్షత్రములు గావు - మరియేమియన్నను - సూర్యతాపముచేతనీళ్లుమొదలైనద్రవపదార్థములఆవిర్లు ఆకాశమునకునెగిరియచటనవిస్నేహరూపములౌచున్నవి - వాటియందుతేజఃకణములు ప్రవేశించగానవియుండుచున్నంతెంతదగ్ధమౌచున్నదో అంతంత క్రిందికివచ్చుచునాలాగున గనుపించున్నవిగానిచుక్కలురాలిపడుటగాదు॥

త్రిప్రశ్నవాసనాభ్యామెపత్రహోరాత్రవిషయె - భా - శ్లోకః

విధూర్ధ్వభాగేపితరోవసంతఃస్వాధస్సుధాదీధితిమామనంతి।
పశ్యంతితేర్కంనిజమస్తకోర్ధ్వేదర్శేయతోస్మాద్ద్యుదళంతదైషాం॥
భార్ధాంతరత్వాచ్చవిధోరధస్థంతస్మాన్నిశీథఃఖలుపౌర్ణమాస్యాం।
కృష్ణేరవిఃపక్షదళేభ్యుదేతిశుక్లేస్తమేత్యర్థతఏవసిద్ధం॥
దినందినేశస్యయతోత్రదర్శనేతమిత్రమోహంతురదర్శనేసతి॥
కుపృష్ఠగానాంద్యునిశంయథాన్నృణాంతథాపితౄణాంశశిపృష్ఠవాసినాం॥

ఈలాగునపితృదేవతలుచంద్రునిమీదనున్నారు - వారికికృష్ణాష్టమియందుసూర్యోదయము - అమావాస్యయందుమధ్యాహ్నము - శుక్లాష్టమియందునస్తమయము - పూర్ణిమయందునర్ధరాత్రమున్నైచున్నది - ఈచొప్పుననెలయొకదినమవుచున్నది యనియుక్తియుక్తముగానే వ్రాసిరి - అమరకోశమునందున్ను - మాసేనస్యాదహోరాత్రఃపైత్రః - అనియున్నది - భాగవతమునందు ౫ స్కంధములో ౨౬ అధ్యాయమునందు వ్రాసియున్న - అంతరాళఏవత్రిజగత్యాస్త్విత్యాదిగద్యమును మొదటభాగవతోక్తివివరణమునందు వ్రాసితిమి - అందులోపితృలోకము దక్షిణదిక్కుననున్నట్టుజెప్పియున్నది - ఇందులోనేదిసత్యమోయేదిమిథ్యో దానినిర్ణయింపనలవిగాదు॥

దైవాహోరాత్రవిషయేభాస్కరః శ్లోకః

దినంసురాణామయనంయదుత్తరంనిశేతరత్సాంహితికైః ప్రకీర్తితం।
దినోన్ముఖేర్కేదిన మేవతన్మతంనిశాతథాతత్ఫలకీర్తనాయతే ॥

అనియిట్లు దేవతలకునుత్తరాయణముదినముదక్షిణాయనమురాత్రియనిఫలమును జెప్పుట
కై సంహితావక్తలుసెప్పిరిగానివాస్తవమై తేను - శ్లోకః

ధ్వంధ్వాంతమారోహతిమైః క్రమేణతైరేవవృత్తైరవరోహతీనః
యత్రైవదృష్టః ప్రథమంసదేవైస్తత్రైవతిష్ఠన్నపిలోక్యలేకిం ॥
దినందినేశస్యమతో త్రదర్శనేతమిత్రమోహంతురదర్శనేసతీతిచ ॥

ఇట్లున్నదిగనుకయుత్తరసుమేరుస్థానమునందునున్న వారికిదక్షిణ క్రాంతిరాత్రి - ఉత్తర
క్రాంతిదినము - దక్షిణకుమేరుస్థానమునందునున్నవారికియుత్తర క్రాంతిరాత్రి - దక్షిణ క్రాం
తిపగలు - ఈలాగునయున సంవత్సరమువారికి నొక్కయహోరాత్ర మౌచున్నది - అమరకోశము
నందున్ను - వర్షేణదైవతః-అనియున్నది - ఇదిభూగోళచిత్రమునుజూడగా ప్రత్యక్షమౌను।
ఇందులో సూర్యుండుత్తరగోళమునందునెక్కువదినములుంచున్నాడు - దక్షిణగోళము నం
దుతక్కువదినములుంచున్నాడు - గనుకనుత్తరసుమేరువాసులైన దేవతలకుదినముపెద్దది - రాత్రి
చిన్నది - దక్షిణకుమెరువాసులైన రాక్షసులకురాత్రిపెద్దది - దినముచిన్నదియౌచున్నది - ఇవిసం
క్రమణ ప్రవేశములజూడగాలెస్సగాదెలియవచ్చును - సంక్రమణ ప్రవేశములు సౌరమాస
ములచేతజక్కగాదెలియుచున్నవి - ఇంగ్రీజునెలలున్ను సౌరమాసములున్నొకటే గనుక న వే
వ్రాయబడుచున్నవి ॥

ఉత్తరగోళదినములు.	దక్షిణగోళదినములు.
మెషాదికన్యాంతములైనయారుసంక్రమణములదినములు.	తులాదిమీనాంతములైనయారుసంక్రమణములదినములు.
౧౧ మార్చి	౮ సెప్టంబరు
౩౦ యేప్రల్	౩౧ అక్టోబరు
౩౧ మే	౩౦ నవంబరు
౩౦ జూన్	౩౧ డిసంబరు
౩౧ జూలై	౩౧ జనవరి
౩౧ అగష్టు	౨౮ పెబ్రువరి
౨౨ సెప్టంబరు	౨౦ మార్చి
వెరశి ౧౮౬	వెరశి ౧౭౯

౩౬౫ ఉభయంసౌరవర్షదినములు.

ఇట్లుదినంబులెచ్చుతగ్గులౌటకునేమికారణమన్నను - గణేశదైవజ్ఞుడు - గోళౌ స్తస్సౌమ్య
యామ్యౌ క్రమతటరసభేఖేచరే - అనిచెప్పియున్నందున మేషమువద్దనుండియారురాసులుత్తర
గోళమునకు - తులవద్దనుండియారురాసులుదక్షిణగోళమునకు - ఇట్లురెండు గోళములరాసులు
సమానములేకానియుత్తరగోళమునందు - సూర్యమందోచ్చమష్టాద్రమోంశాభవేత్ - అనిమి
థునరాశిపదునెనిమిదియంశలమీదసూర్యునిమందోచ్చమౌచున్నది - అపుడుసూర్యుడుమిక్కిలి
హెడవునబోవుచునుంచున్నాడు గనుకకక్ష్యగొప్పమైనందునగతితక్కువగానౌచున్నది - అందువ
లనదినములెక్కువగానౌచున్నవి - ప్రతిదివసము గ్రహములకు గతియోజనముల నియమమునుసి
ద్ధాంతశిరోమణియందుజెప్పబడినది- శ్లోకః

పాదోనగోక్షుధృతిభూమితయోజనానిఖేటా
వ్రజంత్యనుదినంనిజవర్త్మనీమే॥ ౧౮౦౫౮
౩
౪

సమాగతిస్తుయోజనైర్నభస్సదాంసదాభవేత్।
కలాదికల్పనావశాన్మృదుద్రుతాచసాస్మృతా ॥

అనియిట్లన్నియోజనములు నిత్యమున్నన్ని గ్రహములున్ను సమంబుగానేనడుచుచున్నవిగా
నికక్ష్యాలాఘువగౌరవములచేతగతియెక్కువగానున్న తక్కువగానున్నైచున్నది ॥ ఎట్లంటె
సిద్ధాంతశిరోమణియందుజెప్పబడినది - శ్లోకః

కక్ష్యాస్సర్వా అపిదివిషదాంచక్రలిప్తాంకితాస్తా
వృత్తెలఘ్వ్యోలఘునిమహతిస్యుర్మహత్యశ్చలిప్తాః।
తస్మాదేతేశశిజభృగుజాదిత్యభౌమేజ్యమందా
మందాక్రాంతా ఇవశశధరాద్భాంతియాంతః క్రమేణ ॥

అనియివ్విధంబునయున్నది గనుక బొడవునబోవుచునుండగా దిరుగుటదూరమౌచున్నది గ
నుకనడక వేగిరముగా నేరదు - దక్షిణగోళమునందు దీనికివిపరితమైనశీఘ్రోచ్చము గనుకదిన
ములుతక్కువగానౌచున్నవి ॥

ఇట్లుకొంచమెచ్చుతగ్గుగానారునెలలదినరాత్రిళ్లౌచున్నవిగానియారునెలలరాత్రియంత
మ్రుగమనయర్ధరాత్రమువలెచీకటియెందుగానుండదు - ఏలనంటె - మనకుసూర్యుడర్ధరా
త్రసమయంబుననర్ధగోళమనంగా ౧౮౦ అంశలుదానిక్రిందికిబోవుచున్నాడు - మేరుస్థాన
నివాసులకుక్షితిజముక్రింద ౨౪ అంశలకంటెనెక్కువగానెకప్పుడున్నుబోడు - అందులోను
దట ౧౮ అంశలుపోంగారాంగా మనకుసంధ్యాకాలమునుండి మూడుగడియలరాత్రివరకునే
లాగునయుండునోయాలాగునుంచున్నది - వాంటికినావల ౬ అంశలుపోగారాంగా ౧౨ అం

కళభుక్తికాలము కొంచమెక్కువచీకటిగానుంచున్నది - పంద్రెండంశలభుక్తికాలము మూడునెలలకుకొంచమెక్కువౌచున్నది - ఆదినములలోనున్న వారికివ్యవహారబాధలేకయుండుటకై భగవంతుడొకవిద్యుల్లతారూపమైనతారాప్రకాశమును గలగజేసియున్నాడు - దాని ప్రకాశముచేత వారివ్యవహారములు నడుచుచున్నవి - ఈప్రకారము గాభగవంతుని నిరుపాధికోపకారమత్యాశ్చర్యముగానున్నది ||

ఈలాగుననన్నియంశలయందలిదినరాత్రివృద్ధిక్షయములగొంతజూచికొంతగణితముచేత నిర్ణయించిరి - వాటినిక్కడ వ్రాయుచున్నాము - ఈక్రిందవ్రాయగలదినవృద్ధి ప్రకారముగాసూర్యుడుత్తరపరమ క్రాంతియందున్నపుడుత్తరగోళము నందున్న దక్షిణపరమ క్రాంతియందున్నపుడుదక్షిణగోళమునందున్న పరమవృద్ధితెలియదగినది - తక్కినచోట్లనున్న క్రాంతివశముచేత తక్కువమెక్కువలుంచున్నవి గాని యింతకంటెనెక్కువవృద్ధిమెన్నటికిన్నిరాదు - దానిలోపలనేమెక్కువతక్కువలుంచున్నవి - అంశలవిషువత్స్థానమువద్దనుండి దక్షిణోత్తరపార్శ్వములయందుతెలుసుకొనవలెను - విషువత్స్థానమునిరక్షదేశముగనుకనక్కడమక్షాంశలేదు - అక్కడసర్వకాలమున్న దినరాత్రిళ్లుసమముగా - ౩౦ గడియలేయౌచున్నవి - కడమచోట్లనెక్కువతక్కువలౌచున్నవి - ఇదిసూక్ష్మదృష్టితోగణితమునజూచి తెలుసుకొనవలెను ||

అంశలు-కళలు-గడియలు	అంశలు-కళలు-గడియలు	అంశలు-కళలు-గడియలు	
౦ - - ౩౦	౫౪ - ౩౦ - ౪౨½	౬౬ - ౫ - ౫౬¼	
౮ - ౩౪ - ౩౧¼	౫౬ - ౩౮ - ౪౩¾	౬౬ - ౨౧ - ౫౭½	
౧౬ - ౪౪ - ౩౨½	౫౮ - ౨౭ - ౪౫	౬౬ - ౨౯ - ౫౮¾	
౨౪ - ౧౨ - ౩౩¾	౫౯ - ౫౯ - ౪౬¼	౬౬ - ౩౨ - ౬౦	దినములు-ఒకదినము
౩౦ - ౪౮ - ౩౫	౬౧ - ౧౮ - ౪౮¾	౬౭ - ౧౮ - ౦	౩౦ - ౧
౩౬ - ౩౧ - ౩౬¼	౬౩ - ౨౨ - ౫౦	౬౯ - ౩౩ - ౦	౬౦ - ౧
౪౧ - ౨౪ - ౩౭½	౬౪ - ౧౦ - ౫౧¼	౭౩ - ౫ - ౦	౯౦ - ౧
౪౫ - ౩౨ - ౩౮¾	౬౪ - ౫౦ - ౫౨½	౭౭ - ౪౦ - ౦	౧౨౦ - ౧
౪౯ - ౪౨ - ౪౦	౬౫ - ౨౨ - ౫౩¾	౮౨ - ౫౯ - ౦	౧౫౦ - ౧
౫౧ - ౫౯ - ౪౧	౬౫ - ౪౮ - ౫౫	౯౦ - - ౦	౧౮౦ - ౧

ఇదిగాక బ్రహ్మదినమానము మన్వంతరమానముమొదలైనవిసిద్ధాంతమునందు జూచి తెలుసుకొనవలెను ||

ఇంతగావిస్తరించి వ్రాసినఖగోళసిద్ధాంతమునుసంక్షేపముగానున్న జెప్పుచున్నాము. భూమిమీదమొదటజంద్రుడు - అతనిమీదక్రమముగాశుక్రబుధ సూర్యమంగళగ్రహములు - ఆమంగళగ్రహముమీదనుక్రమముగా - వేస్తా - సేరేజ - పల్లాస - జూనో - అనెడి

౪ నూతనగ్రహములు - వాటిమీద ౪ చంద్రులతోగూడిబృహస్పతి - అతనిమీద ౭ చంద్రులతోగూడిశని - ఆశనిలోకమునకుమెకవేష్టనమున్న - దానిమీద ౬ చంద్రులతో గూడిహర్షలున్ను - అతనిమీదబహుదూరమునందునక్షత్రములున్నవి - మనముపృథివిమీదనున్నందునమనదృష్టికినన్ని గ్రహంబులున్నొక్కరాశినుండగానిట్లుగనుపడునని యీక్రమమును వ్రాసితిమి - గానియిందులోనున్న బుధశుక్రులుసూర్యునికిన్నిపృథివికిన్నినడమనుండువారైనావీరొకసమయంబున సూర్యునిమీదికిబోదురు అపుడుపృథివిమీదముందుచంద్రుడతనిమీదసూర్యుడతనిమీద బుధుడు బుధునిమీద శుక్రుడతనిమీదమంగళాది గ్రహంబులుపూర్వోక్తక్రమంబుగానుండురు - గనుక నిదిసార్వకాలికక్రమంబుగాదు ||

ఇంకసార్వకాలికనియతక్రమమును వ్రాయుచున్నాము - ఖగోళమధ్యంబున కేంద్రస్థానమునందుసూర్యుడు - అతనివద్దబుధకక్ష్య - తర్వాతశుక్రకక్ష్యతర్వాతనొక్కచంద్రునితోగూడి పృథివి - తర్వాతమంగళకక్ష్య - తర్వాత - వేస్తా - సేరేజ - పల్లాస - జూనో - తర్వాత ౪ చంద్రులతో బృహస్పతి - తర్వాత ౭ చంద్రులతోశని - తర్వాత ౬ చంద్రులతోహర్షలు - తర్వాతదూరమునందునక్షత్రకక్ష్య - అనెడిదిసార్వకాలికనియతక్రమంబు ||

ఇందులోసూర్యుడెవరిచుట్టున్నుతిరుగడు - ఆత్మప్రదక్షిణముమాత్రముజేయుచున్నాడు - కడమగ్రహంబులున్నుపృథివియున్నాత్మప్రదక్షిణముజేయుచుసూర్యునిజుట్టుదిరుగుచున్నవి - చంద్రుడాత్మప్రదక్షిణముజేయుచుపృథివిజుట్టుదిరుగుచు పృథివివెంబడిసూర్యునిజుట్టు దిరుగుచున్నాడు - ఇట్లు భ్రమించుటచేతనేకళావృద్ధిక్షయములున్ను గ్రహణములున్ను గలుగుచున్నవి - కడమబృహస్పతిమొదలైనగ్రహములచంద్రులునీచంద్రునివలెనే తమతమలోకములజుట్టితిరుగుచున్నారు - వారికిన్నికళావృద్ధిక్షయములున్ను గ్రహణాదులుంగలుగుచున్నవి గాని సూక్ష్మంబులు గావునదుర్భిణిలేక తెలియనలవిగాదు - నక్షత్రములుసూర్యునివలెనచలములైయున్నవి - గ్రహణకారణముసూర్యునకుచంద్రుడుచంద్రునికిభూఛాయ గాని రాహువు కారణముగాదు - రాహువనంగాక్రాంతిమండలచంద్రవిమండలసంపాతముగాని గ్రహముకాదు - ఆసంపాతములురెండుగనుక రాహువు కేతువని రెండుపేళ్లుపెట్టిరి - చంద్రమండలమునందు పితృలోకమును వ్రాసిరి - దానినిర్ణయముచేయనలవిగాదు - సుమేరుస్థానవాసులకుత్తరక్రాంతిదినము - దక్షిణక్రాంతిరాత్రి కుమేరుస్థానవాసులకు రాత్రిపగళ్లువీటికివిపరీతములు - తక్కినయంశలదినవృద్ధులువ్రాయబడినవి - ఇట్లుఖగోళసిద్ధాంతమును యథామతిచేసితిమి - శుభంభవతు ||

అథ ఉద్గ్రంథః|

ఆమ్యామిరుభాస్కరాచార్యులమతమున్ను సాహేబుజనులమతమునుబట్టి భూగోళఖగోళసిద్ధాంతమునుజేసి భాగవతమునకు బాధదెచ్చుచున్నారు - అందుకు - వ్యాసోనారాయణస్సాక్షాత్ - అనివ్యాసులు నారాయణుడేననుచున్నారు - అతడుద్వాపరమునందు భాగవతమునుజేసె

మ-భాస్కరాచార్యాదులు కలియుగములో నివారాధునికులు - వీరిమతము నవలంబించిభాగవతము నసత్యమనుచున్న మీా పలుకును మే మెట్లునమ్మవలెననుచున్నారా - దీనికిను త్తరము గ్రంథారంభమునందే నూతనగ్రంథము విశేషముగనుకనదే సత్యమనినమ్మవలెనని చెప్పితిమి - అయినా అది మీాకుసంమతము గాని పక్షమునందుప్రాచీనగ్రంథములనున్నతదుక్తులనున్నజూపుచున్నాము॥

సర్వయుగములకు నాదికృతయుగముగదా - ఆయుగమునందుబుట్టినవి బ్రహ్మసిద్ధాంతసూర్యసిద్ధాంతములు - ఆరెంటినినమ్ముదురుగదా - వాంటియందు జెప్పినమాటలనే యుదాహరింపుచున్నాము॥

సూర్యసిద్ధాంతే - శ్లోకః

అల్పావశిష్టేతుకృతేమయోనామ మహాసురః।
రహస్యంపరమంగుహ్యంజిజ్ఞాసుర్జ్ఞానముత్తమం॥
వేదాంగమగ్ర్యమఖిలంజ్యోతిషాంగతికారణం।
ఆరాధయన్వివస్వంతంతపస్తేపేసుదుస్తరమితి॥

బ్రహ్మసిద్ధాంతే

ధ్యానయోగసమారూఢంబ్రహ్మాణంత్రిజగద్గురుం।
అభివాద్యసుఖాసీనం నారదఃపర్యపృచ్ఛత॥
దేవదేవజగన్నాథ సర్వజ్ఞకమలాసన।
జ్యోతిషాంచరితంజ్ఞానం బ్రూహికాలాక్రమంమహాతే॥

అనియిట్లుప్రశ్నజేయగావినిబ్రహ్మదేవుండు నారదునకుజెప్పుచున్నాడు - శ్లోకము।

కపిత్థాకారభూగోళమధ్యగోమేరుపర్వతః।
నానారత్నమయోహైమ ఉభయత్రవినిర్గతః॥

అనియిట్లుభూగోళముకపిత్థాకారమనగా వెలగపండుపగిదిగానున్నది యని చెప్పుచుమండగాకమలపత్రమువలెనున్నదియను పలుకునెట్లునమ్మవలెను॥

సూర్యసిద్ధాంతేగోళే - శ్లోకః

మధ్యేసమంతాదండస్యభూగోళోవ్యోమ్నితిష్ఠతి।
బిభ్రాణఃపరమాంశక్తింబ్రహ్మణోధారణాత్మికాం॥

అనియిట్లుభూగోళము వ్యోమ్నియనగా నాకాశమునందునున్నదియని చెప్పుచునుండగా శేషునిమీాదనున్నదియను మాటనెట్లునమ్మవలెను॥

సూర్యసిద్ధాంతమునందు భూపరిధిగణితము - శ్లోకము

యోజనానిశతాన్యష్టౌభూకర్ణోద్విగుణానిచ।
తద్వర్గతోదశగుణాత్పదంభూపరిధిర్భవేత్॥

అనియివ్విధంబున గణితముచేత భూపరిధియోజనములు ౫౦౫౯ అవుచున్నవి - ఇట్లుండ

గాపంచాశత్కోటి యోజనములన్న మాటయెట్లుసత్యమౌను - ఇందులో భూవ్యాసమునుసుఖార్థముగా ౧౬౦౦ యోజనములు గాగ్రహించిరిగనుక పరిధియోజనములు కొంచమెక్కువలైనవి-భాస్కరాచార్యులు సూక్ష్మమునుబట్టివ్యాసమును ౧౫౮౧ యోజనములు గాగ్రహించిరి గనుక పరిధి ౪౯౬౭ యోజనములాయను - ఇవిసూక్ష్మమునుబట్టివచ్చినవిగనుక సత్యములు - ఇంకక్షీరాదిసముద్రములనీ సిద్ధాంతములయందువ్రాయలేదు - ఒకక్షారసముద్రమునేవ్రాసిరి - అదియెట్లంటే॥

బ్రహ్మసిద్ధాంతే - శ్లోకః

జ్యాపిండమధ్యపరిధిక్రమేణలవణార్ణవః।
మేఖలేవస్థితోధాత్ర్యా దేవాసురవిభాగకృత్॥
యోజనానాంశతంత్రింశద్యుతంతస్యాపివిస్తరః।

అనియిట్లుండగా సముద్రములకుయోజనముల వెడల్పుగలదియన్నమాటయెట్లుసత్యమనవలెను-ఇకనుఖగోళవిషయమునందుజెప్పబడినగ్రహకక్ష్యావ్యత్యయము॥ సూర్యసిద్ధాంతే-శ్లోకః

బ్రహ్మాండమధ్యపరిధిర్వ్యోమకక్ష్యాభిధీయతే।
తన్మధ్యేభ్రమణంభానాంతదధోధఃక్రమాదథ॥
మందామరేజ్యభూపుత్రసూర్యశుక్రేందుజేందవః।
పరిభ్రమంత్యధోధస్థాస్సిద్ధవిద్యాధరాఘనాః॥

అనియిట్లుండగా సూర్యునిమీాదచంద్రుడున్నాడని యెట్లననవలెను - ఈలాగునున్నందున భాగవతమేమసత్యమనవచ్చుననుచున్నారా - అనగూడదు - భక్త్యాభాగవతంజ్ఞేయంనవ్యుత్పత్త్యానటీకయా - అనియున్నందుననది బహుగహనార్థము - ఇదిగాక భాగవతమునందేముందుకాగలకలియుగ రాజులనుకలిధర్మములనుజెప్పిరి - ఎట్లంటే॥ ద్వాదశస్కంధేప్రథమాధ్యాయే - శ్లోకాః

తతోష్టౌయవనాభావ్యాశ్చతుర్దశతురుష్కకాః।
భూయోదశగురండాశ్చమౌనా ఏకాదశైవతు॥
ఏతేభోక్ష్యంతిపృథివీందశవర్షశతానిచ।
దశాధికాంచనవతింమౌనా ఏకాదశక్షితిం॥
భోక్ష్యంత్యబ్దశతాన్యంగత్రీణితైస్సంస్థితేతతః।
కలికలాయాంనృపతయోభూతనందోథవంగిరిః॥

అని యిట్లుజెప్పబడినకలిరాజులలో యవనులుతురుష్కులుగతించిరి - కలికలానగరమునందలిగురండరాజులుసాంప్రతమున్నారు - మౌనులుముందు గాగలరు - కలిధర్మముద్వితీయాధ్యాయమునందు॥

శ్లోకః

పాషండప్రచురేధర్మేదస్యుప్రాయేషురాజను।
చౌర్యానృతవృథాహింసానానావృత్తిషువైనృషు॥

శూద్రప్రాయేషు వర్ణేషు ఛాగప్రాయేషు ధేనుషు ।
గృహప్రాయేష్వాశ్రమేషు యౌనప్రాయేషు బంధుషు ॥

తథాచ

సౌరాష్ట్రావంత్యాభీరాశ్చశూద్రా అర్బుదమాళవాః ।
వ్రాత్యాద్విజాభవిష్యంతిశూద్రప్రాయాజనాధిపాః ॥
యర్హ్యాలయేష్వపిసతాంనహరేఃకథాస్స్యుః
పాషండినోద్విజజనావృషలానృదేవాః ॥
స్వాహాస్వధావషడితిస్మగిరోనయత్ర
శాస్తాభవిష్యతికలేర్భగవాన్యుగాంతే ॥

అనియీలాగుజెప్పబడినకలిధర్మములలో నెక్కొకటి ప్రత్యక్షము గా నగుపడుచునుండగానా భాగవత మసత్యమని యేలాగుజెప్పవచ్చును - అయితే భూగోళఖగోళవిచారమునుమాత్రము గణితప్రకారము గాచక్కగా వ్రాయలేదు - శ్రావ్యమనోభిరామముగావర్ణించిరి - లేనిది యేలవర్ణించిరంటె - నిరంకుశాః కవయః - అనియున్నదిగనుక - ఇది గాక సామాన్యకవిలక్షణముశిరోమణిలో వ్రాసిరి - ఎట్లంటె ॥ ఆర్యావృత్తము

గణయంతినాపశబ్దంనవృత్తభంగంక్షయం నచార్థస్య ।
రసికత్వేనాకులితావేశ్యాపతయఃకుకవయశ్చ ॥ అని

వ్యాసశుకు లిటువంటివా రామంటె - కారు - వారుబహుజ్ఞులుగణితము నేరరని యెంచగూడదు - అయితె శ్రవణమనోహరము గా వ్రాసుటకు నేమికారణమనను - ఈలాగునయనితోచుచున్నది - పరీక్షిన్మహారాజు రాజ్యము జేయుచునుండగా మరిన్ని ద్వీపములనురాజ్యములనున్ను గెలువవలెనని ప్రశ్న జేసియుండెనా గణితమార్గముగా యథార్థము నే చెప్పుదురు - అటు గాక యతడు ప్రాయోపవిష్టుడై ప్రశ్నజేసెను - ఎందునిమిత్తమంటె - పరీక్షితే - గద్యం ॥

భగవతోగుణమయేస్థూలరూప ఆవేశితంమనోహ్యగుణేపిసూక్ష్మతమ ఆత్మజ్యోతిషిపరే బ్రహ్మణిభగవతివాసుదేవాఖ్యేక్షమమావేశితుంతదు హైతద్గురోర్హస్యనువర్ణయితుమితి ॥

అని యివ్విధంబునభగవద్ధ్యాననిమిత్తము ప్రశ్న జేసెనుగనుక నతనికి నాశ్చర్యముతోచిభగవంతునియందుచిత్తముంచవలెననివిచిత్రముగావర్ణించి చెప్పిరి - శ్రీశుకః - గద్యం ॥

నవై మహారాజభగవతో మాయాగుణవిభూతేః కాష్ఠాంమనసావచసా వాధిగంతుమలంవి బుధాయు షాపిపురుష స్తస్మాత్ప్రాధాన్యేనైవ భూగోళకవిశేషంనామరూపమానలక్షణతో వ్యాఖ్యాస్యామ ఇతి ॥

అనియిట్లుశుకస్వామే భగవదైశ్వర్యముమనస్సు చేతనైనా దేవాయుష్యము చేతనైనా తెలి

యనలవి గాదనిస్పష్టముగాజెప్పిరి - వారేయీచొప్పునజెప్పగానస్మదాదిపామరులకు నేమి తెలుసును - భగవన్మహిమశుకాదులకునెట్లుదెలియదో యాలాగునమనకుశుకాదులమహత్వ మున్నభిప్రాయముందెలియనలవి గాదు - ఇట్లుండగాభగవన్మహత్వమత్యంతదూరమునవలెను - అయితె నిట్లుదెలియకయుండగానూరకయుండవలెనందురు - అయినాపూర్వగ్రంథోక్తియాధునికగ్రంథోక్తివిచారించినిర్ణయమును జేయవలెననిపూర్వులయాజ్ఞయున్నది - ఎట్లంటె ॥ బ్రహ్మసిద్ధాంతె

ధ్యానగ్రహోపదేశాద్బీజంజ్ఞాత్వాసుదైవజ్ఞైః ।
తత్సంస్కృతగ్రహేభ్యఃకర్తవ్యౌనిర్ణయాదేశౌ ॥

అనియిట్లున్నందునయథామతినిర్ణయమునుమాత్రమే వ్రాసితిమి - ఆదేశమనంగాఫలగ్రంథముదాని వ్రాయలేదు - వ్రాయకబోవుటకు గారణమునుముందు దెలుపుదుము ॥

అయ్యానూతనగ్రంథమును జేయుమనిపూర్వులేయాజ్ఞయిచ్చిరని చెప్పుచున్నారు - అట్లైతెవారుతాముచేసినగ్రంథములుసత్యములుగావనిగదానూతనగ్రంథమునకునాజ్ఞయిచ్చియుండవలెననుచున్నారా - వారియభిప్రాయమిది గాదు - మరియేమియంటె ॥ వసిష్ఠసిద్ధాంతె - శ్లోకః

ఇత్థంమాండవ్యసంక్షేపాదుక్తంశాస్త్రంమయోత్తమం ।
విప్రస్తీరవిచంద్రాద్యైర్భవిష్యతియుగేయుగే ॥ విప్రస్తిః -
విస్రంసనం - శిథిలత్వమితియావతే ॥

అనియీలాగునకాలక్రమముచేతగతివశమున గణితములోనంతరముపడుచున్నదిగనుక కాలాంతరమునందు నూతన గ్రంథమునుజేయవలెనని యాజ్ఞయిచ్చిరియని వారితాత్పర్యము అయితెదానినిమిత్తము వ్రాసితిరి యదిసరేకానియథామతి వ్రాసితిమియనుచున్నారు - శ్లోకమునందుబీజంజ్ఞాత్వా అని వ్రాసిరిగనుకనాచార్యులవలె తెలిసిగదా వ్రాయవలెనంటిరా - చెప్పుచున్నాము ॥

పుష్పదంతశ్లోకము

మహిమ్నఃపారంతేపరమవిదుషోయద్యసదృశీ
స్తుతిర్బ్రహ్మాదీనామపితదవసన్నాస్త్వయిగిరః ।
అథావాచ్యస్సర్వస్స్వమతిపరిణామావధిగృణ
న్మమాప్యేషస్తోత్రేహరనిరపవాదఃపరికరః ॥

ఇందులోనిచొప్పున యభిప్రాయము - భగవన్మహిమయపారమైనది - ఎవరికిన్నిసంపూర్ణముగాదెలియదు - అయినాయూరకనుండరాదు - నభఃపతంత్యాత్మసమంపతత్రిణః - అనే న్యాయముచేత తనబుద్ధినడిచినంత వ్రాయవలెనని యున్నదిగనుక యథామతి వ్రాసితిమి - ఇదిసత్యమేకాని యిట్లైనదేశిస్తోత్రారంభవిషయమైనప్రార్థన వ్రాసినారు - మీరైతెపురాణమతమునుసిద్ధాంతమతమునుసాహేబుల మతమునున్నీ మూటినిధ్యానమునకుదెచ్చి వాస్తవార్థము వ్రాయుచున్నామనిజెప్పితిరిగనుక నిదియెట్లుసంభవించుననుచున్నారా - పుష్పదంతః శ్లోకః

ధ్రువంకశ్చిత్సర్వం సకలమపరస్త్వధ్రువమిదం
పరో ధ్రౌవ్యాధ్రౌవ్యే జగతి గదతి వ్యస్తవిషయే।
సమస్తేప్యేతస్మిన్పురమథన తైర్విస్మిత ఇవ
స్తువన్జిహ్రేమిత్వాం నఖలు నను ధృష్టా ముఖరతా॥

దీనియర్థము మహిమ్నాఖ్య స్తుతిభాష్యమునందు విస్తారముగా జూడవచ్చును - అభిప్రాయమును వ్రాయుచున్నాను - ఓ త్రిపురమథన సాంబ వ్యస్తవిషయమ్మైన యీజగత్తు యందు మీమాంసకులు సర్వమున్ను ప్రవాహరూపముగా శాశ్వతమేననుచున్నారు. వేదాంతులు బ్రహ్మ సత్యంజగన్మిథ్యా - యద్దృశ్యం తన్నాశ్యం - అని సర్వమున్న శాశ్వతమనుచున్నారు - నైయాయికులు పరమాణ్వాదికారణ రూపముచేత సత్యము ఘటాది కార్యరూపముచేతమిథ్యయనుచున్నారు - ఈమూడుమతముల చేతనున్ను విస్మితునివలెనేను నిన్ను స్తోత్రము జేయుచుసిగ్గుపడను - అహో వాచాలత్వము బహుధృష్టముగదా - అనియిట్లున్నదిగనుక నేనున్ను - మహాజనోయేనగతస్స పంథాః - అనిలజ్జించను - సూక్తాసూక్తములు క్షమించవలెను ॥

సృష్టికాలవిచారము

అయ్యా మీరు కృతయుగమునందుబుట్టిన బ్రహ్మసిద్ధాంత సూర్యసిద్ధాంతములని సృష్టికలిగి యనేకలక్షసంవత్సరములైనవియని చెప్పితిరి - అయినాను మన హిందుజనులను చీనుదేశస్థులను విడిచి కడమవనులు చూణులుమొదలైనవారందరున్ను సృష్టికలిగి ౬౦౦౦ సంవత్సరములేనైనవియని చెప్పుచున్నారు - బహుమంది యిట్లనగా మీరు జెప్పినమాటమేమెట్లు నమ్మవలెననుచున్నారా చెప్పుచున్నాము - వారందరున్ను తవారీఖు అనంగా పూర్వకాలపురాజుల వృత్తాంతము అదియెన్నిదినములనుండియగుపడుచున్నదో అన్నిదినములే సృష్టికిన్ని సృష్టిసంవత్సరములను కొంచముగా జెప్పుచున్నారు - ఇంతేకాని దీనికి వేరే మూలముకనుపించలేదు - మనశాస్త్రప్రకారముగా సృష్టిగలిగి బహుదినములాయెను - ఇదే సత్యము - యథాగీతాయాం॥

సహస్రయుగపర్యంతమహర్యద్బ్రహ్మణోవిదుః।
రాత్రింయుగసహస్రాంతాం తేహోరాత్రవిదోజనాః॥

సూర్యసిద్ధాంతే ప్రథమాధ్యాయే

ఆయుషోర్ధంగతంతస్య శేషాత్కల్పోయమాదిమః।
కల్పాదస్మాచ్చ మనవః షడ్వ్యతీతాస్ససంధయః॥
వైవస్వతస్యచ మనోర్యుగానాం త్రిఘనోగతః॥
అష్టావింశాద్యుగాదస్మాద్యాతమేతత్కృతంయుగం॥
అతఃకాలం ప్రసంఖ్యాయ సంఖ్యామేకత్ర పిండయేదితి॥

శిరోమణౌ ప్రథమాధ్యాయే

యాతాష్షణ్మనవోయుగానిభమితాన్యన్యద్యుగాంఘ్రిత్రయం
నందాద్రీందుగుణాస్తథాశకనృపస్యాంతే కలేర్వత్సరాః॥
గోద్రీంద్వద్రికృతాంకదస్రనగగోచంద్రాశ్శకాబ్దాన్వితా
స్సర్వే సంకలితాఃపితామహదినేస్యుర్వర్తమానే గతా ఇతి ॥

ఇట్లున్నదిగనుకనిందువలననే గ్రంథముల ప్రాచీననవీనత్వములున్ను సృష్టికాలమున్ను దెలియుచున్నది - వారుమనగ్రంథములజూచియందులోనయనాంశగణితము చేతనున్ను స్వల్పదినములేమైనవియనినిర్ణయించుచున్నారు - అయినా అయనాంశచక్రము పూర్వపశ్చిమముగానడుచుచున్నేయున్నది - అందువలననయనాంశలున్నెచ్చుతగ్గగానౌచున్నేయున్నది॥ సూర్యసిద్ధాంతే - శ్లో

చక్రం ప్రాక్చలితంహీనేఛాయార్కాత్కరణాగతే।
అంతరాంశైఃపరావృత్య పశ్చాచ్ఛేషైస్తథాధికే ॥

అనియిట్లుముందరికి వెనకకు ౨౭ అంశలపర్యంతముతిరుగుచున్నన్నది గనుక నిదియిన్నివరుసలుదిరిగినదియని నిర్ణయమునెట్లు సేతురు - ఈ అయనాంశకొందరు ౨౪ అంశలపర్యంతమే వెనకకుముందుకునడుచుచున్నది యనియనుచున్నారు - దీనికిగారణమేమియన్నను - అయనాంశయనగా విషువద్వృత్తము క్రాంతిమండలమువీటిసంపాతము - అదిసంవత్సరము లోపల సూక్ష్మగణితముచేత ౫౯ వికళలునడుచుచున్నుంచున్నది - ఈగణితముచేత ౨౭ అంశలునడుచుననుచున్నారు - స్థూలమానముచేత సంవత్సరములోపలనొక్కొక్క కళపట్టి ౨౪ అంశలే నడుచుచున్నదియనుచున్నారు ఇందులో సూక్ష్మమే సత్యము - అదియిపుడు పశ్చిమముగానడుచుచున్నది - సంవత్సరమునకు ౧ కళగణితముచేతనిపుడుశకము ౧౭౪౫ సంవత్సరమునందు అయనాంశ ౨౧ ౪౪ ఉన్నది - సాహేబుజనులు ఈచక్రగతియెల్లపుడు పశ్చిమముగానేయుంచున్నది వెనకకుదిరగదనుచున్నారు - అట్లైనా యిన్ని చక్రభోగములైనవియనియెట్లు తెలుసును - అందువలన సృష్టిబహుకాలమునుండియున్నదియనుటసత్యమే ॥

రెండవహేతువు - శ్రీభగవంతుడు ఆదమహవా అనంగా బ్రహ్మయున్ను సరస్వతిన్ని వీరిద్దరినిముందుగాబుట్టించెననియనుచున్నారు - ఇదిసత్యమేగదా - వారికే బహుసంవత్సరములుగతించెను - ఇదిగాకనిటువంటి బ్రహ్మలెందరో గతించిరియని భాస్కరాచార్యులు చెప్పిరి ॥ శ్లోకః

శతాయుష్శతానంద ఏవం ప్రదిష్టస్తదాయుర్మహాకల్పఇత్యుక్తమాద్యైః।
యతోనాదిమాన్ఏష కాలస్తతోహంన వేద్మ్యత్ర పద్మోద్భవాయే గతాస్తాన్ ॥

అనియిట్లుకాలరూపియైన భగవంతుడనాదియనియందరిశాస్త్రములయందునున్నదిగనుక భగవంతునికి సృష్టిజేయనేరుపు ౬౦౦౦ సంవత్సరముల క్రిందనే కలిగెనని చెప్పగూడదు. అతడు సర్వజ్ఞుడు - కావున సృష్టిబహుకాలమునాటిదియనుటకు సంశయము కించిత్తైనా లేదు॥

ఇవ్విధంబున సృష్టి బహుకాలమునాటిదియనుటకు ననేక ప్రమాణంబులుండగా వీరు స్వల్పదినము
లైనవియనుటకు నేమి కారణమన్నను-వీరికి లిపి వ్రాయ నేర్పుట మొదలుకొని చాతుర్యముగలగ సాగె
ను - అదిమారు వేలయేండ్లై యుండును - అంతకుమును పులిపే వ్రాయరాకయుండగా తవారీఖు
లెట్లు వ్రాతురుగనుక నెప్పటినుండి వ్రాయ నేర్చిరో అప్పటినుండ్డే సృష్టియని యిటీవలివారు నిర్ణ
యించియుందురని తోచుచున్నది - ఇదియునుంగాక విద్యను హిందుజనుల ప్రాచీన శాస్త్ర గ్రంథ
ములనుండి అరబులు గ్రహించిరి - అక్కడనుండి యూణులు గ్రహించిరి - ఇట్లు పరంపరాసంబం
ధముచేత నంతట విద్య ప్రసరించెను - దానిమీద వారు మరిన్ని పరిశ్రమజేసి సూక్ష్మయుక్తులగని
పట్టిరిగనుక నేవారున్ను హిందుజనులలో పూజితులైరి ॥ ఎట్లంటె - శ్లోకః

మ్లేఛ్ఛాహియవనాస్తేషు సమ్యక్ఛాస్త్రమిదంస్థితం।
ఋషివత్తేపి పూజ్యంతే కింపునర్దైవవిద్ద్విజః ॥ ఇతి ॥

ఏతత్పూర్వము - ననీచోయవనాత్పరః - అని యుండగానున్న భగవత్కృపయిట్లున్నది॥ శ్లోకః

అయముత్తమోయమధమో జాత్యారూపేణసంపదావయసా।
శ్లాఘ్యోశ్లాఘ్యో వేత్థంన వేత్తి భగవాననుగ్రహావసరే ॥

అనియీలాగున భగవత్కృప ప్రాప్తమాయనా యెంతబుద్ధిహీనుడైనా సర్వసమృద్ధిగల
వాడౌచున్నాడు ॥ శ్లోకా

మూకంకరోతి వాచాలం పంగుంలంఘయతే గిరిం।
యత్కృపాతమహం వందే పరమానందమద్వయం ॥
తేకౌపీనధరాస్తఏవసకలంధాత్రీఫలంభుంజతే
తేషాంద్వారినదంతివాజినికరాస్తైరేవలబ్ధాఃక్షితిః।
తైరేవం సమలంకృతం నిజకులంకింవాబహుబ్రూమహే
యేదృష్టాః పరమేశ్వరేణ భవతాతుష్టేనరుష్టేనవా ॥
అస్యార్థద్వయంబుద్ధిమద్భిర్బుద్ధమేవ ॥

ఈలాగున జేయుచున్నాడని భగవంతునియందు వైషమ్యదోషారోపణము చేయతగదు ॥
ఎందుకంటె - శ్లోకా

లాలనేతాడనేమాతుర్నాకారుణ్యంయథార్భకే।
తద్వదేవమహేశస్య నియంతుర్గుణదోషయోః ॥
అపామార్గవదేవాయం దేహినాంభగవాన్నవేతే।
సుఖాయసత్పథజుషాందుఃఖాయోన్మార్గవర్తినాం ॥

అనియీచొప్పుననున్నది గనుక కుమారుడు తల్లిదండ్రులకు వెరచియెటువలె నడుచునో
యెటువలె భగవంతునికి వెరచి సత్యముమీద దృష్టియుంచియతనికృపగలుగునట్టుగా నడువవలెను ॥

[illegible] SCRIPTS LIBRARY, MADRAS

ఇంకనొకతత్వముగలదు - ఎట్లంటె. ఈహిందుస్థానదేశమునందు సరస్వతిగలిగి బహుసం
వత్సరములాయెగనుక సాంప్రతము వృద్ధత్వమును బొందినది - అందువలన దీనిమీద నెవ్వరున్ను
బహుప్రీతి జేయరు-ఇతర దేశములయందు నాధునికమౌటచేత తారుణ్యమును బొంది యున్నది-అం
దువలన నందరికిన్ని ప్రీతి చాలాగానున్నది ॥ యథా గ్రంథోపసంహారే భాస్కరః శ్లోకః

రసగుణపూర్ణమహీ ౧౦౩౬ శకనృపసమయే ౽భవన్మమోత్పత్తిః ॥
రసగుణ ౩౬ వర్షేణమయాసిద్ధాంతశిరోమణీరచిత ఇతి ॥ ౧౦౭౨

ఇట్లు భాస్కరాచార్యులు బుట్టేదగ్గిర నేడునూరేండ్లాయెను - బ్రంహ్మసిద్ధాంత సూర్యసిద్ధాంత
ములైతెయు గాంతరమునందు బుట్టినవే - గనుక నిట్లు హిందుస్థానమునందు సరస్వతిగలిగి బహుసం
వత్సరములాయెను - విలాయితులో ౨౦౦౦ ఏడ్లక్రిందట గాలిలియోసాహేబు భూగోళవిషయ
మై యథార్థభాషణము జేయగా నది తెలుసుకొనలేక కైదుజేసిరి - ఈవృత్తాంతము నుక్రిందట
వ్రాసితిమి - ఇన్నూరేండ్లక్రిందట నేయీచొప్పుననుండగా నారువేలేండ్లక్రిందట కేవలబుద్ధి
హీనులుగానేయుందురు-అయినా తరువాతవారియందు భగవత్కృపగలిగియుండుటయున్న సత్యమే

ఏలనంటె - భాస్కరః - శ్లోకః

దివ్యంజ్ఞానమతీంద్రియంయదృషిభిర్బ్రాగంహ్మ్యంవసిష్ఠాదిభిః
పారంపర్యవశాద్రహస్యమవనింనీతంప్రకాశ్యంతతః।
నైతద్ద్వేషికృతఘ్నదుర్జనదురాచారాచిరావాసినాం
స్యాదాయుస్సుకృతక్షయోమునికృతాంసీమామిమాముల్లఘ్నతః॥

అనియిట్లున్నదిగనుక నిటువంటి రహస్యజ్ఞానము వీరికి సులభమైనందున వీరియందు భగవ
త్కృపయుండుటకు సంశయము కించిత్తైనా లేదు ॥

అయ్యామీరింత విస్తారముగా వ్రాసితిరి దీనికి ఫలమేమియనుచున్నారా - ముఖ్యఫలము
భగవంతునియందు చిత్తము నిలుపుటయని మొదటనే చెప్పితిమి - ఇంతటమీకు సమాధానము కాక
పోయెనా వినుడు చెప్పుచున్నాము ॥ సూర్యసిద్ధాంతే - శ్లోకా

ఏతత్తేసర్వమాఖ్యాతంరహస్యంపరమాద్భుతం।
బ్రాంహ్మ్యమేతత్పరంజ్ఞానంసర్వపాపప్రణాశనం॥
దివ్యంచఋక్షగ్రహాణాందర్శనజ్ఞానముత్తమం।
విజ్ఞాయార్కాదిలోకేషుస్థానంప్రాప్నోతిశాశ్వతమితి॥
బ్రంహ్మసిద్ధాంతే ఏతద్విశ్వస్థితిజ్ఞానంసర్వపాపప్రణాశనమితి॥
సిద్ధాంతశిరోమణౌ వేదచక్షుఃకిలేదంస్మృతంజ్యౌతిషమిత్యాది॥

అయితే మీరు తెలుసుకొంటిరిగనుక మీకీఫలముగలుగవచ్చుగాని యొకరికి దెలుపుటకై యిం
తపరిశ్రమనేల చేయవలెనంటె - మహాభారతే అనుస్మృతౌ - శ్లోకాః

ఇష్టంచ త్తంతపోధీతం వ్రతానినియమాశ్చయే।
సర్వమేతద్వినాశాయ జ్ఞానస్యాంతోనవిద్యతే॥
తస్మాత్ప్రదేయం సాధుభ్యస్సర్వసత్వాభయంకరం।
దానాదీన్యంతవంతీహ మ్యగ్క్తైనంతమశ్నుతే॥
మోదద్వాభ్యగవజ్జ్ఞా నందద్యాద్ధర్మోపదేశనం।
కృత్స్నాంవాపృథివీందద్యాత్తత్తుల్యంనకదాచనేతి॥

ఇట్లున్నదిగనుక నందరికిన్ని తెలియవలెననియథామతిగా నీగ్రంథమును వ్రాసితిమి గనుక పెద్దలైనవారు కృపజేసిచూచి తక్కినవారికి తెలియజేయవలెను - అయ్యామీరిట్లు ఫలమును వ్రాసితిరి యీఫలముండు గానిచూడాణాదులు జాతకము తాజకము ముహూర్తాది గణితగ్రంథోక్త ఫలము ఇవి మొదలు సత్యములు గావనుచున్నారేమంటిరా దీనికినుత్తరమును జ్యోతిషికులుజెప్పుచు న్నారు -

శ్లోకా

జ్యోతిశ్శాస్త్రఫలంపురాణగణకైరాదేశ ఇత్యుచ్యతే
నూనంలగ్నబలాశ్రితఃపునరయంతత్స్పష్టఖేటాశ్రయం।
తేగోళాశ్రయిణోంతరేణగణితంగోళోపనజ్ఞాయతే
తస్మాద్యోగణితంనవేత్తిసకథంగోళాదికంజ్ఞాస్యతి॥

మోవేదవేదవదనంసదనంహిసమ్యగ్బ్రాహ్మ్యస్సవేదమపివేదకిమన్యశాస్త్రం।
తస్మాదతః ప్రథమమేతదధీత్య ధీమాంచ్ఛాస్త్రాంతరస్యభవతి శ్రవణేధికారీతి॥

ఇట్లుఫలనిమిత్తమేలగ్నము కావలెను - దానిగ్రహములబలమును జూచుటకై గ్రహములుస్పష్టములు గావలెను - గ్రహస్థానములు దెలియుటకై ఖగోళము దెలియవలెను - ఇవియన్నియు దెలియుటకై మొదటవ్యాకరణముజదువవలయు - అనియీచొప్పునగొలుసల్లినట్లు చెప్పుట యంతయు ఫలనిమిత్తమే - తమకిష్టానిష్టఫలముతోపనిలేకయుండెనేనియే గ్రహమెక్కడనున్నా ప్రయోజనమే లేదుగనుకగణిత ప్రవృత్తేలేకపోవును - ఫలమదృష్టము అధికముబడదుగనుకనది సత్యమనియెట్లనవలెనంటే॥ విశ్వావసుః - శ్లోకః

పుష్టిప్రాసాకుముదసుహృదః పుష్పవంతోపరాగ
శుక్రాదీనాముదయవిలయావిత్యమీ సర్వదృష్టాః।
ఆవిష్కుర్వంత్యఖిలవచసేష్వత్రకుంభీపులాక
న్యాయాజ్జ్యోతిర్గమగతివిదాంనిశ్చితంమానభావం॥

ఈలాగునకుంభీపులాకన్యాయ మనంగా కుండెడన్నములో నొక్కమెతుకుపట్టిచూచి యంతయునుడికెనని యెరుగుట - దానివలన గ్రహణాది ప్రత్యక్షగణితమునుబట్టిఫలమున్ను సత్యమేననినమ్మవలెను - ఇట్లుండగానున్న ఫలమసత్యమనుటకుమూలము ఫలవ్యభిచారము అనగా చె

ప్పినట్టంతయు గాకపోవుటమనుచున్నారు - అందుకునీశ్వరేచ్ఛలేకయేమికానేరదు గానిశాస్త్రము మనమ్మినడువవలెననిభగవదాజ్ఞయున్నది॥ యథా - గీతాయాం - శ్లోకః

తస్మాచ్ఛాస్త్రం ప్రమాణం తే కార్యాకార్యవ్యవస్థితౌ
జ్ఞాత్వాశాస్త్రవిధానోక్తంకర్మకర్తుమిహార్హసీతి॥

ఇదియునుంగాక - వైద్యశాస్త్రమునందునీరోగమునకునీమందనివ్రాసిరి - ఆచొప్పునరోగపరీక్షతెలిసిమందిచ్చిరారోగనివృత్తియౌచున్నది - ఇవ్వకపోయిరాకాదు - భోగముసమాప్తమాయనామందుపుచ్చుకొనకనేరోగనివృత్తియౌచున్నది - కొందరుభక్తులుభగవదాజ్ఞమీదభారమునుంచియుందేపుచ్చుకొనరువారికిన్నిరోగనివృత్తియౌచున్నది - ఈప్రకారముగానన్వయవ్యతిరేకములచేతవ్యభిచారముకనుబడినాగానిశాస్త్రమబద్ధమనరాదు॥ కృశానుః - శ్లోకః

నథాతోర్విజ్ఞానంనచపరిచయోవైద్యకథనే
నరోగాణాంతత్వావగతిరపినోవస్తుగుణధీః।
తథాప్యేతేవైద్యాఇతితరళయంతోజడజనా
నసూన్మృత్యోర్భృత్యాఇవవసుహరంతేగదజుషాం॥

ఇందులోనాడీజ్ఞానముకష్టముగనుకనది తెలియకచికిత్సజేసుటవలననీచొప్పున నౌచున్నది - జ్యోతిషమునందున్నకాలజ్ఞానముసూక్ష్మముగనుకనది తెలియకచెప్పినాఫలముసత్యముగాదు॥ యథాహశ్రీపతిః - శ్లోకః

ప్రభవవిరతిమధ్యజ్ఞానవంధ్యానితాంతంవిదితపరమతత్వామత్రతేయోగినోపి।
తమహమిహనిమిత్తం విశ్వజన్మాప్యయానామభిమతమభివందేభగ్రహైఃకాలమీశమితి॥

ఇట్లున్నదిగనుక సూక్ష్మకాలము దెలియకమనస్సుకుదోచినట్టు చెప్పరేని చెప్పినట్టు గాదు - అందువలనపరంపరాగతములున్న బహుశ్రమజనితములున్నైన ఫలగ్రంథములెట్లసత్యములనవలెను - ఇదిగాక - పూర్వగ్రంథకర్తలుగ్రంథములజేసిరియాచొప్పునఫలమునున్ను నిశ్చయము జేసిచూపిరి - గనుకనేగ్రంథములకుప్రచారమున్ను గలిగెను - సాంప్రతములోకులు బుద్ధిహీనులున్ను ఉద్యోగహీనులున్నై చక్కగచదువకనేయుదరపూరణార్థమైతోచినట్టు చెప్పిరేనియెట్లుసత్యమౌను కృశానుః - శ్లోకః

జ్యోతిశ్శాస్త్రమహోదధౌబహుతరోత్సర్గాపవాదాత్మభిః
కల్లోలైర్నిబిడేకణాన్కతిపయానేలబ్ధ్వాకృతార్థాఇవ।
దీర్ఘాయుస్సుతసంపదాదికథనైర్దైవజ్ఞపాశాఇమే
గేహంగేహమనుప్రవిశ్యధనినాంమోహంముహుఃకుర్వతే॥

విలిఖతిసదసద్వాజన్మపత్రంజనానాంఫలతిమదితదానీందర్శయత్యాత్మదాక్ష్యం।
నఫలతియదిలగ్నద్రష్టురేవాహమోహంహరతిధనమిహైవంహంతదైవజ్ఞపాశః॥

అనియిట్లుజ్యౌతిషికులనుచున్నారుగానిదీనికంటె మారకముండుటమేలు - ఇందువలననే
మేముఫలగ్రంథమునుప్రామలేదనితేలమవలెను - వీరందరు - పూర్వగ్రంథకర్తలుగ్రంథముల
జేసిమాచెప్పునఫలమునుజూపిరనిచెప్పితిమేమని - ఈలాగుఫలముయథార్థముగా నడుచున
నినిశ్చయముండెనాజాతకగ్రంథకర్తయైన కేశవదైవజ్ఞుడు గ్రంథములోననుమానము లేకనే
చెప్పును - అలాగునజెప్పలేదు॥ యథాహ కేశవదైవజ్ఞస్వజాతకే - శ్లోకః

జీవేత్త్వాపివిభంగరిష్టజశిశూరిష్టంవినా మ్రియతే
అదోర్బ్యోబ్దశిశుదుస్తరోపిచపరౌకాశ్రైర్యేషు మోప త్రికా।
కార్యా ప్రశ్ననిమిత్తపూర్వశకునైరతుంత్స్వమానంధిమా
హోరాజ్ఞేనసుబుద్ధినాహిబహుశోదర్కస్యకాలోబలీతి॥

ఈలాగుననాయుర్నిర్ణయమేకాకయుండగాతక్కినలక్షణము లేమితెలుసును - తెలిస
నామేమిసార్థక్యము॥ యథాహుః - శ్లోకః

ఆదావాయుఃపరీక్షేతపశ్చాల్లక్షణమాదిశేత్।
ఆయుర్హీననరాణాంతులక్షణైఃకింప్రయోజనమితి॥

ఇవ్విధంబుగాఫలముయథార్థముగాదుగానిదానినమ్ముటవలననర్థముఘటింపుచున్న
ది - ఎట్లంటే - ౧౫ సంవత్సరముల క్రిందటనుజ్జయినీసమీపమునందు కామథా అనేది గ్రామ
మునందున్న జమీందారుడురావు మోతీశింగనెడిరజపుత్తు అనంగాక్షత్రియజాతివాడుతనకుసూ
లనక్షత్రమునందుకుమారుడుపుట్టగానాసమయమునందు మోతీరామనెడిగుజరాతినాగరబ్రాం
హ్మణజ్యౌతిషికుడుండగానతనిజాతకఫలమడిగెను - అతడిష్టకాలమునుసాధించిపితృగండమని చె
ప్పెను॥ ఏలచెప్పెనంటె - శ్లోకా

జ్యేష్ఠాంతేఘటికామ్యుగ్మంమూలాదౌఘటికాద్వయం।
అభుక్తమూలసంజ్ఞంస్యాత్తత్ర జాతంశిశుంత్యజేత్॥
అభుక్తమూలజాతస్యదర్శనంవర్జయేత్పితా।
యదిపశ్యతిచేన్మోహాత్స్రీయతేవత్సరార్థతః॥

అనియీచెప్పుననున్న శాస్త్రమునునమ్మిచెప్పెను - అదివిని మోతీశింగువిచారించెను - కందము

తనకలిమియింద్రభోగము। తనలేమిడిసకలలోకదారిద్ర్యమగున్
తనచావుముగముక్రుంగుట। తానైవలచినదిరంభతథ్యమునుమతీ॥
శ్లోకము - ఆత్మానంసతతంరక్షేద్దారైరపిధనైరపి॥

అనియున్నందునతనకునుపద్రవమురాంగావానినెందుకునుంచవలెననిమాచిన్నవానిజం
పెను - ఈవృత్తాంతమును బ్రాంహ్మణులువినియాజ్యౌతిషికునిబహిష్కరించిరి - అప్పుడతడంద
రికిన్ని చేతులుజోడించి - నేనుచంపుమనలేదు - గండదోషమునకుశాంతిచేయించవలెననిచెప్పితి

ని - ఈదుష్టాత్ముడీలాగుననర్థమునుజేసెనని ప్రార్థించగానందరున్న జ్ఞాతదోషమని విచా
రించియతనికిప్రాయశ్చిత్తమునుజేసిజాతిలోకలిపిరి - ఆజమీందారునిన్నిబహునిందజేసి యతనియిం
టికినెవరున్ను పోకముండగానతడుగొన్నిదినములుసిగ్గుచేతనింటినుండిబైలువెళ్లకయుండితరువా
తనందరినిశరణుజొచ్చెను - ఇట్లుఫలవిశ్వాసముచేతనిహమునందపకీర్తిపుత్రహానిదుఃఖము
లున్నుపరమునందుపాపమున్నుసంభవించెను॥ ఇందుకుశ్లోకము

పుత్రోత్పత్తివినాశాభ్యాంనాపరం సుఖదుఃఖయోః।
బ్రహ్మహత్యాశ్వమేధాభ్యాంనాపరంపుణ్యపాపయోః॥

అనియున్నది - అయితెనాచిన్నవానిజంపకయుండెనాతండ్రితానేనశించునందామా - మా
ళవదేశమునందునరశింగగడరాజుహనుమంతశింగు అనియున్నాడు అతనికిన్నిమూలనక్షత్రమునం
దేపుత్రుడుజన్మించెను - అక్కడజ్యౌతిషికులుశాంతిచేయవలెననిదానధర్మములుచేయించిరి - ఏని
మిత్తమునైనాపుణ్యకర్మమునుజేసుటమంచిది - ఆచిన్న వానికిభవానీశింగనిపేరుపెట్టిరి - సాం
ప్రతము ౭ సంవత్సరాలవాడాయెను - తల్లితండ్రి చిన్నవాడుముగ్గురున్ను సంపత్తిసహితులైసు
రక్షితులైయున్నారు - ఈలాగునజూచుచుఫలముసత్యమనియెట్లనవచ్చును - సత్యమనినమ్మగాన
నర్థమువచ్చుచున్నది - ఇదియునుంగాక ఫలమత్యావశ్యకమువిడువశక్యముగాదని ప్రబలమైన
విధిగనుపించదు - ఎట్లంటె - వివాహమునందుగోత్రప్రవరసాపిండ్యనిర్ణయమెట్లావశ్యకమో
మాలాగుననాడీకూటాదినిర్ణయము ప్రబలముగాగనుపించదు - యథాహుః॥

అసగోత్రామసపిండామసమానప్రవరాంకన్యాంవరయేదితి॥

ఈలాగునవిధినిజెప్పియీవిధితప్పెనామహాదోషమునుజెప్పిరి - యథాహుః॥

సగోత్రాంసమానప్రవరాంకామతఃపరిణీయప్రజాముత్పాద్యగురుతల్ప
వ్రతంచరేత్ప్రజాంచండాలేషూద్వహేత్ - అకామతస్త్వబద్ధకృచ్ఛ్రం ప్ర
జామాభారద్వాజగోత్రాంతర్భావః ప్రజాముత్పాదయేచ్చాంద్రాయ
ణం వివాహమాత్రేకృచ్ఛ్రంచరేత్ పరిత్యక్త్వాతాంజననీమివరక్షయేదితి॥

ఈలాగున దీనివిషయమై పరిత్యాగమునేచెప్పిరి - ఈచెప్పుననాడీకూటాదికముతప్ప
గాపరిత్యాగమునుచెప్పలేదు - అనిష్టఫలమునుమాత్రముచెప్పిరి। యథా - శ్లోకః

ఏకనాడీపతింహంతిపార్శ్వనాడీతుకన్యకాం।
ఉభయంమధ్యనాడీచభిన్ననాడీశుభావహా॥

అనియిట్లుచెప్పగానున్న కొందరుపురుషులు భగవదిచ్ఛలేకయొకటిన్నికానేరదనిమెంచిధై
ర్యయుక్తులై మేముభగవత్ప్రీత్యర్థముగా కన్యాదానమును చేయుచున్నాముఅష్టకూటములజూ
డమనిచూడకనేవివాహమునుజేయుచున్నారు - వారున్నుసుఖముగానేయున్నారు - ఈచెప్పునన
డకమంతటనున్నది - ఈలాగునగోత్రప్రవరసాపిండ్యములను విచారింపకచేమలేరుగనుక దీని

వలననే ఫలగ్రంథము దుర్బలమనిస్పష్టముగా దోచుచున్నది - ఈఫలమునకు వ్యభిచారమున్నది యనిగ్రహణాది సిద్ధాంతగణితము నెవరికి దెలియజేయుటవలననున్న ఫలము లేదని చెప్ప శక్యము గాదు - దానిఫలమునుపుర్వాసినట్టుగానేయగుచున్నది॥

ఈవిషయమునందు మరియొకతత్వమున్నది - ఎట్లంటే - భగవంతుడు హానిమృత్యుయశో లాభముల నెవరికి దెలియునట్లుగాజేయలేదు - శ్లోకము

హానిర్మృత్యుర్యశోలాభస్తత్తల్లేభవేద్ధ్రువం।
జాతస్యహిధ్రువోమృత్యుర్ధ్రువంజన్మమృతస్యచ॥

అనియిట్లుసామాన్యముగా తెలియుచున్నదిగాని కాలదేశము లెవరికిన్ని తెలియదు - యథాశ్లోకః।

నృపస్యచిత్తంకృపణస్యవిత్తంమనోరథందుర్జనమానసస్య।
స్త్రీయాశ్చరిత్రంపురుషస్యభాగ్యందేవోనజానాతికుతోమనుష్యఇతి॥

ఇదిభగవంతుడు సేసినయుపకారమనియెంచవలెను - ఇందుచేతనేయందరున్నెన్ని దినములు సంసారము చేయవలసియుండునోయని యాశావిష్టులై ప్రపంచమునందు సుఖరూపముగా ప్రవర్తించుచున్నారు - యథాహుర్భగవత్పాదాచార్యాః - శ్లోకః

అంగంగళితంపలితంముండందశనవిహీనంజాతంతుండం।
వృద్ధోయాతిగృహీత్వాదండంతదపినముంచత్యాశాపిండమితి॥

ఇటుగాకహాన్యాదులువచ్చుటదెలిసెనాయీలాగుప్రపంచమునందు ప్రవృత్తియుండదు॥

యథా - పంచదశ్యాం

స్వమస్తకసమారూఢంమృత్యుంపశ్యేజ్జనోయదా॥
ఆహారోపినరోచేతకిముతాన్యావిభూతయః॥

భాగవతైకాదశస్కంధే

కోన్వర్థస్సుఖయత్యేనంకామోవామృత్యురంతికే।
ఆఘాతంనీయమానస్య వధ్యస్యేవనతుష్టిదఇతి॥

ఈలాగునజనులకుసుఖరూపముగా ప్రవృత్తిగలుగుటకై భగవంతుడు తెలియకయుండునట్టుజేసెనుగనుక ఫలగ్రంథమునకుసత్యత్వముజెప్పదోచదు - ఫలముమిథ్యతెగణితప్రయోజనమే లేదనిమునుపు పూర్వపక్షము జేసియుంటిరి - దానికినుత్తరమునుముందుజ్యోతిశ్శాస్త్రవశ్యకత్వప్రతిపాదనమునందు జెప్పగలము - భవిష్యత్తుతెలియదనేయెక్కడనున్ననిశ్చయించిచెప్పరు అనుమానముగానేచెప్పుచున్నారు॥ యథా - శ్లోకౌ

అజరామరవత్ప్రాజ్ఞోవిద్యామర్థంచసాధయేత్।
గృహీతఇవకేశేషుమృత్యునాధర్మమాచరేదితి॥

ప్రమాణంనహిజంతూనామత్తరక్షణజీవనే।
చరమశ్వాసవేళాయామంత్యాయాంతత్పదాకురు॥

అనియితరులుచెప్పినదియుండని - సాక్షాద్భగవంతుడైనశ్రీకృష్ణమూర్తియున్ని మనుష్యలీలనంగీకరించియర్జునునికిబోధజేయగాజెప్పెను - గీతాయాం - శ్రీభగవాన్ - శ్లోకః

హతోవాప్రాప్స్యసిస్వర్గంజిత్వావాభోక్ష్యసేమహీం।
తస్మాదుత్తిష్ఠకౌంతేయయుద్ధాయకృతనిశ్చయఇతి॥

ఈలాగునసంశయగ్రస్తముగానే చెప్పిరిగాని నిశ్చయించి చెప్పలేదు - అయ్యాయిదిజ్యోతిషవిషయము దీనికినక్కడక్కడివి రెండుదాహరణలు చెప్పి సమ్మతిపెట్టుచున్నారుగానిజ్యోతిషవిషయమునందు నుదాహరణజూపరనుచున్నారా చూపుచున్నాము॥

బ్రహ్మసిద్ధాంతేపంచమాధికారే - శ్లోకః

సమాగమోవాయుద్ధంవాభౌమాదీనాంపరస్పరం।
భవతీహమునిశ్రేష్ఠచంద్రేణైవసమాగమః॥

అనియిట్లువ్రాసితదనంతరము - జయాజితశ్చస్థూలోణుః - అనిజయపరాజయములనున్న వ్రాసితుదను - అలంకృత్యశిరశ్ఛేదః - అనెడిన్యాయముగానేమివ్రాసిరియన్నను - శ్లోకః

జగత్యఃకల్పనైవేయం భావాభావాయ కేవలం।
అన్యోన్యమతిదూరస్థాఃకథంయుద్ధంప్రవర్తతే॥

అనియీలాగుఫలనిమిత్తగా కల్పనేకానిమతిదూరస్థులకుయుద్ధమెట్లుసంభవించునని మిథ్యగానేవ్రాసిరి - ఇదియునుంగాక - రాహుకేతువులనంగ క్రాంతివృత్తవిమండల సంపాతము లేకానిగ్రహములుగావని లోగడస్పష్టముగాజెప్పితిమి - వాటిఫలమును జెప్పుచున్నారుగదా - అచేతనమునందు చేతనధర్మమెట్లుసత్యమౌను - తక్కినగ్రహములున్న చేతనములైనాగాని భగవత్పరతంత్రములుగనుక శుభాశుభములనుజేసుటకు స్వతంత్రములుగావు - ఇదిసత్యము - అపైతెగ్రహణపాతాది పర్వోక్తస్నానధ్యానదానాది ధర్మములకేనివృత్తివచ్చుననుచున్నారా - రాదు - ఏలనంటె - సత్కర్మముభగవత్ప్రీత్యర్థముగానెల్లపుడు చేయవలసినది - అయినానిరంతరముగా జేయుమనిజెప్ప రేనియెవరున్న చేయలేరు - దేహయాత్రానిర్వాహమున్న కానేరదుగనుకమహాత్ములుసత్కర్మనిర్వాహార్థమైపర్వ కాలములనిర్ణయించిరిగనుకవాటియందునుక్త ప్రకారముగాభగవత్ప్రీత్యర్థమైసత్కర్మమునుజేయవలెను - ఇదేయుక్తమైనసిద్ధాంతము - ఈప్రకారముగానే మ్లేచ్ఛులకాణాదులమందున్నది - మ్లేచ్ఛులమందు - రమజాను - రోజాలు - ఈదులు - మొహర్రముమొదలైనవియున్నవి - ఇంగ్రీజులమందుగొప్పదినమాదిత్యవారము - నాడుప్రాపంచికకార్యముచేయగూడదుభగవత్సేవేచేయవలెననియున్నది - ఇతరదినములయందుభగవత్సేవచేయరాదనిలేదుగానినిత్యమున్న భగవత్సేవయందునుండేనాదేహయాత్రానిర్వా

హముకానేరదుగనుక నేలాగైనా సత్కర్మము మానకుండవలెనని యొకనియమమును జేసిరి - ఇంత విస్తారముగా వ్రాసిన ప్రకరణతాత్పర్యార్థ మేమియన్నను ॥ శ్లోకః

ద్వాదశాష్టమజన్మస్థాశ్శన్యంగారకాగురుః।
కుర్వంతి ప్రాణసంకష్టంస్థానభ్రంశంధనక్షయం ॥

అనియీలాగునభయపెట్టెడి వచనములకు కొంచమైనా భయపడియుండరాదు - మరియే లాగునుండవలెనంటే ॥ శ్లోకః

ఏకాదశస్థే గోవిందే శరణ్యే భక్తవత్సలే।
కింకుర్వంతి గ్రహాస్సర్వే శన్యంగారకాగురురితి॥

ఇచటనేకాదశమనంగా కర్మేంద్రియజ్ఞానేంద్రియమదశకమునకం టే వేరైనమనస్సు-గోవిందుడనగా గోభిర్వేద్యైర్విందత ఇతి గోవిందః - అనిభగవంతుడు : అనగాభగవంతుడు మనస్సు యందునుండగా గ్రహములేమి చేయగలవని నిశ్చయమునుంచుకొని భగవత్ప్రీత్యర్థమై సత్కర్మముల జేయుచునుండవలెనని ప్రకరణతాత్పర్యము - ఇందులోనంతయున్నువచ్చెను -

అయ్యా యీలాగునమీరు చేసిననిర్ణయము బహుయోగ్యముగాగనుబడుచున్నది గాని మందురున్న ప్రత్యక్షముగా నీ చొప్పున జూచుచునేల నమ్మరనుచున్నారా - శ్లోకము -

కేచిదజ్ఞానతో నష్టాః కేచిన్నష్టాః ప్రమాదతః।
కేచిత్ జ్ఞానావలేపేన కేచిన్నష్టైస్తు నాశితాః॥

అనియీలాగున బహుమందిబుద్ధిహీనులైయున్నారు - కొందరు దరిద్రులుబుద్ధిమంతులైనా యీయుద్యోగమును జేయలేరు - ఏలనంటే - భర్తృహరిశ్లోకము -

హింసాశూన్యమయత్నలభ్యమశనంధాత్రా మరుత్కల్పితం
వ్యాళానాం పశవస్తృణాంకురభుజస్సర్వే స్థలీశాయినః।
సంసారార్ణవలంఘనక్షమధియాంవృత్తింకృతాసాన్నృణాం
మామన్వేషయతాంప్రయాంతి సతతంసర్వే సమాప్తింగుణాః॥

అనియీలాగున్నదిగనుక వీరుదరనిర్వాహవ్యాపారమునందేమగ్నులైలోకోపకారార్థములైనవిద్యాప్రచారాదులనేమిటినిన్ని జేయలేరు - ఇంకమనదేశమునందు సమర్థులున్నధికారులున్నైనరాజులీయుద్యోగమును జేయవలెను - వారికిశ్రవణమనోహరమైన మిథ్యావర్ణనమే కావలెను - ఎట్లంటే - శ్లోకము -

వక్త్రంపూర్ణశశీసుధాధరలతాదంతామణిశ్రేణయః
కాంతిశ్శ్రీర్గమనంగజః పరిమళస్తేపారిజాతద్రుమః
వాణీకామదుఘాకటాక్షలహరీతత్కాలకూటంవిషం
మన్యేసుందరిహాశ్రమామమథితోముగ్ధేన్దుసైన్సాగరః॥

శా॥ చండ్రాగుబ్బలుజాళువాతళుకులాచెక్కిళ్లువాల్గింగిణీ।
వీండ్లాకన్గవలింద్రనీలమణులావేణీరుచుల్తమ్మిలే।
తూండ్లాబాహువులింతచక్కదనమెందుంగానమీజవ్వనిన్।
పెండ్లాడంగలవాడుచేసినదిసుమ్మీభాగ్యమూహింపగన్॥

కం॥ దరమాగళమునుధాసో - దరమానెమ్మోమునీరదమాజడమం।
దరమాచన్గవకాకో - దరమానూగారుమన్నదరమాయింతిని ॥

అనియిటువంటిమిథ్యావర్ణనమునందే ప్రీతి గాని యథార్థమై జనోపయోగియైనవిద్య కావలెనని దానియందు దృష్టిలేదు-

సాహేబు జనులు ధన్యులనవలేను - తమదేశమునందున్నివిధములనున్ను విద్యావృద్ధిని జేయుచునితరదేశములకువచ్చి కోట్యంతద్రవ్యవ్యయము జేసి దేహశ్రమకు నోర్చి దీర్ఘసూత్రత్వమునకైనా అలియక నంతపృథివిని శోధించిరి - విద్యనున్ను చాలావిస్తరింపజేసిరి - ఇపుడితరదేశములయందున్ను - స్వయంతీర్ణాఃపరాన్ తారయతి - అని తాము నేర్చినవిద్యనందరికిన్ని నేర్పుటకు గొప్ప గొప్పస్థలములయందు పాఠశాలలుగట్టించిచదువుజెప్పు గురువులకు నెలనెలకు సంబళము నేర్పరచియుంచిరి - భూగోళఖగోళవిషయములైనపుస్తకములను చిత్రములను వ్రాయించిరి - పుస్తకములుసులభముగా నగ్గవగా దొరికేలాగునముద్రాంకితపుస్తకముల జేసిరి - స్పర్ధయా వర్ధతే విద్యా - అనియాదిత్యవారమునాడు పరీక్ష జేసి లెస్స చదివినవారికి వస్త్రములు మున్నగుపుస్తకములు మొదలైనవి బహుమానముగా నిచ్చి కడమవారికి స్పర్ధపుట్టి లెస్స చదువుకొనేలాగున జేయుచున్నారు - ఈచొప్పునవీరి ప్రశంస చాలాగానున్నది॥

ఈహిందుస్థానమునందునీకలియుగములో పూర్వమునందు విక్రమార్కుడు భోజరాజు ప్రతాపరుద్రుడు కృష్ణదేవరాయలు మొదలగుధార్మికరాజులుండిరి - వారితరవిద్యలయందునుద్యోగించిరి గాని ప్రత్యక్షప్రమాణమైనజ్యోతిశ్శాస్త్రసిద్ధాంతము మీద దృష్టిపెట్టలేదు-ఇటీవల నుత్తరదేశమునందు జయపురమనెడిపట్టణమునందు సవాయిజయసింగురాజైనాడు -అతడు తనపేరట జయసింహకల్పద్రుమమనెడి ధర్మశాస్త్రగ్రంథమును జేయించెను - జ్యౌతిషగణితవిషయమునందునుద్యోగము జేసి యుజ్జయినీ కాశీ స్థలములయందు నళికాయంత్రములు గట్టించెను-ఈరీతిననతడు తనపేరు ప్రసిద్ధము చేసెను - దీనికిఫలమేమియన్నను ॥ శ్లోకము

యావన్నామాన్వితంలోకే తావత్స్వర్గేవసేన్నరః
తస్మాన్నామానికుర్వంతిలోకే శ్రేయోర్థినోనరాః ॥

అనియీచొప్పుననే మహాభారతమునందు నింద్రద్యుమ్న మహారాజు కథ యున్నది- పేరును సత్కర్మముచేతనే ప్రసిద్ధికి దేవలెను - వేనరాజువలె దుష్కర్మముచేత ప్రసిద్ధికి దేరాదు॥

ఇది గాక పండితులలోనున్ను పూర్వమునందు శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులు విద్యారణ

ణ్యులువీరద్వైతమతకర్తలైరి - తరువాతరామానుజాచార్యులువిశిష్టాద్వైతమతకర్తలైరితరువాతశ్రీమదానందతీర్థభగవత్పాదాచార్యులు ద్వైతమతకర్తలైరి - వీరందరున్ను ప్రస్థానత్రయమునకు తమతమమతానుకూలముగాభాష్యములజేసిరి - వీరిముగ్గురిప్రశంసచాలాగానున్నది।

శ్లోకములు

శంకరశ్శంకరస్సాక్షాద్వ్యాసోనారాయణోహరిః।
తయోర్వివాదేసంప్రాప్తేకింకరఃకింకరిష్యతి॥
పాషండద్రుమషండదావదహనశ్చార్వాకశైలాశని
బౌద్ధధ్వాంతనిరాసవాసరమణిర్జైనేభకంఠీరవః।
మాయావాదిభుజంగభంగగరుడస్త్రైవిద్యచూడామణిః
శ్రీరంగేశజయధ్వజోవిజయతేరామానుజోయంమునిః॥
కలౌప్రవృత్తంబౌద్ధాదిమతంరామానుజంతథా।
శకేహ్యేకోనపంచాశదధికద్విసహస్రకే। ౨౦౪౯
నిరాకర్తుంముఖ్యవాయుంసన్మతస్థాపనాయచ।
ఏకాదశశతేశాకేవింశత్యబ్దయుతేగతే। ౧౧౨౦
అవతీర్ణంమధ్వగురుంసదావందేమహాగుణం॥

అనియిట్లువీరందరివిజయగ్రంథములున్నవి - ఇదిగాకకాళిదాసాదికవీశ్వరులుండిరి - వారిప్రశంసమున్నున్నది-

శ్లోకము.

పురాకవీనాంగణనాప్రసంగేకనిష్ఠికాధిష్ఠితకాళిదాసా।
అద్యాపితత్తుల్యకవేరభావాదనామికాసార్థవతీబభూవ॥
దండినఃపదలాలిత్యంభారవేరర్థగౌరవం।
ఉపమాకాళిదాసస్యమాఘేసంతిత్రయోగుణాః॥

ఇత్యాదులునిండాగానున్నవి - వీరందరున్ను కావ్యనాటకాలం కారాదులేచేసిరి - మాధవాచార్యాదులుధర్మశాస్త్రకర్తలు - వారుకాలమాధవీయాదులుచేసిరి - మాధవీయమని యొకజ్యోతిషఫలగ్రంథమునుజేసిరి - కానిసిద్ధాంతముమీద నెవరున్నుదృష్టిపెట్టిగణితవిచారము జేయలేదు - వ్యాసకృతపురాణాదులమీదనే నమ్మికెయుంచిరి - సిద్ధాంతములుండగానున్నాఛాదనమువచ్చుచుండగాభగవంతునికి జనులమీద దయవచ్చెను - అపుడేమిజేసెనంటే - శ్లోకము॥

సిద్ధాంతంకిలపూర్వమాహభగవాన్బ్రహ్మస్వరూపేణతం
దృష్ట్వావిస్మృతిభీతితఃపరిహృతంశ్రీబ్రహ్మగుప్తాహ్వయః।
భూత్వాసంకుచితంచకారతమథోబౌద్ధాదిభిర్దూషితం
స్వచ్ఛీకర్తుమవాతరద్భువిమహాన్భూత్వాకృతీభాస్కరః॥

భగవంతుడుముందుగాబ్రహ్మస్వరూపముచేతబ్రహ్మసిద్ధాంతమునుజేసెను - అదివిస్మృతమనిభయముచేత జనులుపరిహరించగాజూచి బ్రహ్మగుప్తస్వరూపముచేతనవతరించెను॥

యథాహపృథూదకస్వామీ

యత్పూర్వంగతివిస్తరమేవ్యరచయంశాస్త్రంగ్రహాణామహం
తస్యోచ్ఛిత్తిరిహాతివిస్తరభయాన్మాభూదితీవాత్మభూః।
సంక్షిప్తీకరణాయజిష్ణుతనయవ్యాజేనయస్మాదభూ
త్తస్మాదేవచతత్వబోధనిపుణాస్తంబ్రహ్మగుప్తంజగురితి॥

ఇట్లుబ్రహ్మగుప్తుడై సంక్షేపముగానేస్ఫుటగ్రంథమునుజేసెను - తదనంతరమాగ్రంథమున్నుబౌద్ధాదిదూషితమాయెనదిజూచిస్వచ్ఛముగాజేసుటకై భాస్కరాచార్యులైయవతరించెను- అన్యథా ౩౬ సంవత్సరములవయస్సున లీలావతీబీజగణితముమొదలుసిద్ధాంతశిరోమణి రచించుటకునెట్లుసమర్థుడౌను - ఇంతేకాదుమరిన్ని బహుగ్రంథములరచించెనుచదివెను॥

యథాహుః - శ్లోకః

అష్టౌవ్యాకరణానిషట్చభిషజాంవ్యాచష్టతాస్సంహితాః
షట్తర్కాన్గణితానిపంచచతురోవేదానధీతేస్మయః।
రత్నానాంత్రితయంద్వయంచబుబుధేమీమాంసయోరంతరం
సద్బ్రహ్మైకమగాధబోధమహిమాసోస్యాఃకవిర్భాస్కరః॥
మరీచికారః॥ యేనాధాయికుతూహలాదతితరాంపారేసుధాంభోనిధి
ప్రౌఢాహంకృతివాదివారణగణవ్యక్కారధక్కారవః
జ్యోతిశ్శాస్త్రదురంతకాననమహాసంచారపంచాననం
